ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఒక రూపాయి

17-4-81





రుచులొలికే పానీయం చిటికలో తయార్!
చింత లేదు, బెడద లేదు...
ఒక జగ్ నిండుగా నీటిలో ట్రింకా ప్యాకెట్‌లోని పొడరును పూర్తిగా వేయండి. తగినంత చక్కెరను కలపండి. బాగా కదపండి. క్షణంలో 5 గ్లాసుల ట్రింకా తయార్! రుచికరమైనది. ఆధునికమైనది. ఎంతో పొదుపైనది.
ఆఫీసు నుండి అలసి ఇంటికి రాగానే అబ్బో ఎంత మజా!
నారింజ, నిమ్మ, అనాస ఈ మూడూ నాకిష్టమైన రుచులే!
ట్రింకా
ట్రింకా
ట్రింకా
TRINKA
the makers of REX
Drink Mi
ADD SUGAR TO TASTE
ప్రపంచంలో అందరికీ ఇది ఎంతో ప్రీతికరం. మీకు తెలుసుగా!
ఇంత రుచికరమైన పానీయం మునుపెన్నడూ సేవించలేదు!
ట్రింకా
రసమయ ఉల్లాసాన్నిచ్చే క్రొత్త విధానం.
ట్రింకా
REX రెక్స్ ఉత్పాదకుల నుండి
REX రెక్స్ ఉత్పాదకుల నుండి
REX రెక్స్ ఉత్పాదకుల నుండి
REX రెక్స్ ఉత్పాదకుల నుండి
CASCP-4-244TL


నెస్టమ్ శిశువు జీర్ణానికి మంచిది



మీ పాపకు 4 నెలలు వచ్చినప్పటి నుంచి నెస్టమ్ బేబీ సిరియల్ రైస్ ఇవ్వండి. ఇందులో 11 విటమిన్లు, ఇనుము సమృద్ధిగా ఉన్నాయి.

బియ్యం నుంచి తయారయిన సీరియల్ జీర్ణం చేసుకోడానికి సులభమయినది.

నెస్టమ్ ప్రయోజనాలు అనేకం పాలతో నెస్టమ్ యివ్వడం ప్రారంభించండి. పాప పెరుగుతూ వుంటే, ఆహారంలో నెస్టమ్ ఉడకబెట్టిన పండ్లు, పండిన మరియు మెత్తగా చేసిన కాయగూరలు, పప్పులతో పలురకాలుగా ప్రవేశపెట్టండి.



నెస్టమ్®
బేబీ సీరియల్
రైస్

NESTLÉ

తయారు చేయడం సులభం



ముందుగ మరిగిన వెచ్చని పాలు పోయండి — నెస్టమ్ చేర్చండి కలపండి — తినిపించుటకు తయారు

SAA/FSL/N/1863 TEL

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :

[1938—1972]

శుక్రవారం : 17-4-'81

దుర్మతినామ సం. చైత్ర శు. త్రయోదశి

సంపుటము 74 : సంచిక 31

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 54-60

ఆరు మాసాల చందా రు. 27-30

విడి ప్రతి వెల ఒక రూపాయి

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

అ... బొమ్మ :

'యిల్లాలు' ... శోభన్ బాబు, అనూరాధ

కథలు :

ముందడుగ్ ...

అందని ఆశాకుసుమం ... 37

వాకు విడాకులు కావాలి ... 47

సీరియల్ కథలు :

ఇంద్ర సింహాసనం ... 7


రాగబంధితులు 28

వ్యాసాలు, శీర్షికలు :

లోకం పోకడ, ఉత్తరాలు—6, ఫిలాక్సు డైరీ—12, హైదరాబాద్ నోట్ బుక్—14, సినిమా—15, స్పెస్ షటిల్—25, ప్రశ్నావళి—44, బొమ్మల మహాభారతం—46, ధర్మపథం—48, వారఫలం—51, వంటలు—52, డాక్టర్ సలహాలు—54, అవీ-ఇవీ-అన్నీ—56.


మీరెవరి మదినైనా కలవర పెట్టాలనుకున్నప్పుడు
అమాయకత్వం చిందించే బొట్టు పెట్టుకోండి.
శింగార్
కుమ్ కుమ్ బొట్టు
—భారతదేశపు
అత్యంత అందమైన
సౌందర్య తిలకం
everest/80/SH/76/tt

లోకంపోకడ * డేరిమెన్



ఉత్తరాలు

ముఖచిత్రం

తేది 3—4—81 ఆంధ్ర వారపత్రిక ముచ్చటగా ఉంది. ఉత్తరాల శీర్షికలో ఉషా శంకర్ రెడ్డి ఒరిస్సానుండి విమర్శిస్తు [ఎల్. పి. చంద్ర గారికి] వ్రాసిన లేఖ చదివాక ఈ ఉత్తరం వ్రాయాలనుకున్నాము. శోభన్‌గారి ముఖ చిత్రాన్ని "వెన్నెలలో విరిసిన సిరిమల్లె పూవు" అని చంద్రగారు వ్రాస్తే, పూవుని కేవలం స్త్రీకి సంబంధం. అది కేవలం స్త్రీతోనే సరిపోల్చాలి అని పాటకుడు వ్రాయడం బాగాలేదు. అతని అభిప్రాయం విపులంగా తెలియజేయలేదు. ప్రకృతిలోని ప్రతి అందాన్ని విరిసిన పూవుతో పోల్చవచ్చు. మరి కొన్ని కొన్నింటితో పోల్చుతారు. ఉదా: చిన్నారి పాపల నవ్వులు విరిసిన మల్లె పూవులు, ఆమె మోము చంద్రబింబం వలె ఉన్నది. ఇలా సరిపోల్చవచ్చు గదా! స్త్రీని పూవుగాను, పురుషున్ని ముల్లుగాను సరిపోల్చమని కాబోలు రెడ్డిగారి అభిప్రాయము. అందాన్ని విరిసిన పూవుతో పోల్చడం సమంజసమే!

ఎం. నాగేశ్వరరావు, బాబూరావు [బంపల్లి]

* * *

3—4—81న వెలువడిన పత్రిక ముఖచిత్రం సుమతి ఏమంత బాగాలేదు. ఇస్క్రూలు, ప్రేమ లేఖ రెండు కథలు చక్కగా ఉన్నాయి. 'రాగ బంధితులు' సీరియల్ ఉత్సాహంగా సాగుతూంది. చివరికి ఏమవుతుందో వూహించలేకపోతున్నాము.

జి. వి. వి. సత్యనారాయణ [అత్తిలి]

ప్రశ్నావళి

నటి సుమతి ముఖ చిత్రంతో వెలువడిన మా ఆంధ్రపత్రిక అత్యంత ఆకర్షణీయంగా ఉంది. ప్రేమలేఖ కథలో ప్రేమలేఖ ద్వారా మోసపోయిన రమేష్ పరిస్థితి చూస్తే నిజంగా మాకు జాలి అనిపించింది. ఇస్క్రూల్ కథ ద్వారా నిజంగా ప్రతి తల్లి, తండ్రి తమ తమ పిల్లల బంగారు భవిష్యత్తును చిన్నతనంలో పథకం వేసుకొని, ఆ పథకం ప్రకారం నడుచుకుంటే పిల్లలు తమ భవిష్యత్తులో బాగుపడతారని నాఅభిప్రాయం. ఎలాగైనా కథ చక్కగా ఉంది అనడంలో పొరపాటు లేదు. ఇకపోతే 'రాగ బంధితులు' సీరియల్‌లో లలిత నీరజకు తన స్నేహితురాలు పద్మ కథ చెప్తుంటే మా కళ్ల వెంబడి నీటి బిందువులు ధారాపాతంగా వర్షించాయి. ఈ సమాజంలో పద్మవంటి స్త్రీలు ఎంత మంది ఉన్నారో అని పిస్తుంది. ప్రశ్నావళి చాలా ఘాటుగా ఉంటోంది. వచ్చేది ఎండా కాలం కనుక అక్కయ్య ఘాటు కాస్త తగించి కూల్‌గా సమాధానాలు యిస్తే బాగుంటుంది. ఎందుకంటే ఎండాకాలంలో కూడా ఘాటును భరించాలంటే చాలాకష్టం కదా!

దాకుర్తి సత్యనారాయణ, శ్రీనివాస్ (కాకినాడ)

(58 వ పేజీ చూడండి)

సీరియల్

ఇంద్రసింహాసనం

సి. ఆనందారామం

(గత సంచిక తరువాయి)

యయాతి ఎలా ఉన్నాడో తెలుసుకోవటానికి ఆ మరునాటి వరకూ ఆగవలసిన అవసరం లేకపోయింది శర్మిష్ఠకి. రాక్షసభటుల హాహాకారాలామె చెవినపడ్డాయి. ప్రాణాలు అరచేత పట్టుకొని భయంతో నగరంలోకి పరుగులు తీస్తున్న కొద్దిమంది రాక్షసభటులూ కనపడ్డారు.

అయినా ఆ మరునాడామె రహస్యమార్గం ద్వారా బయలుదేరింది - యయాతి ఎలా ఉన్నాడో తెలుసుకోవాలనికాదు, అతడిని చూడకుండా ఉండలేక.

శర్మిష్ఠను చూడగానే చేతులు జాపాడు యయాతి ఆమె ఆ చేతులలో ఒదిగిపోయింది. ఒకరిని విడిచి మరొకరు ఉండలేరనేది, ఇద్దరికీ అర్థమయిపోయింది.

3

చాలా రోజులుగా యయాతి శర్మిష్ఠకు కనపడటంలేదు. ఆమె మనసు చాలా ఆందోళన చెందుతోంది. ఆ రోజు కూడా రహస్య మార్గాన బయలుదేరటానికి అన్ని ఏర్పాట్లు చేసుకొని సిద్ధంగా వుంది. అంతలో "శర్మిష్ఠా!" అన్న వృషపర్వుడి కంఠం వినిపించింది. కంగారు పడిపోయింది శర్మిష్ఠ. ఆ సమయంలో తండ్రి తన మందిరానికి రాడు. వెలవెలపోతూ, తడబాటు అణచు కొంటూ, అతడి పాదాలకు నమస్కరించింది. రత్నఖచితమైన ఆసనంమీద కూచున్నాడు రాజు. శర్మిష్ఠ గుండె గుభిల్లుమంది. అతడలా కూచున్నాడూ అంటే, తనతో మాట్లాడాలనివచ్చి వుంటాడు. త్వరలో వెళ్ళక పోవచ్చు. శర్మిష్ఠ ముఖంలోకిచూసి ఆదరంగా నవ్వి "చికాకు పడకు బిడ్డా! నువ్విప్పుడు ఉద్యానవనానికి ఆవలివైపున ఉన్న అరణ్య ప్రాంతానికి వెళ్ళినా, యయాతి మహారాజును కలుసుకోలేవు" అన్నాడు.

అదిరిపడింది శర్మిష్ఠ. తన రహస్యం తండ్రికి తెలిసిపోయిందా? భయంతో ఆమె ముఖం పాలిపోయింది. వృషపర్వుడు ఆమె భుజం తట్టి బుజ్జగించాడు- "భయపడకు బిడ్డా! ఎంత అమాయకురాలివి? ఈ రాజ్యంలో ఏం జరుగుతోందో, నాకు తెలియ కుండానే వుంటుందని భ్రమపడుతున్నావా? నీ తండ్రిని ఎంత తక్కువగా అంచనా వేసావమ్మా! అంత మూర్ఖుడినే అయితే ఇన్నాళ్ళూ రాజ్యం చెయ్యగలనా?"

కళ్ళప్పగించి చూడటం తప్ప ఏమీ మాట్లాడలేక పోయింది.

"నీకిప్పుడు అన్నీ స్పష్టంగా చెప్పేస్తాను. యయాతిని నువ్వు కలుసుకోవటం తెలిసే ఏందుకూరుకున్నానని నీ అనుమానం కదూ! బిడ్డా! మనకు మానవరాజుల సహాయం కావాలి. మానవ రాజుల సహాయం లేకపోతే, మనం దేవతలను గెలవలేం! సాధారణంగా ఈ మానవ రాజులు దేవతలకే సహాయంగా వచ్చి మనను ఓడిస్తూంటారు. నీవల్ల ఈ యయాతి మన పక్ష మయితే, మన రాజ్యానికి మేలు జరుగుతుందనుకొన్నాను. ఆనాడు రాక్షస భటులు అతడిని ముట్టడించింది, నా ఆజ్ఞతోనే! అతడి పరాక్రమం పరీక్షించాలను కొన్నాను. పరాక్రమ వంతుడని గుర్తించి, ఎంతో సంతోషించాను."

వింటూ వుండిపోయింది శర్మిష్ఠ. తమ అనుబంధానికీ, రాజకీయాలకూ తండ్రి ముడి పెట్టటం ఆమెకు నచ్చలేదు. మనసు ఏదో అసహనంతో చిరచిరలాడుతోంది.

"కానీ, అనుకోకుండా పరిస్థితులు వక్రించాయి. యయాతి మనకిప్పుడు పూర్తిగా పగవాడయిపోయాడు."

"ఆఁ!" అంది శర్మిష్ఠ. అంతే అన గలిగింది. ఆమె కప్పుడే లోకమంతా గిర్రున తిరుగుతున్నట్లు తోచసాగింది. యయాతి తనకు పగవాడనే మాటను ఆమె భరించలేక పోయింది.

"స్థిమితం కోల్పోకు బిడ్డా! నిదానంగా విను. స్వర్గాన్ని ప్రస్తుతం పాలిస్తున్న ఇంద్రుణ్ని మానవులూ, దేవతలూ, లోక పాలకులూ, ఋషులూ ఏకమై పదవి నుంచి దింపేసారు. అతడెక్కడో దాక్కున్నాడు. ప్రస్తుతం నహుషుణ్ని ఇంద్రుణ్ని చేసారు. యయాతి ఇప్పుడు మానవ యువరాజుకాడు. ఇంద్రకుమారుడు."

"అతడెంతటి ఉన్నత స్థానంలో ఉన్నా, ఎక్కడవున్నా నన్ను మరచిపోడు." జీర పోతున్న కంఠంతో, దృఢ విశ్వాసంతో అంది.

వృషపర్వుడు ఆ మాటలకు కోపించలేదు. పైగా సంతృప్తి చెందినట్లు కనిపించాడు.

"ఆ మాటే నిజమయితే బిడ్డా, నువ్వు మన రాజ్యాన్ని కాపాడగలవు."

రాజ్యమూ, రాజకీయాలూ ఈ మాటలు వినలేకపోతోంది శర్మిష్ఠ. ఈ స్వార్థ ప్రయోజనాలతో, తమ అనుబంధాన్ని జోడించటానికి ఆమె మనసు ఎదురు తిరుగు తోంది. అయినా తండ్రిని ఎదిరించలేదు.

"బిడ్డా! ఇప్పుడు మనం చాలా క్లిష్ట పరిస్థితిలో ఉన్నాం. కచుడు మృతసంజీవిని తీసుకుపోయాక, దేవతలు మనకంటే బలవంతు లైపోయారు. అంతకంటే గొప్ప విద్య లేదా, అని శాస్త్రజ్ఞులతో చర్చలు జరుపుతున్నారు శుక్రాచార్యులు- అది నిర్ధారించుకొన్నాక, తపస్సుకు వెళ్తారు. కుమార్తె దేవయానికి వివాహం చేసి తపసుకు వెళ్ళాలని వారి సంకల్పం. వారి తపసు సిద్ధించిన తరువాత మనకే ఆపదా వుండదు. కానీ, ఈలోగా మనను మనం కాపాడుకోవాలి. స్వర్గంలో నహుషుడు ఇంద్రుడిగా తన సామర్థ్యాన్ని నిరూపించుకోవాలని రాక్షసులపై దండయాత్ర చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. యయాతి తప్పక అతనికి అండగా వుంటాడు. మన చారులు ఏదో ఒక విధంగా నిన్ను స్వర్గానికి చేరుస్తారు. నువ్వు యయాతిని

జరిగినకథ — 1 : వృషపర్వపురానికి చెందిన రాక్షసరాజు వృషపర్వుని కుమార్తె శర్మిష్ఠ అందం, తెలివితేటలు, ధైర్య సాహసాలు కల రాకుమారి. ఆమె, మానవ రాకుమారుడు యయాతి ఇరువురూ ఒకరినివిడిచి ఒకరు వుండలేనంత గాఢంగా ప్రేమించుకొంటారు.

కలుసుకొని, మన నగరంపై దేవతల దండయాత్ర ఆపించాలి!''

వంచనతో యయాతిని కలుసుకోవటమా? శర్మిష్ఠ మనసు ఎదురు తిరుగుతోంది. కానీ ఆజ్ఞాపిస్తున్నది కన్నతండ్రి!

''అయ్యా! తాత్కాలిక దండయాత్ర నేను ఆపువేయ గలిగినా, ఏం ప్రయోజనం? తరువాతైనా ఈ యుద్ధాలు తప్పవు కదా! ఎప్పటికైనా మీరు వారిని ఎదుర్కోవలసిందే గదా!''

''బిడ్డా! ప్రస్తుతానికి ఆపద రాకుండా చూడు? శుక్రాచార్యుల తపసు సిద్ధిస్తే దేవతలను నుగ్గునుగ్గు చేసేస్తాం? ఇంద్ర పదవిలో నేనే వుంటాను. నువ్వే ఇంద్ర కుమారివి అవుతావు.''

గజగజ వణికిపోయింది శర్మిష్ఠ. ఎలాంటి కార్యంలో వినియోగించబోతున్నాడు తండ్రి? ఆ ముఖంలో కాంక్ష— క్రోధం— కపిపట్టుదల!

పదవులూ, అధికారాలూ తప్ప మరేమీ కనపడవా, ఈ రాజులకి? అధికార దాహంతో ఎవరినైనా తమ పావులుగా వాడేసుకొంటారు. మమతలూ, కర్తవ్యాలూ ఏవీ అడ్డురావు.

శర్మిష్ఠ తన ఆజ్ఞను తిరస్కరించ వచ్చుననే అనుమానమైనా రాలేదు ఆ తండ్రికి— ''సిద్ధంగా వుండు బిడ్డా! తగిన ఏర్పాట్లు చేసి నిన్ను స్వర్గానికి పంపుతాము'' అని వెళ్ళిపోయాడు.

అంతటి అసహనంలోనూ ''నిన్ను స్వర్గానికి పంపుతాను'' అన్న మాటలు చాలా ఆనందం కలిగించాయి శర్మిష్ఠకి. యయాతిని చూడకుండా వుండలేకపోతోంది శర్మిష్ఠ. అతడిని కలుసుకోవటం, అది ఎంత ప్రమాదకర పరిస్థితులలో అయినాసరే, ఆమెకు ఆనందంగానే వుంది.

తండ్రి వెళ్ళిపోయిన తర్వాత తల్లి భవనానికి వెళ్ళింది శర్మిష్ఠ. ఆమె ముఖం చూడగానే తల్లికి విషయమంతా తెలిసిపోయిందని అర్థమయింది. ఏడ్చి ఏడ్చి వుబ్బి వున్నాయి కళ్ళు. ముఖమంతా వడలి వుంది. పరిచారికలు ఇరుప్రక్కలా నిలబడి వీవనలతో విసురుతున్నారు. వాళ్ళ ముఖాలు కూడా వడలిపోయి వున్నాయి. రాజభవనాలలో సేవకుల హావభావాలు సహితం, యజమానుల మనోభావాలకు తగినట్టుగా వుండాలి. శర్మిష్ఠ రాగానే ''బిడ్డా!'' అని దగ్గరకు తీసుకుంది తల్లి. ''ఈ రాజకుటుంబంలో ఎందుకు పుట్టావు బిడ్డా! ఏ సామాన్యుడి ఇంటనో పుడితే, భోగభాగ్యాలు లేకపోయినా, సుఖ సంతోషాలతో వుండేదానివి గదా!'' కుమిలి కుమిలి ఏడుస్తోంది తల్లి.

శర్మిష్ఠ తాను స్థిమితం తెచ్చుకొని తల్లిని ఓదార్చింది. ''అంతగా కుమిలిపోకమ్మా! సుఖసంతోషాలెక్కడున్నాయి? మన మనసులోనే వున్నాయి. నేనెక్కడున్నా సంతోషంగానే వుంటాను.''

విభ్రాంతితో చూసింది తల్లి. తమ జాతిలో ఎవరూ ఇలా మాట్లాడరు. ఈ పసిపిల్లకిలాంటి మాట లెవరు నేర్పారు? దేవయాని స్నేహంలో నేర్చుకొందా? దేవయానికింత సౌమ్యం కూడానా? ఎంత అహంకారి? జన్మకు ముని పుత్రికాని, స్వభావంలో రాక్షస స్త్రీల కంటే భయంకరమైన వ్యక్తి. దేవయానిని మనసులో నిందించటానికి కూడా భయం వేసింది ఆ తల్లికి. శుక్రాచార్యుడు తపశ్శక్తితో కనిపెడతాడేమో! తనకూ, తన బిడ్డకూ ఏ శాపం పెడతాడో! ఏదో అవ్యక్త భయంతో, కూతురుని మరింత దగ్గరకు తీసుకుంది.

''భయపడకమ్మా! నేను ఒకరికి అపకారం చెయ్యను. నాకు మరొకరెందుకు అపకారం చేస్తారు? నేను అందరినీ ప్రేమిస్తాను. నన్ను ఎవరైనా ఎందుకు అసహ్యించుకొంటారు?'' తల్లికి ధైర్యం చెప్పబోయింది.

'ఈ పసిదానికి లోకం సంగతి ఎలా తెలుస్తుంది?' అని నిరాశతో నిట్టూర్చింది తల్లి.

''పోయిరా బిడ్డా! నీ మేలుకోరి



కాళికమ్మకు పూజలు చేయిస్తా!'' అంది చివరకు మనసు చిక్కబట్టుకొని. ఆ పూజా విధానం శర్మిష్ఠకు తెలుసు. బలులతో భీభత్సంగా వుంటుంది. మొదటి నుండీ ఆ పూజల పట్ల అయిష్టమే శర్మిష్ఠకి కానీ, నచ్చచెప్పే వివేకం కాని, వారించే శక్తికాని లేవు ఆమెకు తలుచు కొంటే, దేవయాని వారించగలదు. కానీ, దేవయానికి ఈ పూజా విధాన మంటే చాలా యిష్టం. ఎందుకంటే, ఈ పూజలు జరుగుతున్నప్పుడు శుక్రాచార్యులు ఆచార్యులుగా వుంటారు గనుక అందరూ ఆయనను ప్రత్యేక గౌరవంతో చూస్తారు. ఆయనతో పాటు ఆయన కుమార్తెగా దేవయానికిగూడా ఈ గౌరవ మర్యాదలు జరుగుతాయి. తన గొప్పను ప్రదర్శించుకొనే అవకాశాన్ని ఏ విధంగానూ జారవిడుచుకోదు దేవయాని.

4

నందనోద్యానవనంలో ఒక చంద్రకాంత మణి వేదికపైన కూర్చొని దీర్ఘాలోచనలో పడింది ఇంద్రాణి ఇంద్రుడు పదవీచ్యుతుడయినా, ఇంద్రాణిపట్ల ముల్లోకాలలోనూ గౌరవం వుంది. ఆమె తండ్రి పులోమహాముని సకల శాస్త్రవేత్త. తండ్రి దగ్గర నుండి వారసత్వంగా శాస్త్ర పరిజ్ఞానాన్ని పొందటమే కాక, వ్యవహారదక్షురాలిగా కూడా పేరు పొందిందామె.

ఇరువురు పరిచారికలు ఆమెకు వింజామరలు వీస్తున్నారు. మరి యిరువురు పరిచారికలు చేతులు కట్టుకొని, ఆమె ఆజ్ఞ కోసం నిరీక్షిస్తున్నారు. ఆమె ఆలోచనల కన్నింటికీ కేంద్రం ఒక్కటే! ఇంద్రుణ్ని ఎలాగయినా తిరిగి పదవిలో నిలపాలి! అందుకు మార్గాల నన్వేషిస్తోంది ఆమె! ఇంద్రుడు చేసిన పనులు క్షమించరానివి. త్వష్ట ప్రజాపతి కొడుకు ఉగ్రతపం చేస్తున్నాడు. అతడి పేరు విశ్వరూపుడు. అతడికి తన సింహాసనం దక్కుతుందేమోనని భయపడి పోయాడు ఇంద్రుడు. ఈ ఇంద్రపదవి కాదు గాని, ఎప్పటి కప్పుడే, ఈ పదవి ఊడి పోతుందని భయం! ఈ పదవి కోసం సమర్థులు మరొకరు కృషి చేస్తున్నారని భయం. ఎంతో ఉన్నతి సాధించి, భూలోకంలో తమ కీర్తి ప్రతిష్ఠలు వ్యాపింప చేసుకొని, ఆ తర్వాతనే ఇంద్రపదవిని పొందగలుగుతారు. కానీ, ఒకసారి ఇంద్రసింహాసనంమీద కూర్చోగానే, పదవీ వ్యామోహం భూతంలా పట్టుకొంటుంది. ఇక పదవిని నిలుపుకోవటానికై సాధారణులకంటే హీనంగా ప్రవర్తించటానికి వెనుకాడరు. పదవీ వ్యామోహాన్ని వెన్నంటి అధికార దర్పమూ వుంటుంది. ఆ అహం కారంలో తమకు ఎదురేమిటనే నిర్లక్ష్యంతో అకార్యాలకు కూడా సిద్ధపడతారు. విశ్వరూపుడి తపసు ఇంద్రపదవి కోసమేనని ఇంద్రుడి అనుమానం. మొదట ఎప్పటిలాగే రంభా, మేనకలను పంపి చూశాడు. విశ్వరూపుడు చలించలేదు. అక్కడితో, ఇంద్రుడు అతడి తలలు నరికివేసాడు. మునిలోకమంతా హాహాకారాలు చేసింది. ఇంద్రుడి తేజస్సు కొంతవరకు తగ్గింది. ఆ తర్వాత అహల్యా జారత్వంతో మరింత తేజోవిహీనుడయాడు. వీటికంటే దారుణమైనది వృత్రాసురవధ. త్వష్ట ప్రజాపతి ఇంద్రుణ్ని సంహరించటానికే వృత్రుణ్ని సృష్టించాడు. ఇంద్రుడు అతణ్ని బహిరంగ యుద్ధంలో జయించలేక, స్నేహం చేస్తున్నట్లు నటించి, నమ్మించి వధించాడు. ఈ చర్యతో లోకాలన్నీ ఛీ కొట్టాయి సప్తఋషులు ఇంద్రుడు పదవికి అర్హుడు కాదని తీర్మానించారు. సింహాసనం నుండి దింపేసారు. ఇంద్రుడు సిగ్గుతో స్వర్గం వదిలి పారిపోయాడు. నహుషుడు భూలోకంలో మంచి కీర్తి ప్రతిష్ఠలు సంపాదించుకొన్నాడు. అతడిని ఇంద్ర సింహాసనం మీద కూచోపెట్టారు.

ఇంద్ర సింహాసనం మీద నహుషుణ్ని చూస్తోంటే, ఆమె హృదయంలో మంటలు జ్వలిస్తున్నాయి. కానీ, భూలోకంలో అతని కీర్తి ప్రతిష్ఠలున్నంతవరకూ, లోకంలోని నైతిక విలువలకు ప్రతినిధులయిన సప్తఋషుల ఆమోదం వున్నంతవరకూ అతడా సింహాసనంమీద నిరాటంకంగా వుండగలడు.

ఆలోచనా నిమగ్నురాలయిన శచీదేవి సరోవరంలో పురుషుడి నీడచూసి ఉలికి పాటు చెందింది. గిరుక్కున వెను తిరిగి చూసింది. నహుషుడు నిలబడి వున్నాడు. అతడి చూపుల నిండా తమకం. చిరునవ్వుతో, హేళనతో కూడిన లాలస. శరీరం ఆపాదమస్తకమూ భగభగలాడింది శచీదేవికి. ఇంద్ర సింహాసనం ఆక్రమించగానే ఇంద్రుడి భార్యకూడా తనదై పోతుందా? ఏమి హేళన ఆ నవ్వులో. అదంతా ఇంద్రుణ్ని దింపేసి తాను సింహాసనం ఆక్రమించినందుకేనా? ఇదేనా యితడి ఔన్నత్యం? ఫలాపేక్షతో తపసు చేసిన వారి ఆత్మోన్నత్యం ఇలాగే వుంటుంది. వారి నియమనిగ్రహాలన్నీ తాత్కాలికంగా అపాదించుకొన్నవి. లక్ష్యం ఆత్మోన్నత్యం కాదు, సుఖ భోగాలు— ఆ కారణం చేతనే, తాము కోరిన సుఖభోగాలు పొందగానే నియమ నిగ్రహాలు మర్చిపోతారు. ఆత్మోన్నత్యం అసలు వుండనే వుండదు. సాధించిన తపస్సిద్ధి ఈ సుఖ భోగాలలో క్షీణించిపోగా పూర్తిగా పతనమైపోతారు. సుఖాలను కోరి చేసే తపస్సుల కన్నింటికీ పర్యవసానం ఇదే! కానీ ఈరహస్యం ఎవరూ ఎప్పటికీ అర్థం చేసుకోరు. ఘోరాతి ఘోరమైన తపసు— కఠినాతి కఠినమైన నియమ నిష్ఠలు—అన్నీ ఏవేవో కోరికలతోనే!

ఆలోచిస్తూ తననే చూస్తున్న శచీదేవిని చూసి కొంటెగా నవ్వాడు నహుషుడు. శచీదేవి ఒక్కసారి విలాసంగా నవ్వి, అంతలో పెదవులు బిగించి, వయ్యారంగా తన మందిరానికి వెళ్లిపోయింది, వెనుతిరిగి చూడకుండా.

విభ్రాంతితో తబ్బిబ్బయిపోయాడు నహుషుడు. శచీదేవి ఇంత తేలికగా తనపట్ల సుముఖత చూపుతుందని అతడనుకోలేదు. అంతకంటె మతి పోయింది పరిచారికలకు. ఒకరి ముఖం మరొకరు చూసుకున్నారు.

"ఇదేమిటి ?'' అంది ఒక పరిచారిక, గుసగుసగా.

"ఏమో ! ఇంత వయసువచ్చి...అయినా... ఏమో!''

"హూష్ ! ఈ స్వర్గంలో వయసులేమిటి? నిత్య యవ్వనులుగా కనపడే సాధనాలు అందరికీ అందుబాటులో వున్నాయి. ఆ మాటకొస్తే నహుషుడి వయసు మాత్రం తక్కువా? స్వర్గానికి వచ్చేది దేనికి? ఇలాటి క్రీడలకేగా? లోకక్షేమంకోసం ఏ ఇంద్రుడు ఆలోచించాడు? అయినా శచీదేవిని ఇన్నాళ్లుగా చూస్తున్నాం! చాలా లోతైన వ్యక్తిత్వం.ఏ వుద్దేశంతో ఏ పని చేస్తుందో మన కెందుకు?''

ఇద్దరూ గుసగుసలు మాని తాము కూడా శచీదేవి భవనంవైపు సాగారు నహుషుడు వారిని వెంబడించాడు. వారు భయపడ్డారు. 'ముందు నుయ్యి— వెనుక గొయ్యి'లా వుంది వారి పరిస్థితి భవనం సమీపించగానే "మీ దేవిగారితో నహుషుడు దర్శనానికి వచ్చాడని చెప్పండి'' అన్నాడు దర్పంగా. పరిచారికలు తలలూపి, లోపలికి వెళ్లి అంతలో తిరిగొచ్చి, "దేవికి మనసు వికలంగా వుంది, తమ దర్శ

ఇంద్రసింహాసనం

నానికి మరొకమారు వస్తామని విన్నవించ మన్నారు'' అని చెప్పారు. నహుషుడు ఆలో చించాడు. 'ఇంద్రాణి తమపట్ల సుముఖంగానే వుంది. ఇప్పుడు మొరటుగా ప్రవర్తిస్తే మొదటికే మోసం వస్తుందేమో! పైగా తానే వస్తానని విన్నవించమంది. ఈ స్నేహం ఇలా నిలుపుకోవటమే మేలు!' పరిచారికలను చూసి దర్పంగా ''మీ దేవిగారిని జాగ్రత్తగా చూసుకోండి!'' అని తన భవనానికి వెళ్ళి పోయాడు. అతడు వెళ్ళిపోగానే పరిచారిక లిద్దరూ ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు. ఏకాలున నవ్వుకున్నారు. ఎప్పుడు వచ్చిందో, ఇంద్రాణివచ్చి ద్వారంవద్ద నిలబడుంది తీక్షంగా చూసింది. పరిచారికల నవ్వులు ఆగిపోయాయి. ఒక్క చూపుతో ఎంతటి వారినైనా శాసించ గలదు. అంతలో వెనుదిరిగి వెళ్ళిపోయింది. అప్పటికి కాని, తామలా నవ్వకూడదని వారికి స్ఫురించలేదు.

అభ్యంతర మందిరంలో వున్న ఇంద్రాణి దగ్గిరకు ముగ్గురు దేవకన్యలు వచ్చారు. ఆ అభ్యంతర మందిరం ఇంద్రాణి ఏకాంత సమావేశ మందిరం. ఆ మందిరంలోకి ప్రత్యేక సంకేతంతో తప్ప ఎవరికీ ప్రవేశం లభించదు. వారు ముగ్గురూ ఇంద్రాణికి నమస్కరించి, ఆమె కూచోమని సైగచేసాక ఆసనాలపై కూచున్నారు. వారు ముగ్గురూ ఆమె ప్రత్యేక గూఢచారిణులు. ముల్లోకాల లోనూ, ఎప్పుడేది జరిగినా, వెంటనే ఆమెకు అందజేస్తుంటారు. ఆ రహస్యాలన్నీ తన గుప్పెట పెట్టుకొని, సమయానుకూలంగా ఉపయోగించుకొంటుంది. ఆ ముగ్గురూ చాలా చతురులు. వారికి అసంఖ్యాక పరివారం వుంది. వారంతా రకరకాల వేషాలతో అన్ని వర్గాల వారితోనూ కలిసిపోయి, ఎంతటి రహస్య సమాచారాన్నయినా సేకరించగలరు. ఇంద్రాణితో ముఖాముఖి సంభాషించే అవకాశం మాత్రం ఆ ముగ్గురికే దక్కుతుంది.

వచ్చిన ముగ్గురూ చాలాసేపటి వరకూ మౌనంగా వుండటం చూసి, ఆమె మనసు ఏదో కీడును శంకించింది.

''విషయం ఏమిటో చెప్పండి'' అంది.

ఆమె మనసు ఎంత అల్లకల్లోలంగావున్నా కంఠం స్థిరంగా, గంభీరంగా వుంది. ముఖం లోనూ మార్పులేదు.

ఇదే ...

కల్తీసరుకు
మంచిదానికంటె
ఆకర్షణీయంగా వుంటుంది
కల్తీమనిషి
మంచి మనిషి కంటె
ఎంతో మంచిగా కనబడతాడు
ఇదే నేటి ప్రపంచంలో
చలామణీగావున్న ''హిపోక్రసి''

— చక్రి

''జయంత కుమారుడికి సంబంధించి ఒక వార్త తెలిసింది.''

''ఏమిటి ?''

''ఆయన మేనకను ప్రేమించి, ఆమెతో తిరుగుతున్నాడట!''

''దేవలోకంలో ఇలాంటివి మామూలే కదా ?''

''ఇంత మాత్రమే కాదు. ఆమెను తప్ప మరొకరిని వివాహం చేసుకోనని ప్రమాణం చేసారట !''

ఇంద్రాణి కనుబొమ ఒకటి మాత్రం పైకి లేచింది. అది ఆశ్చర్యమో? కోపమో, మరే భావమో దేవకన్యలకు అర్థం కాలేదు. సమాచారం సేకరించటం వరకే వారిపంతు. ఇంద్రాణి నిర్ణయాలు తెలుసుకొనే అధికారం వారికి లేదు.

''అగ్నికి తానే ఇంద్రపదవి నధిష్ఠించాలని చాలా కోరికగా ఉందట! కానీ ఎవరైనా మహాముని అండ వుంటేనే తప్ప ప్రయత్నించ టానికి సాహసించడట?''

ఇంద్రాణి పెదవులమీద కనీకనపడని చిరు నవ్వు మెరిసింది.

''దేవేంద్రులు ప్రస్తుతం ఎక్కడున్నారో ఇంకా జాడ తెలియలేదు, ముల్లోకాలలోనూ భూజల ప్రదేశాలన్నీ పరిశీలించాము!''

ఈ ఒక్క విషయంలో మాత్రం నిట్టూర్పు అణచుకోలేక పోయింది శచీదేవి. ఆ తర్వాత వినలేనట్లు ''ఇక వెళ్ళండి'' అంది. ముగ్గురూ నమస్కరించి లేచారు.

(ఇంకా వుంది)



కొత్తది!
ఇంప్రూవ్డ్
విమ్
సువాసనతో
ఇది తళతళ తప్ప ఏదీ మిగల్చదు
...దాంతోటే, శుభ్రమైన తాజా సువాసన!
సువాసన గల మెరుగైన విమ్ మునపటి కంటే ఎంతో ఉత్తమమైంది. దీనిలో వున్న పుష్కలమైన నురుగు జిడ్డును పూర్తిగా వదలగొడుతుంది, పాత్రలు తళతళ మెరిసిపోతాయి... ఒక్క గీత కూడా పడదు.
మీ విలువైన స్టెయిన్‌లెస్ స్టీలు పాత్రలు, పింగాణీ సామాను, గరిటలు, చెంబాలు మొదలైనవి కొత్త వాటిలా కన్పిస్తాయి.
పైగా, మెరుగైన విమ్ మాత్రమే సువాసన గలది. అది ఎంతో శుభ్రమైన తాజా సువాసన ఇస్తుంది.
IMPROVED
Vim
with perfume
with super
cleaning action
Cleans
shining bright
ఇంప్రూవ్డ్
సువాసన గల విమ్ తో మిగతావాటిని మించిన మెరుపు.
లింటాస్-V.82-203 TL
హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పాదన

పురోగమనం!

ఢిల్లీ కన్నాట్ ప్లేస్‌లో ఖాదీ గ్రామోద్యోగ భవనం స్టోర్సులో అమ్మే జీలకర్ర పొట్లాల మీద తయారీ తేది 13—10—1981 అని ఉందట. అన్ని పొట్లాల మీదా అదే తేదీనెలా ఉన్నాయట — పురోగమనమంటే ఇదియే కాబోలు.

వింత చూలాలు!

ఇంగ్లండు సోమర్సెట్‌కు చెందిన టవున్‌టన్ ఆసుపత్రికి వో 23 ఏళ్ల ఎలిసన్ ట్రాట్ అనే ఆమె వెళ్లి తను ఇటీవల కొంచెం లావయినట్టు అనుమానమని డాక్టరుకు చెప్తే ఆయనామెను పరీక్షించి, అమ్మా నీకు నెలలు నిండాయి. ఇప్పుడో, ఇహనో కాన్పు రావచ్చునన్నాడట. కొంచమయినా కడుపు ఎత్తు లేకుండా, ఆశ్చర్యకరంగా ఉన్న ఆమెకు ఆ మాట అనగానే నొప్పులారంభమయి, స్వల్ప శస్త్రచికిత్సతో పండంటి మగబిడ్డ పుట్టాడట.

సెక్స్ మోతాదు!

మనిషికి తాగుడూ జూదంలా సెక్సు కూడా వో వ్యసనమేనని, దానికతడు బానిసై ఆరోగ్యం చెడగొట్టుకొంటాడని ఇంగ్లండు ఎక్సెటర్ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ జియ్ ఆక్స్‌ఫర్డ్ వెల్లడించారట. సెక్సు మోతాదు అధికమైతే అది కాము కేంద్రాల మీద, నాడుల మీదా, మెదడు మీదా ప్రతిఫలించి, వాటిని పాడుచేయగలదని ఆయన అన్నారట. ఈ విషయం ఆయన సవిస్తరంగా చెప్తూ, వారానికి ఒకసారి నుంచి ఇరవైసార్ల వరకూ కామక్రీడను నార్మల్‌గా వర్ణించి అంతకు పై బడ్డదాన్ని ఎబ్నార్మల్ అన్నాడట — అంత నార్మలా!!

కుటుంబ నియంత్రణకి కొత్త మందు!

పురుషులకు సంతానోత్పత్తి చేసే ఇంద్రియం పుట్టకుండా చేసే మందు కనిపెట్టారట చైనాలో. ఈ మందు ప్రత్తి విత్తనాల నుంచి తయారు చేస్తున్నారట. ఒక్క చైనాలోనే గాక ప్రపంచంలో చాలా దేశాలు ఈ మందు చేయ నారంభించాయట. ఏటికి 75 వేల టన్నుల ప్రత్తిగింజల నుంచి యీ మందు తయారవుతోందట ప్రపంచంలో. కుటుంబ నియంత్రణ మార్గాలు ప్రపంచ దేశాలలో చైనా పురుషులు ఎక్కువ వాడుతున్నారట. సుమారు పదివేలమంది మగవారు చైనాలో యీ రకమైన సంతాన నిరోధక మందులు వాడుతున్నారట. ప్రత్తి గింజల మందు బాగానే పనిచేస్తున్నట్టు విజ్ఞానవేత్తలు అభిప్రాయ పడుతున్నారట.

నీటిపాలైన నూతన దంపతులు!

సేలం జిల్లా సారడమంగలంకు చెందిన 22 ఏళ్ల శేఖరుకు, సానూరుకు చెందిన 18 ఏళ్ల సుశీలకు కొడుముడికి చెందిన మకుటేశ్వరర్ ఆలయంలో మొన్న 8వ తేదీన వివాహం జరిగాక పెళ్లివారంతా వో పడవలో సానూరు వెళ్తూండగా పడవ తిరగబడి అందులో ఉన్న 30 మంది కావేరిలో పడిపోయారట. ఈతవచ్చిన వారు తప్పించుకోగా రాని 15 మంది చనిపోయారట. వీరిలో పెళ్లికూతురు, పెళ్లికొడుకూ కూడా ఉన్నారట.

తండ్రిని చంపిన తనయుడు

పూలాంపట్టికి చెందిన తిరుప్పాళి అనేవూరిలో సెల్వన్ అనే ఆయన కొడుకు పొన్నుస్వామిభార్యను అతని తమ్ముడు చెంగోడన్ బలాత్కారింపబోయాడట. ఈ విషయం పొన్నుస్వామి తన తండ్రితో చెప్పాడట. అయినా చెంగోడన్ మళ్లీ మళ్లీ ఆమె కలాడా పడ్డంమానలేదట. ఈ విషయంలో పొన్నుస్వామికి అతని తండ్రి సెల్వన్‌కూ వాగ్వాదన జరిగిందట. వాగ్వాదనలో సెల్వన్ పొన్నుస్వామి భార్య చెల్లముత్తు మంచిదయితే తన కొడుకు చెంగోడన్ ఆమె మీద చెయ్యెందుకు వేస్తాడని విమర్శించేసరికి పొన్నుస్వామికి ఆగ్రహం వచ్చి ఆ నాటి మధ్యాహ్నం తన తండ్రిని పొలంలో పీక కొక్కి చంపేశాడట.

కట్నపిశాచికి పురుటోనే బలి!


రాజస్థాన్‌లో బాద్మర్, జైసాల్మర్ గ్రామాలలో రాజపుత్ర కులస్థులలో బీదవారు తనకు పుట్టిన ఆడపిల్లలను పుట్టి పుట్టడంతోనే చంపేస్తారట. ఆ కులంలో ఆడవాళ్లకి చాలా కట్నాలిస్తే కాని పెళ్లిళ్లు కావట. మామూలు ధనం కల రాజపుత్రులలో బీదవారు తమకు ఆడపిల్లలు పుడితే వారికి కుల సాంప్రదాయం ప్రకారం పెళ్లిళ్లు చేయలేక, కులభ్రష్టమయిన పనులు చేయలేక, ఈ విధమైన ఘాతుకాన్ని చేస్తారట.

మగవేషంలో ఆడదొంగ!

తమిళనాడుకు చెందిన తిరువూరులో 21 ఏళ్ల జయ అనే అమ్మాయి మగవేషంలో నాటు సారా దొంగతనంగా మగవాళ్లకు అమ్ముతోందట. ఆమెను ఆడపిల్లగా ఎవ్వరూ కనిపెట్టలేదట. చివరికి దొంగ సారా పట్టివేతలో పోలీసులు ఈ అమ్మాయిని పట్టుకుని ఎవ్వడా అని, ఆమె గొంతు విని మగవేషంలో ఉన్న ఆడపిల్లని తెలుసుకు నాశ్చర్యపోయి, తేరుకుని ఎవ్వాడి అన్నారట.

విమానాలకి రంగు— విదేశీమారకం ఆదా!

జాంబో విమానాలకు అయిదేళ్లకొకసారి రంగు వేయడం, మొత్తం రిపేర్లు చూసి చైడం చేయాలట. ఈ క్రియకు భారతదేశంలో అనువు లేక విదేశాలకు పంపేదట. ఈ రంగు వేయడానికి ఒక్కో విమానానికి పన్నెండు లక్షలు ఖర్చవుతాయట. ఎయిర్ ఇండియా ఇంజనీరింగ్ డైరెక్టరు మిస్టర్ ఎం. పి. కర్కార్ వో పథకం వేసి తొమ్మిది నెలలపాటు కొంతమందితో కష్టపడి చివరికి వో పథకాన్ని రూపొందించారట. స్వదేశహేంగర్ను ఆయన రూపొందించారట. దీని సహాయంతో డెబ్బయి అడుగుల ఎత్తు, 232 అడుగుల పొడవు, 196 అడుగుల వెడల్పు గల జాంబో విమానానికి మనదేశంలోనే కేవలం నాలుగు లక్షల రూపాయల ఖర్చుతో రంగు వేయవచ్చట. ఆరంతస్తుల భవనం అంత ఎత్తు ఉన్న ఈ విమానాలకు మనదేశంలోనే రంగు వేయడం వల్ల ఏటికి 80 లక్షలు ఆదా అట. ఈ గొప్పదనం కర్కార్‌కు చెందుతుంది.




"మమ్మీ, ఈ దురద,
మంటను ఎలాగైనా ఆపవూ."
నైసిల్
ఉపయోగించండి
అతి శీఘ్రంగా
ఉపశమనమునిచ్చే
చెమటకాయల పౌడర్.
2 రకాల
డబ్బీలలో
దొరుకుతుంది.
'నీలం' మరియు
'చందనం.'
Glaxo
nycil
PRICKLY HEAT POWDER
నైసిల్
తెచ్చుకోండి
చెమటకాయల
బాధ మరిచిపోండి.
చెమటకాయల పౌడర్ మాత్రమే
మీకు దురదలు, మంటల
చికాకు నుండి అతి శీఘ్రంగా
ఉపశమనమునిస్తుంది.
ప్రత్యేకమైన ఔషధ యుక్త
నైసిల్ చెమటకాయలను ప్రతి
స్థితిలోనూ ఎదుర్కొంటుంది.
1. అధికమైన చెమటను
విరోధిస్తుంది.
2. చెమటను పీలుస్తుంది.
3. దుర్గంధాన్ని కల్గించే సూక్ష్మ
జీవులను నాశనం చేస్తుంది.
4. చర్మమునకు హాయి
గొల్పుతుంది.

హైదరాబాద్ నోట్ బుక్


డాక్టర్ రమేష్‌చౌధరి

తెలుగువాడు ఏ దేశమేగినా, ఎందు కాలిడినా ఏ పరాంతి సాంస్కృతికరంగం మెట్టినా తన సేవతో తనకూ, తన జాతికీ కీర్తిని గుట్టలుగా పోశాడు. అలాటివారిలో అగ్రగణ్యుడు పంప మహాకవి. కన్నడంలో విక్రమార్జున విజయం రచించి కన్నడానికిఆదికవి అయ్యాడు. భూషణ కవి హిందీలో రీతి వాదానికే మహాపురుషుడయ్యాడు. ఆధునికులలో పలువురు ఇతర భాషలలో రచనాయజ్ఞం కొనసాగిస్తూ దేశీయులు విస్తుపోయేటట్లు చేస్తున్నారు. అలాటివారు బైరాగి డాక్టర్ భీమసేన్ నిర్మల్, బాలశౌరిరెడ్డి మున్నగువారు ఆ కోవవారే. ఆ కోవవారే డాక్టర్ ఆరిగపూడి రమేశ్‌చౌధరి. ఆయన జననం కృష్ణా జిల్లా ఉయ్యూరులో. విద్యాభ్యాసం కాంగ్డి గురుకులంలో. ఆంగ్ల హిందీ సంస్కృత సారస్వతాల ప్రత్యేక కృషి చేశారు. విద్యాలంకార్ ఎం. ఏ. వంటి ఉపాధులు కాక, రచయితగాను, పత్రికా రచయితగాను, దేశసేవ చేయదలచుకున్నారు. అదివరకే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని ఇడుములుపడ్డారు. మద్రాసు ఆంగ్ల దినపత్రిక హిందూలో ఉప సంపాదకులుగా చేరారు. పిదప బొంబాయి నుంచి వెలువడే ఫ్రీ ప్రెస్ జర్నల్‌లో పని చేసి చెన్నపురికి తిరిగివచ్చి ఇండియన్ రిపబ్లిక్ దినపత్రికలో చేరి క్రమముగా సంపాదకీయ రచయితగాను, సంపాదకుడుగాను మెప్పుపొందారు. ఇండియన్ రిపబ్లిక్ ఆగిపోగానే, దక్షిణ భారతంలో హిందూస్తాన్ టైమ్స్ మొదలగు ఆంగ్ల పత్రికల ప్రతినిధిగాను, నవభారత్ టైమ్స్ హిందీ దినపత్రిక మద్రాసు ప్రత్యేక ప్రతినిధిగాను వ్యవహరించారు. దక్షిణ భారత హిందీ ప్రచార సభవారి దక్షిణ భారత్ పత్రికకు దాదాపు ఎనిమిదేళ్ళు, హిందీ చందమామకు పదేళ్లపైగాను సంపాదకులుగా ఉన్నారు. 1950 నుంచి ఆకాశవాణితో సంబంధం కలిగింది. హిందీ, ఇంగ్లీషుల్లో వివిధ రచనలు, ప్రసారంచేశారు. నాటికలు, నాటకాలు, కథలు, వ్యాసాలు, గద్యవ్యాఖ్యలు, పరిచయాలు ఇంకా ఎన్నో. ప్రస్తుతం ఆకాశవాణి మద్రాసు శాఖలో హిందీ కార్యక్రమాల ప్రధానాధికారిగా ఉన్నారు. రమేశ్ చౌధరి రచనలు ప్రచురించని హిందీ పత్రిక లేదు. ఆయన దాదాపు 30 నవలలు హిందీలో రచించారు. వీటిలో 18 నవలలకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, సాంత్ గాంత్, నదీకా పోర్, అనే రెండు నవలలకు కేంద్ర ప్రభుత్వం బహుమతిలిచ్చింది. ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీకూడా అవార్డిచ్చింది 1974లో మహాత్మా గాంధి అవార్డు లభించింది. ఇటీవల కళాపోషక, ఏక్ పహి యోకీగాఢీ అనే రెండు కథా గుచ్ఛాలు కూడా ప్రచురించారు. ఇంకా ఎన్నో సంపుటాలు వెలువడాలి. పెక్కునాటకాలు రచించారు. పిల్లలకోసం రచించిన అసంఖ్యాక కథలలో కుబడా దోభీ, ఆంధ్రకీ లోక్ కథా ఏఁ మున్నగు సంకలనాలు ప్రచురించారు. ఆంధ్రదేశం గురించి ఆంధ్రప్రదేశ్, ఆంధ్రకే సంస్కృతి ఔర్ సాహిత్య మొన్నగు గ్రంథాలు వెలువరించారు. రమేశ్‌చౌధరి రచనలు ఆంధ్ర, రాజస్తాన్, కేరళ, మధ్యప్రదేశ్ విశ్వవిద్యాలయాలలో పాఠ్య గ్రంథాలుగా ఉన్నాయి. ఆయన రెండు సార్లు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సభ్యులుగాను, పదేళ్లకు పైగా ప్రాంతీయ సెన్సార్ బోర్డు సభ్యులుగాను, ప్రథమ ప్రపంచ హిందీ మహాసభ ప్రత్యేక సంచిక సంపాదకవర్గ సభ్యుడుగాను ఉన్నారు. ప్రస్తుతం విశ్వ హిందీ దర్శన్ పత్రిక గౌరవ సంపాదకుడుగాను, విశ్వ హిందీ జ్ఞాన సంహిత [విజ్ఞాన సర్వస్వం] సంపాదకుడుగాను ఉన్నారు. ఆయన హిందీకి చేసిన సేవను ఆంధ్ర విశ్వవిద్యాలయం గుర్తించి, 1977 లో డాక్టరేట్ బిరుదంను 1980లో గౌరవ హిందీ ప్రొఫెసర్ పదవితోనూసత్కరించింది. కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర్య యోధుడిగా తామ్రపత్రంతోను గౌరవ వేతనంతోను బహూకరించింది. నేను పుట్టింది కర్షక కులంలోనైనా అధ్యయనం చేసింది వేదాలు వేదాంగాలు అన్నారు చౌధురి. ఈ ప్రవృత్తికి కారణం, మీ జీవితం రచనా వ్యాసంగానికి మళ్లిన హేతువు ఏమిటి? అనడిగాను. మానాన్న గారు శ్రీ ఆరిగపూడి వెంకటరామచౌధురిగారు ఆయన స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారు. బ్రహ్మచర్యం, ఉపనిషత్తులు మున్నగువానిపై గ్రంథాలు రచించారు. కృష్ణా జిల్లాలో ప్రసిద్ధులు. ఆయన ప్రభావం బాల్యంలో పడింది అన్నారు చౌధురి. ఆయన తల్లిగారు పేరు శ్రీమతి మాణిక్యమ్మ. ఆయన సతీమణి శ్రీమతి పూర్ణ. మద్రాసు కార్పొరేషన్‌లో ఉప విద్యాధికారిణి. రమేశ్‌చౌధురి సహృదయులు. నిగర్వి. భారతీయ సంస్కృతి ప్రేమి. 1982 నవంబరు 8 నాటికి షష్టిపూర్తి చేసుకుంటారు. తమకు సాహిత్య సేవకు సప్తతి, అశీతి, నవతి, శతవర్షపూర్తులు చేసుకుని హిందీ సాహిత్యాన్ని ఇతోధికంగా సుసంపన్నం చేయాలని కోరుతున్నాను.

'దాదా'ల దేశం!

మెదడుఉంది
మేధస్సులేదు
శక్తి ఉంది కాని
చురుకుదనంలేదు
ఈ జాతికి కొన్ని కోతులు
నిష్పంటించాయి
నీతికీ న్యాయానికీ రక్షణలేదు,
ఈ జాతికి 'భీతి' ఎక్కువయింది
బాషాభేదాలు
జాతికుల భేదాలు
ప్రాంతీయ విభేదాలు
పెంచ్చిస్తున్నారు
ఈ దేశపు "దాదా"లు!!

— చివుకుల రామేశ్వర్



ఉపశ్రుతి :

మిన్ను చేపట్టితే జగమే మాయ అనే మాట అనుభవానికి వచ్చేస్తుందే!— అన్నాడు ప్రియుడు రాజా. కాదు కాదు జగము ఏ మాయో అనిపిస్తుంది! అని చలోక్తి విసిరింది ప్రేయసి అముక్త.

— తిరుమల రామచంద్ర



'సత్యం — శివం'లో ఒక సన్నివేశం

సినిమా విశేషాలు -జి. వి. జి.

కల్యాణయోగంలో తప్పినందుకు సన్మానం!

కాలేజీ ఆవరణ ... అయిదుసార్లు పరీక్షలు తప్పినందుకు కాశీరాం అనే విద్యార్థికి సన్మానం ... కోలాహలంగా ఉంది. వేదికను చిట్టిబాబు, శ్యాంబాబు, అప్పారావు అలంకరించారు. చిట్టిబాబు లేచి, గొంతు సవరించుకొని, ''మహాజనులారా!'' అని ఉపన్యాసం ప్రారంభించబోయాడు. ఇంతలో సభలోంచి ఒక అల్లరి కుర్రాడు ''ఏయ్! దిగు! మర్యాదగా దిగుతావా చెప్పేసరమంటావా ?'' అన్నాడు.

''మీరు చెప్పేసిరినా సరే — చెప్పకుండా విసిరినా సరే — నేను చెప్పదలచుకున్నది చెప్పకుండా దిగను. మహాజనులారా!'' అని చిట్టిబాబు అన్నాడో—లేదో వేదికమీదకు ఒక చెప్పవచ్చి పడింది. చిట్టిబాబు తొణక్కుండా ''నిజంగా చెప్పు విసిరారంటే — నామీద ఎంతో గౌరవం ఉండబట్టే — కావున మహాజనులారా!'' అంటూండగా అతన్ని పక్కకి తోసి మైక్ దగ్గరికి హరికృష్ణ వచ్చాడు. ''సోదర సోదరీమణులారా! ఈ రోజు మనందరికీ పండుగ రోజు. ఎందుకంటే — మన మిత్రుడు కాశీరాం ఈ సంవత్సరం కూడా నాలాగే ఫెయిలయ్యాడు. కావున, నేనతన్ని సన్మానించుచున్నాను,'' అంటూ కాశీరాం మెడలో దండ వేశాడు.

అప్పారావు ప్రసంగిస్తూ, ''కొందరు ఒకసారి, రెండవసారి పరీక్షతప్పి, మూడవసారి స్వార్థపరులుగా మారి పాస్ అవుతున్నారు. కాని మన కాశీరాం ఒక్కసారి కాదు; రెండవసారి కాదు; మూడవసారి కాదు; నాలుగోసారి కాదు. అయిదోసారి కూడా ఫెయిలయ్యాడు. కావున నేను ఈ సెక్స్ పుస్తకాల దండతో సన్మానం చేయుచున్నాను. వాటిని చదివే వీరు అయిదుసార్లు ఫెయిలయ్యారు. అంటే ఎంతో గొప్పగా సన్మానించాలి,'' అంటూ కాశీరాం మెడలో పుస్తకాల దండ వేశాడు.

చిట్టిబాబు ''అయిదుసార్లే కాదు; ఇంకా అయిదుసార్లు ఫెయిలవ్వాలని మనసారా భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను,'' అన్నాడు.

కాశీరాం లేచి, ''అలాగే!'' అంటూ హామీ ఇవ్వడంతో సభలో హర్షధ్వానాలు మిన్నుముట్టాయి. విద్యాసాగర్ ఇంటర్నేషనల్ వారి ''కల్యాణయోగం'' చిత్రంలో శుభాషిణి నాయిక. బ్రహ్మానందం సంగీత దర్శకుడు. **సుఖదేవ్ ఛాయాగ్రాహకుడు. రాజాశ్రీధర్ కథ, మాటలు, పాటలు, దర్శకత్వంలో** ఎం. విశ్వనాథం నిర్మాత. సమర్పణ: బి. హరికృష్ణ.

అక్క మొగుడు_చెల్లెలి కాపురం

''జూన్ 10న హైదరాబాద్‌లో షూటింగ్ మొదలై, ఆగస్ట్‌కు పూర్తవుతుంది.'' అన్నారు కట్టాసుబ్బారావు. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో చెరుకూరి జనార్దనరావు నిర్మించే సౌమ్య ఇంటర్నేషనల్ ''అక్క మొగుడు — చెల్లెలి కాపురం''లో చంద్రమోహన్, సరిత, నూతన్‌ప్రసాద్, అల్లు రామలింగయ్య, సి. ఎల్. నారాయణ, రాళ్ళపల్లి, సూర్యకాంతం పాత్రధారులు. డి. వి. నరసరాజు కథ, మాటలు రాశారు. చక్రవర్తి, రంగా, భాస్కరరాజు, వెంకట్రామన్ వగైరా సాంకేతిక బృందంతో సూరపనేని భావనారాయణ నిర్వహణ బాధ్యతలు వహిస్తున్నారు.

శుభలేఖ

ఎ. సుశీలాదేవి రచన ''శుభలేఖ''ను ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో నిర్మాత, ఛాయాగ్రాహకుడు వెంకటరత్నం అల్లూన ఆర్ట్స్ పతాకంలో సమర్పిస్తారు. చక్రవర్తి సంగీతం, ప్రభాకర్ ఛాయ, వి. లక్ష్మీనారాయణ నిర్వహణలో వి. తాతారావు నిర్మాత.



'మా ఇంటి ప్రేమాయణం'లో జ్యోతి, ప్రసాద్‌బాబు, చంద్రమోహన్, సులక్షణ



'త్యాగయ్య'లో ఒక దృశ్యం

తాతినేని రామారావు దర్శకత్వంలో రెండు హిందీ చిత్రాలు

''మౌన గీతంగళ్'' తమిళ హిట్ చిత్రం ఆధారంగా ఎ. పూర్ణచంద్రరావు నిర్మించే ''ఏక్ హీ భోల్'' చిత్రంలో రేఖ, జితేంద్ర నాయికా నాయకులు. లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీత దర్శకత్వంలో ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం ఈ చిత్రంలో అన్ని పాటలూ పాడడం ఓ విశేషం. ఏప్రిల్ నుంచి షూటింగ్ జరుగుతుంది.

''అంతులేని కథ'' చిత్రాన్ని ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ అధినేత అనుమోలు వెంకటసుబ్బారావు మార్చి 15న అన్నపూర్ణ స్టూడియోలో ప్రారంభించారు. రేఖ నాయిక.


చిత్రాల పేర్లు

ముళ్ళపూడి మాటలు, బాపు దర్శకత్వంలో సత్యనారాయణ, సూర్యనారాయణ నిర్మించే సత్యచిత్ర కంబైన్స్ చిత్రం ''ఏది ధర్మం, ఏది న్యాయం''. సి. ఎస్. రావ్ దర్శకత్వంలో పి. రామ్మోహన్ నిర్మించే జెమినీ ఆర్ట్ పిక్చర్స్ చిత్రం ''నటసామ్రాట్''.

'జయసుధ్షలో సత్యనారాయణ, దాసరి, మోహన్‌బాబు

గోల్కొండ అబ్బులుగా దాసరి దర్శకత్వంలో కృష్ణంరాజు

''జూన్‌లో షూటింగ్ ప్రారంభించి, సెప్టెంబర్‌కు ముగిస్తాం,'' అన్నారు కుమార్జీ.



* * *

ఈయన లక్ష్మీదేవి ఫిలిమ్స్ పతాకంలో నిర్మించే పై చిత్రంలో జయప్రద నాయిక. రావుగోపాలరావు ఓ ముఖ్యమైన భూమికను నిర్వహిస్తారు. మహదేవన్ సంగీత దర్శకుడు. కె. ఎస్. మణి ఛాయాగ్రాహకుడు.

రఘుపతి రాఘవ రాజారాం


యండమూరి వీరేంద్రనాథ్ నాటకాన్ని కడియాల శివరామయ్య దర్శకత్వంలో కె. భాస్కరరావు సమర్పిస్తారు. హైదరాబాద్ ప్రాంతాల్లో చిత్రీకరణ జరుగుతుంది. కొందరు కొత్త నటీనటులకు అవకాశాలివ్వబడతాయి. డి. ప్రభాకర్ సంభాషణలకర్త. జె. వి. రాఘవులు సంగీత దర్శకుడు. ఏప్రిల్‌లో షూటింగ్ ప్రారంభమవుతుంది. అంత్యోదయా ఆర్ట్స్ వర్ణచిత్రమిది. వీరి తొలిచిత్రం ''కుక్క''కు పనిచేసిన సాంకేతిక నిపుణులే ఈ చిత్రానికీ పనిచేస్తారు.

చంద్రకాంతి

''వరకట్న నిషేధం ప్రధానాంశం. మోటుబరి రైతు కుటుంబానికి చెందిన కథ. ఏప్రిల్ 15న నెల్లూరు ప్రాంతంలో షూటింగ్ మొదలవుతుంది,'' అన్నారు మారంశెట్టి కేశవరావు. ఈయన కథ రాసి, సూర్యోదయా ఆర్ట్ థియేటర్స్ పతాకంలో నిర్మించే ''చంద్రకాంతి'' చిత్రానికి కె. బాబూరావు (రామవిజేతా) దర్శకుడు. అవుల శ్రీనివాసరావు సంభాషణకర్త. మధుసూదన్ ఛాయ, ఎస్. హనుమంతరావు శిల్పం, నాగేశ్వరరావు కూర్పు నిర్వహిస్తారు.

లాన్సర్

స్టెయిన్‌లెస్ బ్లేడు



ప్రతి క్షౌరములో మృదుత్వాన్ని సుఖాన్ని చేకూర్చటానికి

లాన్సర్ బ్లేడు యొక్క ప్రత్యేకముగా తయారు చేయబడిన పదునైన అంచులు ప్రతి క్షౌరాన్ని మృదువుగాను సుఖంగాను చేయడమేకాక ఎంతో తృప్తినిస్తుంది.

ఈ ఉదయమే లాన్సర్‌కు మారండి.




ఒక బ్లేడు ధర
25 పైసలు
స్థానిక పన్నులు
అదనము

లాన్సర్ - మృదువుగా క్షౌరము చేయు బ్లేడు

మార్కెట్ చేయువారు : టి.టి. కృష్ణమాచారి అండ్ కో. మద్రాసు, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ

Imageads-TTK-1274 Tel


సవత సినీ ఆర్ట్స్
త్యాగయ్య
రచన
ముళ్లపూడి వెంకటరమణ
సంగీతపర్యవేక్షణ:కె.వి.మహదేవన్
నిర్మాత:ఎస్.కృష్ణంరాజు దర్శకుడు:బాపు
అన్నపూర్ణ


ఇల్లాలు
భర్తకు ప్రేమమూర్తి!
బిడ్డకు మాతృమూర్తి!!
సృష్టికే దేవతామూర్తి!!!
చూడండి!
ఎ. పూర్ణచంద్ర రావు
సమర్పించు
బాబు ఆర్ట్స్
ఇల్లాలు
కలర్
దర్శకత్వం
తాతినేని రామారావు
నిర్మాత
జి. బాబు
SREE PUBS.
లక్ష్మీచిత్ర శ్రీలక్ష్మీచిత్ర

భోగభాగ్యాలులో
మునసబు ముచ్చట్లు

బట్టలమూటతో వచ్చిన సుబ్బి (రమాప్రభ)ని చూసి మునసబు (సత్యనారాయణ) "ఏమే, సుబ్బీ! బట్టలు రోజువారీ మానేసి, రెండు రోజుల కొకసారి తీసుకెళ్తున్నావే?" అన్నాడు.

"ఏం జెయ్యమంటారుండీ? ఆడికేమో మీకాడ తందనాలాడనే సరిపోయె. ఒక్కదాన్ని — ఎన్నని ఉతకను, ఎందరియ్యని ఉతకను..." నిట్టూర్చింది సుబ్బి.

"అయితే, మరి ఊళ్ళోకి కొత్త 'మడేలు'ను తెప్పించమంటావా?"

"నా నోట్లో మన్ను కొట్టడానికా?"

"మన్నెందుకే — బంగారమే కొడతాను. నువ్వు మోయలేనంత బంగారం పెడతాను."

ఇంతలో మునసబు భార్య నాగమ్మ (ఝాన్సీ) వస్తూ, "ఛీఛీ! వయసొచ్చి ఏం లాభం? పెళ్ళీడు కొచ్చిన కొడుకునీ, కూతుర్నీ ఇంట్లో పెట్టుకుని ఏం బుద్ధులు? హుం! మన చరిత్ర లోకులందరికీ తెలవబట్టేగా కొడుక్కి సంబంధాలెక్కకుండా పోయినాయ్," అంటూ ఛీత్కరించుకుంది.

"అందుగ్గాదు; ఆ గాడిదకొడుక్కి చదువు అబ్బకపోబట్టే," అని మునసబు అంటూండగానే 'కుమారరత్నం' నరహరి (నూతన్ ప్రసాద్) ఎక్కడ్నించో ఊడిపడ్డట్టు ఎకాయెకీన వచ్చి, "గాడిద కొడుకు... సన్ ఆఫ్ ఎన్ యాశ్... ఏ గాడిద డాడీ?" అన్నాడు.

మునసబు ముఖం పాలిపోయింది.

విజయనిర్మల స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో రచయిత మహారథి సమర్పించే రోహిణీ ఆర్ట్స్ "భోగిమంటలు" చిత్రానికి టి. ఎస్. కిశోర్ నిర్మాత.


దేవీ దర్శనంలో
దేవి, భవానీ సంవాదం

ఆలయంలో ...

"మూలస్థానంలో ఉన్న దేవి పేరే ఈవిడ కూడా పెట్టుకుందేమని ఆలోచిస్తున్నావా? ఆమె మూలవిరాట్టయితే, నేను ఉత్సవ విగ్రహాన్ని," అంది దేవి.

'సీతాకోకచిలుక' చిత్ర దర్శకుడు భారతీరాజా, మురళి, అరుణ





'ఏది ధర్మం ఏది న్యాయం'లో మాధవి

"అవు నీ కథ. ఆమె కేవలమూ శిల," అంది భవానీ.

"అవును. ఆమెను కోరివచ్చేవారికి శిలా శాసనంలాగ విద్యను బోధించే సరస్వతీ అవతారం కూడా ఆమే."

"కావచ్చు. ఆమెవల్ల నా దరిద్రం తీరబోతుందా?"

"ఇతరుల దరిద్రాలను తాను తీసుకుని, సిరులనూ సంపదలనూ ఇచ్చే మహాలక్ష్మి అవతారం కూడా ఈమేనమ్మా,"

"ఆమె ఒక నయవంచకి."

"ఊం ... నయంగా మాట్లాడి వంచన చెయ్యకుంటే, అసురకూటాన్ని అంతరింప చెయ్య గలదా?"

"ఆ మాటకారి తరఫున నువ్వు వాదించ బోతున్నావా?"

"ఆమె మాటకారి కాదు; మాటలు పలికించేది. మూగచేత కూడా కవిత పాడించగల మూకాంబిక," అంది సిరులొలికే చిరునగవుతో దేవి.

దేవిగా కె. ఆర్. విజయ, భవానీగా లత నటించిన శ్రీ రాజరాజేశ్వరీ సినీ ఎంటర్‌ప్రైసెస్ "దేవీ దర్శనం" చిత్రంలో మంజుభార్గవి, శరత్‌బాబు ఇతర ముఖ్య పాత్రధారులు. కె. శంకర్ దర్శకత్వంలో యు. రామకృష్ణారావు నిర్మాత.

సినిమా



'టాక్సీ డ్రయివర్'లో జయప్రద, కృష్ణంరాజు

'అద్దాల మేడ'లో సంగీత



సీతాకోకచిలుక

"ఉదయాస్తమయాల చిత్రీకరణ కన్యాకుమారిలో జరిగినంత అద్భుతంగా మరెక్కడా సాధ్యం కాదు. పైగా — సముద్రతీరం, కొండలు కోనలు మా కథకు అనువైన అన్ని లొకేషన్‌లూ కన్యాకుమారి ప్రాంతంలోనే ఉండడం వల్ల ఎంత ఖర్చయినా సరే—అంతదూరంవెళ్ళి ఒకే షెడ్యూల్‌లో షూటింగ్ పూర్తి చేసుకురావడానికి నిశ్చయించాం," అన్నారు ఏడిద నాగేశ్వరరావు. ఈయన భారతీరాజా దర్శకత్వంలో నిర్మించే పూర్ణోదయా మూవీ క్రియేషన్స్ "సీతాకోకచిలుక" చిత్రంలో ప్రముఖ తమిళ హీరో ముత్తురామన్ కొడుకు మురళి నాయకుడు. ముచ్చెర్ల అరుణ నాయిక. ఇంకా శరత్‌బాబు, అల్లు రామలింగయ్య, సాక్షి రంగారావు, రాళ్ళపల్లి, థమ్, డాక్టర్ శివప్రసాద్, జానకి పాత్రధారులు. జంధ్యాల, వేటూరి, ఇళయరాజా, కణ్ణన్, కోటగిరి వెంకటేశ్వరరావు, బాబూరావు, శీను, రెడ్డి, జి. పృధ్వీరాజ్ తెరవెనుక కృషి చేస్తున్నారు. తాడి రామకృష్ణ, హరిబాబు, బాబ్జి సహ నిర్మాతలు. "మే నెలలో డైరెక్టర్ కె. విశ్వనాథ్‌గారూ, నేనూ అమెరికాలో పర్యటించి వచ్చిన అనంతరం ఈ సంవత్సరాంతంలో విశ్వనాథ్‌గారి దర్శకత్వంలో మరో చిత్రాన్ని మొదలెడతాను," అన్నారు ఏడిద నాగేశ్వరరావు.

రుద్ర తాండవం

శ్యాంప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్ చిత్రానికి పై పేరు పెట్టినట్లు చెప్పారు విజయబాపినీడు. ఈయన నేతృత్వంలో మాగంటి రవీంద్రనాథ్ చౌదరి నిర్మించే ఈ చిత్రానికి జి. రామమోహనరావు దర్శకుడు.

'తిరుగులేని మనిషి'లో రతి






తమ పిల్లల పౌష్టిక
ఆహారం గురించి తల్లులు బాధపడుతుంటారు.
అయితే సుచిత్రకు ఆ చింత లేదు...



"ఎందుకంటే, నేను మాపిల్లలకు రోజూ హార్లిక్స్
ఇస్తాను. హార్లిక్స ఇమ్మని డాక్టరు చెప్పినప్పటినుంచి,
ప్రతి రోజూ హార్లిక్స్ త్రాగటం మా పిల్లలకు
అలవాటు చేసాను. హార్లిక్స్ రోజంతా వారిని
ఆరోగ్యంగా, చలాకీగా ఉంచుతుందని నాకు తెలుసు.

**మీ పిల్లలకు మీరు కూడా
హార్లిక్స్ ఇస్తారు. అవును కదూ?"**



**మంచి
పుష్టికరమైనది**



"హార్లిక్స్ ప్రధాన పుష్టిదాయక పానీయం.
పుష్టిదాయకమైన ఆహార పదార్థాలతో అద్భుతంగా
దాన్ని రూపొందించారు. హార్లిక్స్ ఏళ్ళ తరబడి
నిరంతరంగా సత్ఫలితాలను చూపిస్తోంది. మా కుటుంబ
సభ్యుల ఆరోగ్యం కాపాడేందుకూ, వారు
ఏరోజుకారోజు చురుగ్గా ఉండేందుకూ మేము హార్లిక్స్‌ను
మీకు సిఫార్సు చేస్తున్నాము."

హార్లిక్స్ రిజిష్టర్డ్ ట్రేడ్ మార్క్

Hx-6276 Tel-A

సి ని మా

అద్దాలమేడలో
హీరో విలన్ మధ్య వాగ్యుద్ధం

ఓ పల్లెటూరులో ఔట్‌డోర్ షూటింగ్ కోసం వచ్చింది ఒక ప్రొడక్షన్ యూనిట్. వాళ్ళకు పాలు పోయడానికి వచ్చిన లక్ష్మి (అంబిక) అనే అందమైన కన్నెపిల్ల పేరేమిటని మోహన్‌బాబు అడగ్గా — ఆ అమ్మాయి సమాధానం చెప్పకుండా "నమస్కారమండీ!" అంటూ అటే వస్తున్న మురళీమోహన్ దగ్గరికి వెళ్ళింది. అవమాన భారంతో మోహన్‌బాబు "నేను మాట్లాడితే వెళ్ళిపోయావు. అక్కడ నమస్కారం పెడతావా?" అని అడక్కుండా ఉండలేకపోయాడు. అప్పటికీ ఆ అమ్మాయి ఖాతరు చేయకుండా "మీరంటే నాకు చాలా ఇష్టం అండీ!" అంది మురళీమోహన్‌తో.

"మరి, నేనంటే...?" మోహన్‌బాబు సూటిగా చూశాడు.

"అసహ్యం," అంది యువతి.

"— అని చెప్పమన్నాడా?"

"నువ్వు తాగుబోతువి. తిరుగుబోతువి. ఖూనీకోరువి."

"ఛఛా! అవన్నీ సినిమాల్లో."

"నాకు తెలుసులే," అంటూ ఆ యువతి మళ్ళీ మురళీమోహన్ వంక తిరిగి, "మా ఊళ్ళో మీ సినిమా ఏదొచ్చినా చూస్తాను... రేపటినుంచీ మీకు వేరే పాలు తెస్తాను," అంది.

దాంతో మోహన్‌బాబు, మురళీమోహన్‌ల మధ్య — హీరో విలన్‌ల గొప్పదనాల గురించి వాగ్యుద్ధం లేచింది. విలన్ మోహన్‌బాబు, హీరో అయిపోయి, "పిచ్చివాడా! అసలు మా విలన్స్ లేకపోతే మీ హీరోలకు ఇంత పేరెక్కడ్నుంచి వస్తుంది? మేము చెడ్డపనులు చెయ్యబట్టే — మీ హీరోల మంచి బయటపడుతుంది. మేము ఒక అమ్మాయిని పెళ్ళిపీటల మీదనుంచి ఎత్తుకుపోయి ఆమెను రేప్ చెయ్యబోతుంటేనే కదా మీరొచ్చి రక్షించేది? హీరో తాలూకు ప్రేయసినో, తమ్ముడినో, తల్లినో, చెల్లాయినో, బావనో, బావమరిదినో బంధించి చిత్రహింసలు పెడుతూంటేనే కదా మీరొచ్చి మమ్మల్ని తన్ని, హీరోలనిపించుకునేది? అసలు విలన్‌లే లేకపోతే — హీరోలకు పనెక్కడిది? రావణుడే లేకపోతే — రాముడెక్కడున్నాడు, రామాయణమెక్కడున్నది?" అంటూ లెక్చరిచ్చి అలసిపోయాడు.

"సినిమావారి జీవితం ఇతరులు అనుకునేలా పూలపాన్పు కాదు; ముళ్ళబాట — అని అద్దం పట్టి చూపించే ఇతివృత్తం," అన్నారు దాసరి నారాయణరావు. ఈయన విజయశ్రీ ఆర్ట్ పిక్చర్స్ "అద్దాల మేడ" చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వ భారాలు వహించడమేకాక డైరెక్టర్ రావుగా ఒక క్లిష్టమైన కీలక పాత్రను పోషించారుకూడా. రాజన్ నాగేంద్ర సంగీతం, కె. ఎస్. మణి ఛాయ, భాస్కరరాజు శిల్పం, జి. జి. కృష్ణారావు కూర్పు, సి. వి. రమణబాబు సహదర్శకత్వం, గమిడి కనకేశ్వరరావు సహకార దర్శకత్వం, ఎ. పి. రంగారావు నిర్వహణలో అంజనీకుమార్ నిర్మాత.





'నాదే గెలుపు'లో జయమాలిని



'వాడనిమల్లి'లో కల్పన

ఇన్‌క్రిమిన్ బాలలు
కేవలం పెద్దగాకాదు, ఎంతో చక్కగా పెరిగే పిల్లలు!






ఇన్‌క్రిమిన్ టానిక్ పెరిగే వయసులో ఎంతో పెద్ద... పెద్ద తేడాను తెస్తుంది. నిజానికి అసలు విషయం ఏమిటంటే ఇన్‌క్రిమిన్ టానిక్ ఇతర టానిక్‌లకన్న ఓ మెట్టు పైనుంది. ఎందుకంటే, ఆరోగ్యమైన పెరుగుదలకోసం అత్యవసరమైన విటమిన్లతోపాటు ఇన్‌క్రిమిన్‌లో లైసిన్ కూడా ఉంది గనక. ఆ లైసిన్ ఆకలిని పుట్టిస్తుంది.

పిల్లలు చక్కగా పెరగాలంటే బాగా తినాలన్న మాట ప్రతి తల్లికీ తెలుసు. ఈ ఇన్‌క్రిమిన్ అలా బాగా తినే ఆహారాన్ని మేలైన పెరుగుదలకు తోడ్పడేలా మారుస్తుంది మరి.

Lederle ఉత్పాదన

*అమెరికన్ సయానమిడ్ కంపెనీవారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్.



ఇన్‌క్రిమిన్* టానిక్
తినేమంచి ఆహారాన్ని తీరైనపెరుగుదలగా మారుస్తుంది.

Sista's-INC-1064/80 TEL

ముందడుగో ముళ్ళకంపో

సుగుణ



'ఉత్తరాలేమైనా వచ్చాయా' అని అడిగింది వచ్చిన నాగేశ్‌ని సుజాత

ఏదో రావాల్సిన, ఎదురుచూస్తున్న జాబు కోసం ఆదుర్దా కాకపోయినా, రోజూ నాగేశ్ ఇంటికి రాగానే కాఫీకప్పుతో ఎదురెళ్లి అలా అడగటం అలవాటు, ఎక్కణ్ణుంచి అయినా వస్తే బాగుండు నన్న ఆశతో.

అయితే యీసారి రోజూలా కాకుండా ఇంట్లోకి రావటమే విసురుగా వచ్చాడు. మొదట బిత్తర పోయినా ఏదో పనినుంచి వచ్చిన బడలిక, కాసేపటికి తనే సర్దుకుంటాడనుకొని, అలవాటుగా ఆ ప్రశ్న అడిగింది. నాగేశ్ జేబులోంచి ఒక కవరు తీసి విసురుగా సుజాత ముఖాన కొట్టినంతగా టేబిలు మీద పడేసి,తెచ్చిన కాఫీని 'అక్కడపెట్టు' అని బాత్‌రూమ్‌లోకి వెళ్లాడు.

ఎప్పుడూలేని ఆ విసురు చూసి తెల్లబోయి, సుజాత నెమ్మదిగా తేరుకొని కవరు వంక చూసింది. "అరె! అమ్మ దగ్గర్నుంచే!" అనుకొంది కళ్లు మెరిసిపోతూండగా. అంతలోనే నాగేశ్ ప్రవర్తన గుర్తుకురాగా కళ్లు చిట్లించుకొని కవరు తెరిచి చదవసాగింది.

"చి॥ సౌ॥ సుజాతకి,

మీ అమ్మ ఆశీర్వదించి వ్రాసేది. నేను మీకు తెలియపరచవలసిన ముఖ్య విషయం —

రేపు అనగా ఈ నెల ఇరవయివ తేదీన నేనూ, శ్రీ శంకరంగారూ రిజిస్టర్డు వివాహం చేసుకోబోతున్నాము.

శ్రీ శంకరంగారు మీకు సుపరిచితులే. మంచివారని వేరే చెప్పక్కర్లేదు. భార్యపోయాక, నాలాగే పిల్లల్నందర్నీ ఒకదారిన పెట్టాక పైపడుతున్న వయస్సులో సాహచర్యం అవసరం అనిపించి, అదే పరిస్థితిలో వున్న నన్ను అడిగారు. ఆలోచించగా నాకు అందులో తప్పు కనిపించలేదు. ఒప్పేసుకొన్నాను. అదే మీకు తెలియపరుస్తున్నాను.

మీ అమ్మ, వసుంధర."

"ఏం? అంత బాగుందా! పదే పదే చదివేస కొంటున్నావు" అన్నాడు నాగేశ్ ప్రవేశిస్తూ.

ఒళ్లు మండింది సుజాతకి. అయినా తమాయించుకొని ఆ కవరు అక్కడే టేబిల్‌పై వదిలి వంటింట్లోకి దారితీసింది. కాని ఏం వంట చేస్తున్నదో తనకే తెలియటంలేదు.

బియ్యం ఏరుతూ అదే ఆలోచన. కూరలు తరుగుతూ అదే ఆలోచన. "ఈ వయస్సులో అమ్మకు రెండో పెళ్లేమిటి? ఛీ! అనుకోవటానికే ఎంత యిదిగా వుంది.

అయినా యిప్పుడేం అవసరమొచ్చింది? బాధ్యతలన్నీ తీరిపోయాయి. మొన్న తనుకూడా మరి మరీ చెప్పారు — 'ఒక్కరూ ఏ ముంటారు. మా దగ్గరుండండ'ని. అంతలోనే యీ నిర్ణయానికెప్పుడొచ్చింది ... అయినా ఆ శంకరంగారికి కూడా యిదేం బుద్ధి. ఇదేం అమెరికా, యిరోపా అనుకొన్నారా? ప్చ!" అనుకొని మళ్లీ వంట ధ్యాసలో పడ్డది.

"అవును పెద్దవయసులో పిల్లల దగ్గరవుండి

వాళ్ళకి భారంగా వుండేకంటే ఒకళ్ళకి ఒకళ్ళు తోడుగా ఉండటానికి నిశ్చయించుకొన్నారు. వాళ్ళేం ఎదిగిన పిల్లలు యింట్లో తిరుగుతూండగా బాధ్యతలు మరచి రెండో పెళ్ళి చేసుకొని వూరేగ పోవటంలేదే ...''

''అయినా అప్పుడు తన దగ్గిర వుండమన్నాడు కాని ... తనకీ తల్లితండ్రులున్నారుగా. ఎప్పటి కయినా వాళ్ళు తన దగ్గరకు రావాల్సిన వాళ్ళేగా...''

ఇలా ఆలోచించగా ఆలోచించగా మొదటి షాక్ కరిగిపోయింది. ఒక విధమయిన అవగాహనకు రాసాగింది. అసలు అమ్మ చేస్తున్నది మంచి పనే అనిపించసాగింది, సుజాతకి. ఒక్కమాటుగా మనస్సు తేలికపడింది. చకచకా వంట చేసేసింది.

*   *   *

అత్తగారు చెయ్యబోతున్న పనికి నాగేశ్ మనసు కుతకుతలాడిపోతున్నది. హాంగా మా చెయ్యటం యిష్టంలేక అయిష్టంగానే కంచంముందు కూచున్నాడు. తనకు తెలియకుండానే పెట్టినదంతా లాగేశాడు. భోజనాలు చాలా మౌనంగా సాగిపోయాయి.

వంటయిల్లు సర్దుకొని పడక గదిలోకి చేరింది. ఇంక వుండబట్టలేక, పేపర్ మడిచి అవతలపడేసి ''ఏం మీ అమ్మగారి ద్వితీయ వివాహ సందర్భంగ వంట అమోఘంగా చేశావే'' అన్నాడు వెటకారంగా.

''బాగానే పట్టించారే. ఆ వెటకారాలెందుకు'' అన్నది, చురచురా చూస్తూ.

''అయితే యేమిటంటావు. మీ అమ్మగారు కాబట్టి ఆ చేస్తున్న పని అద్భుతమని నువ్వనుకోవచ్చు. మిగతావాళ్ళకి అదెంత ఏహ్యంగా వుంటుందో ఆలోచించావా ? ఆవిడ చేస్తున్న పనికి సిగ్గు పడాల్సిందిపోయి, వెనకేసుకొస్తున్నావా ?''

''నేను అన్నీ ఆలోచించాను. పైగా నేను ఎవర్నీ వెనకేసుకరావటంలేదు. మీరే జరిగినదాంట్లో మంచీ చెడూ ఆలోచించకుండా...''

''ఇందులోకూడా మంచీ చెడూ ఆలోచించ టానికేముంది.''

''అదిగో అదే వద్దంటున్నాను. కాస్త వెటకారం ఆపితే, నేనొక ప్రశ్న సూటిగా అడుగుతాను.'' నాగేశ్ మౌనంగా వుండిపోయాడు. ''ఇంతకీ మా అమ్మ చేసిందాంట్లో తప్పేమిటి ?''

''ఎబ్బే మీ అమ్మగారు చేసిందికాబట్టి తప్పేమీ లేదు. ఘనకార్యం అంటావు. అంతేనా ?''

''అదిగో మాటిమాటికీ మీ అమ్మగారు మీ అమ్మగారని గుర్తు చెయ్యక్కరలా... యింతకీ అసలు జవాబు రాలేదు. మరోసారి కావాలంటే చదవండి.''

తిరిగి మౌనంగా వుండిపొయ్యాడు. ''ఆవిడేం ఎదిగిన పిల్లలు ఇంట్లో వుండగా తను మహా పెళ్ళి చేసుకొని ఊరేగలేదే. ఎవరి దారిన వాళ్ళం వెళ్ళిన మీదటే, ఒంటరితనం భరించలేక, ఆ వేళకి శంకరంగారే అడగబట్టి అభ్యంతరం చెప్పలేదు. కొడుకు పంచన వుండటంకన్న స్వతంత్రంగా తనకొక తోడు అసర వయస్సులో వుంటుందని వొప్పుకుంది. మన సంఘం యిలాంటి వివాహాలకు అలవాటు పడలేదు. ఇదే మొదటిది కాబట్టి విరుద్ధం, విడ్డూరం అనిపిస్తోంది. అంతేకాని అందులో అంత చెయ్యకూడని తప్పు నాకేం కనిపించటంలేదు.''

''అవును. నీకెందుకు కనిపిస్తుంది. ఇంట్లో వుండే దానివి కాబట్టి నీకు ఫరవాలేదు. తెల్లవారితే పదిమంది మధ్య మెలగాల్సినవాణ్ణి. రేపీ విషయం అందరికీ తెలిశాక, ఆ వెధవలందరికీ, నేను చెయ్యని తప్పుకి, నేను తలవంచుకోవాల్సినప్పుడు ... నా పరిస్థితి కాస్త ఆలోచించు.''

''ఏం మీరు నలుగురి ముందూ తలవంచు కోవాల్సినంత సిగ్గుమాలిన పని ఆవిడేం చెయ్యలేదే. రెండోదే కావచ్చు శుభ్రంగా, సభ్యంగానే చేసుకుంటున్నది. ఎవరితోనూ లేచిపోలేదే. ఎదిగిన పిల్లల్ని ఇంట్లోవుంచి తాను పెళ్ళిచేసుకొని కులకటం లేదే. మరెందుకా పదిమంది బాధ.

పోనీ ఒకవేళ మా అమ్మ చేసింది తప్పే అనుకొందాం. అయితే మాత్రం ? వీళ్ళకేమిటి సంబంధం. అదే వీరు గట్టిగా అడగలేరా ?''

''ఆం నీకేం యింట్లో కూచొని ఎన్నైనా కబుర్లు చెబుతావు.''

''అవునవును మీకే అన్ని బాధలూనూ. నేను యింట్లో కూర్చొంటే మాత్రం, మన చుట్టూవున్న అమ్మలక్కలు వూరుకొంటారా ? మీరు బయటనయితే నేను యింట్లో వుండే అన్నిట్నీ ఎదుర్కోవాలి.

ఉహూం యింతకీ అమ్మచేసిన దాంట్లో తప్పేమిటో చెప్పారు కాదు.''

నిజానికి ఆ ప్రశ్నకు జవాబు నాగేశ్‌కి తోచటం లేదు. అలాగని అత్తగారు చెయ్యబోతున్న పని సమంజసమైనదనీ అనిపించటంలేదు. అందుకని మాట్లాడకుండా రెండో పక్కకి తిరిగిపోయ్యాడు నాగేశ్.

త్వరలో

నర్సింగ్ హోం

సీరియల్

''ఇదిగో. మిమ్మల్నే. రెండు మూడురోజుల్లో బయల్దేరి అమ్మ దగ్గరికెళ్దామనుకొంటున్నాను మీరూ వస్తే బాగుంటుంది'' అంది సుజాత.

దానికి కూడా జవాబు ఏం రాలేదు.

''ఇదెలగూ యింత తేలిగ్గా పరిష్కారమయ్యే సమస్యకాదు'' అనుకొని తాను కూడా లైటార్పి నిద్రకుపక్రమించింది.

*   *   *

కొడుకు దగ్గర్నుంచీ వచ్చినవుత్తరం ఆత్రుతగా చదువుకున్న వసుంధర, తేలిగ్గా గాలి పీల్చి తలెత్తి చూసేసరికి, రిక్షాలోంచి దిగుతున్న కూతురూ, అల్లుడూ అవుపించారు.

ఉత్తరంలో అయితే ఏదో తెగించి రాసిందే కాని తీరా వాళ్ళే ఎదుటపడేసరికి గుండె బితుకు మంటంతో ఏం మాట్లాడలేకపోయింది. అంతలో ''అమ్మా ! కంగ్రాచులేషన్స్'' అంటూ, ఇద్దరూ లోపలికి వచ్చేశారు. అంతలో తేరుకొని చిరునవ్వు తెచ్చిపెట్టుకొని, కుశల ప్రశ్నల్ని వేస్తూ లోపలకు వాళ్ళతో ప్రవేశించింది. చేతిలో వున్న వుత్తరంవేపు సుజాత ప్రశ్నార్థకంగా చూసింది. వసుంధర సారాంశం చెప్పింది.

అంతలో తేలికపడ్డ గుండెలతో వసుంధర లోపలకు వెళ్ళింది. నాగేశ్ యిల్లంతా కలయ చూస్తూ పక్కనే కుర్చీలో కూలపడ్డాడు. వరస ప్రకారం కాఫీ, టిఫిను, స్నానాలు అవుతూండగా శంకరంగారు ప్రవేశించారు బజారు పని ముగించు కొని. వీళ్ళని చూస్తూనే గతుక్కుమన్నాడు. మళ్ళీ తమాయించుకొని యిద్దరినీ, కొత్త హోదాలో మామగారుగా ఆప్యాయంగా పలకరించాడు. వసుంధర తన కొడుకు రాసిన వుత్తరం అందించింది. దాన్ని చదువుకొని పెద్ద నిట్టూర్పు విడిచి 'హమ్మయ్య' అనుకొన్నారు శంకరంగారు.

స్పేస్ షటిల్ తుది పరీక్షలు

అమెరికన్ స్పేస్ షటిల్ ప్రయోగం కోసం ఈలోగా అనేక కీలకమైన పరీక్షలు ముందుగా జరుగుతాయి.

ఫ్లొరిడాలో కెనెడీ వ్యోమ కేంద్రంలో స్పేస్ షటిల్ వాహనం ప్రయోగానికి సిద్ధంగా ఉంచారు. డిసెంబరు 29న ఈ వాహనాన్ని ప్రయోగ వేదికమీద అమర్చిన నాటినుంచి రకరకాల పరీక్షలు జరుపుతున్నారు.

మార్చి 13 మొదలు 15 వరకు, ఈ వాహనంలోనే ఎలెక్ట్రికల్ కనెక్షన్లు, స్విచ్‌లు, తదితర పరికరాలను ఇంజనీర్లు, శాస్త్రజ్ఞులు క్షుణ్ణంగా పరీక్షించారు.

ఇక ఆఖరి దశ కౌంట్ డౌన్. ఇది మార్చి 19 నుంచి ప్రారంభమవుతుంది. ఈ అంతరిక్ష విమానంలో ప్రయాణం చేసే వ్యోమగాములు యాత్రకు సిద్ధంగా ఉన్నారు. యాత్రను కంట్రోలు చేసే సాంకేతికులు ఎవరికి నిర్దేశించిన స్థానాలలో వారు ఆశీనులైనారు. భూతల కేంద్రాలలో పనిచేసే ఇంజనీర్లు తమ పనులు తాము చూచుకొంటు న్నారు. ఈ కౌంట్ డౌన్ 73 గంటలసేపు జరుగుతుంది. ప్రయోగ వేదికపైనున్న స్పేస్ షటిల్ కాక్‌పిట్‌లో వ్యోమగాములు ఆశీనులై ఉన్నారు.

అక్కడికి వచ్చేదాకా నాగేశ్‌కి శంకరంగారూ వసుంధరల పట్ల ఆక్షేపణ లేకపోలేదు. కాని వచ్చిం దగ్గర్నుంచీ శంకరంగారు తనపై చూపుతున్న వాత్సల్యంతో వున్న వైముఖ్యత కాస్త కరిగిపోయింది. కొత్త అనుభూతులకు లోనవుతున్నాడు. తనకు మామగారు లేరన్న లోపం ఎక్కడా కనపడటం లేదు. దాంతో ఆ నాల్గురోజుల్లో వారిద్దరికి సాన్నిహిత్యం పెరిగిపోయింది.

*   *   *

పోస్ట్ అన్న కేకవిని ఉలిక్కిపడి లేచారు శంకరంగారు. తన పేరనే వుందా వుత్తరం. దస్తూరి తన కొడుకుదే. తెరవటానికి క్షణం తటపటాయించాడు. పక్కనే టేబిలుమీదపెట్టాడు. మళ్లీ వుండపట్టలేక అందుకొని తెరిచారు. కొట్లాడుతున్న గుండెతో చదవటం మొదలెట్టారు.

పోస్టుమనిషి కేకవిని ముందు గదిలోకి వచ్చిన వసుంధర, శంకరంగారి చేతిలో వుత్తరం చూసి, చదువుతున్న శంకరంగారి ముఖాన్ని చదవటానికి ప్రయత్నిస్తున్నది.

చదవటం ముగిశాక, బాధగా కణతలు నొక్కుకొంటూ వసుంధర చేతికి వుత్తరం యిచ్చారు. వసుంధర చదువుకోసాగింది —

"... మీరు వేసిన ముందడుగుకి చాలా

ముందడుగో - ముళ్లకంపో

సంతోషం. ధన్యవాదాలు. మీ ఉభయులకు నా హృదయపూర్వకాభినందనలు.

అపరవయస్సులో కంపెనీ అవసరమనే మీరు చేసుకొన్నారనే అనుకొంటా. అంతకన్నా స్త్రీ పునర్వివాహము సముజసమని చాటటానికీ, దానిని ప్రోత్సహించటానికీ కూడా చేశారనే అనుకొంటా ... కానీ... ఒకటి... ఆస్తిని కూడా పంపిణీ చేసేసి ఈ పని కానిస్తే బాగుండేది. అయినా మించిపోయిందేమీలేదు. ఇప్పుడైనా చెయ్యెచ్చు. ఎప్పుడైనా చెయ్యొచ్చుగదా అని తాత్సారం చెయ్యకండి..." యిదీ సారాంశం.

"అంత బాధపడతారెందుకూ. అతను రాసిన మాటా నిజమే. ఆ పనికూడా చేసేసివుండాల్సింది. అన్నట్లు నేనూ చెయ్యలేదు.

అలా బెంబేలు పడడం ఆపి ఆ పనికూడా చెయ్యండి" అంటూ లోపలికెళ్లింది.

"వీడి తాత సొత్తల్లే మాట్లాడుతున్నాడు. అది నా స్వార్జితం" అని గొణుక్కొన్నారు, ఒంటరిగానే.

*   *   *

రిజిష్టర్డ్ వివాహం అయిన రాత్రి శంకరంగారింటిమీద రాళ్లు కురిసాయి. ఒకటి రెండు కిటికీలోంచి లోపలికొచ్చి పడ్డాయికూడా. తర్వాత తగ్గిపొయ్యాయి. అందువల్లనే వసుంధర యింకా శంకరంగారితో వీధిలోకెళ్లటానికి జంకుతోంది.

వీటన్నిటినీ నెమరు వేసుకొంటూ భోజనాలయింతర్వాత మధ్యాహ్నం వరండాలో పచార్లు చేస్తున్నారు శంకరంగారు. గేటు చప్పుడయింది. తలెత్తిచూస్తే ఎదురుకుండా కూతురు కల్యాణి సూట్‌కేసుతో నిల్చొనివుంది. సూట్‌కేసు నందుకొని లోపలికి తీసుకొస్తూ "రామ్మా రా! అతను రాలేదా?" అని అడిగారు. అప్పటికే వసుంధరా, నాగేశ్, సుజాతా ప్రవేశించారు. కల్యాణి "పిన్నీ! కంగ్రాచులేషన్స్" అంటుంటే వసుంధర కల్యాణిని అక్కున చేర్చుకొంది. లోపలకు తీసుకొచ్చింది. తిరిగి శంకరంగారు "అతను రాలేదా" అన్నారు. దాంతో కల్యాణి చ్రుమని లేచి "వాళ్ల సంగతి నన్నడగకండి. వాళ్లకీ నాకూ మరింక సంబంధం లేదు" అన్నది.

"అయ్యొయ్యొ! అవేం మాటలమ్మా" అంటూ వసుంధర లబలబలాడింది.

"మీరేం యిదవకండి. వాళ్లదేమో ఆర్షేయ పౌర్షేయ వంశముట. వాళ్లయింటావంటా లేవట యిలాటి అపభ్రంశాలు. అలా మామగారూ, అత్తగారూ అదే పనిగా సాధించసాగారు. ఇక ఆయన వుండనేవున్నారు, అదే పనిగా మిమ్మల్ని చులకన చేస్తూ ..."

సుజాత నాగేశ్ వంక చూసి నవ్వుకొంది.


"పైగా మామగారు మరీ యిదిగా తయారయ్యారు. వాళ్ల వంశ ప్రతిష్ఠ మంట కల్సిముట. పుట్టింట దిగవిడిచొస్తాను పెట్టె బేడా సర్దుకోమన్నారు. మీరేం దిగపెట్టక్కర్లేదు. నేనే వెళ్లిపోతున్నాను అని చక్కావచ్చేశాను. అంతే! మరింక వాళ్లవూసెత్తకండి" అని ఇంట్లోకి సరసరా వెళ్లిపోయింది.

అందరికి పిడుగు పడ్డట్టయింది. ★

జ్ఞాపకాల చెక్కు

చెల్లా చెదరయిన స్మృతుల
చెక్కు వేసుకొని
జీవితంలో బ్రతుకు క్షణాల
రాలిన కణాల
బేరీజు వేసుకుందామని
బ్రతుకుతెరువు బ్యాంకుకు
డ్రా చేద్దామని వెళ్లాను!
ఆత్మ క్లార్కు అన్నాడు
అనుభవ లెడ్జర్ కార్డులో
సానుభూతి బ్యాలెన్సు పన్నగిల్లిందని
లో చూపుతో కారణాలు వెతికాను
ఆత్మవంచన అని తెలుసుకున్నాను

— యస్. యస్. రెడ్డి


దుప్పట్లు • తువాళ్ళు • ఫర్నిషిం
బొంబే డయింగ్
ఈదేశంలోనూ, విదేశాల్లోనూ - అన్నిటికన్న మొదటి పేరు.

సీరియల్

రాగబంధాలు

వేమకోటి సీతారామశాస్త్రి

జరిగిన కథ-5 : ఆ ఆఫీస్‌లో కొత్తగా స్టెనో కమ్ క్లర్క్‌గా జాయిన్ అవుతుంది మిస్ నీరజ. మేనేజర్ శివకుమార్ ఆమెపై ఒక ప్రత్యేకమైన అభిమానాన్ని చూపిస్తుంటాడు. అక్కడే గుమాస్తాగిరి చేస్తున్న రాంబాబు దయనీయమైన పరిస్థితిని చూసిన నీరజ అతనికి ఆర్థిక సహాయం చేస్తుంది. ఓనాడు బస్సులో పరిచయమైన లలిత ఇంట్లో ఓ రూములో వుంటుంటుంది నీరజ. నీరజను ప్రేమిస్తున్నాననీ, ఆమె బాధ్యతలను తను స్వీకరిస్తాననీ, పెళ్లి చేసుకుందామనీ శివకుమార్ ఆమెను అడుగగా, నీరజ కొంత టైం కోరుతుంది. జీవితంలో చావుదెబ్బ తిన్న తన స్నేహితురాలు పద్మ గత చరిత్ర గురించి నీరజతో చెప్తుంటుంది లలిత. తన మేనేజర్ సతీష్ పుట్టిన రోజునాడు అతను కోరిన కోర్కె – అతనితో సినిమా ప్రోగ్రాం, ఆ తరవాత అతని ఇంట్లో భోజనం చేయటానికి అంగీకరించుతుంది పద్మ. సతీష్‌ను నమ్మి అతనికి తన సర్వస్వమూ అర్పించుకొంటుంది పద్మ. ఫలితంగా గర్భవతౌతుంది. ఆమెకు తెలియకుండా సతీష్ ఎబార్షన్ చేయిస్తాడు. తరువాత అతని నిజస్వరూపం తెలుసుకొని కుమిలిపోతుంది. సతీష్ ఆమెను ఉద్యోగంలోంచి తీసివేస్తాడు. ఇప్పుడు మరో ఉద్యోగం సంపాదించుకొని గత జీవితాన్ని మరిచిపోవటానికి ప్రయత్నిస్తుంటుంది పద్మ. అజ్ఞాతంగా 'బాబు' అన్న పేరుతో రచనలు చేస్తున్న రాంబాబు తన గత జీవిత చరిత్ర గురించి లలిత, నీరజలకు చెప్తుంటాడు.

(గత సంచిక తరువాయి)

"ఆంధ్రదేశంలో రచయితగాస్థిరపడి బ్రతుకుదామన్న ఆశకన్నా అడుక్కుతిని బ్రతుకుదామన్న ఆశ, ఆశయం చాలా గొప్పది. వాస్తవానికి రచయిత(త్రి)ల రచనల వల్లనే సంపాదకులు, యజమానులు పత్రికలు నడుపుతున్నారు. రచయిత్రుల సంగతి నాకు తెలియదుగానీ, రచయితలకు చాలామందికి మాత్రం గొప్పగా, వీలయినంత యెక్కువగా కొన్ని పత్రికలు మాత్రం అన్యాయం చేస్తున్నాయి. వాస్తవానికి నా నవల ఇటీవల వొక పత్రికలో ప్రచురింపబడింది. కొన్ని రోజులు ఏకాగ్రంగా రాసిన నవల అది. మాధ్యమిక కుటుంబ జీవితాల్ని, చిత్రించే నవల. ఆ నవలవల్ల బాగా సర్క్యులేషను పెరిగింది. ఆ పత్రిక యజమాని, సంపాదకుడు వొక్కరే. అతను పీడితజనులు, విప్లవం, అభివృద్ధి, దీనజనోద్ధరణ, సేవాశక్తి, శ్రామికవర్గంలో వీటి పురోగమనం కోసం, వీటికి ఆర్థిక సుస్థిరత కోసం, యెన్నో వ్యాసాలు రాస్తూ వుంటాడు. రేడియోలో ప్రసంగాలు చేస్తాడు. మంచి పత్రిక కదా అని నవల పంపిస్తే పాపం తీసుకున్నాడు. నవల అయిపోయిన తరువాత యెన్నో వుత్తరాలు రాసాను. ఒక్క కానీడబ్బు పంపించలేదు సరికదా 'మీ నవల వేసేటప్పుడు మీతో మేం ఎగ్రిమెంటు చేసుకోలేదు' అన్నాడు. అలాగ కాకుండా 'మేం యివ్వలేం. మాకు డబ్బు లేదు. మేం వల్లించే నీతులు, బోధించే బోధలు, పడే ఆరాటం యివన్నీ నిజం కావు. శ్రామికవర్గాన్ని, మేధావుల వర్గాన్ని, రచయితల కష్టాన్ని పీల్చి పిప్పిచేసుకుని, వాటి సమాధులమీద రమ్యహర్మ్య భవనాలు కట్టుకుని సినిమాలు వేస్తాం' అని రాసినా ఎంతో సంతోషించేవాడిని. అవతల రాసినందుకు కనీసం కాగితం ఖర్చు, సిరా ఖర్చుగూడా లేదు. ఏంచేస్తాం ఆ పెద్దమనిషిని" అన్నాడు ఆవేశంగా. రాంబాబులో ఎంతో బాధ కన్పించింది.

"మరి కోర్టుకు వెళ్లలేకపోయారా ?" అంది లలిత.

"వాడి నీతి, నిజాయితీ వాడికి వుండాలిగాని, కోర్టుకు వెళ్లినా వొకటే. గంగలోకి దూకినా వొకటే. గాడిదను పూజించినా వొక్కటే! వద్దికూటికి వూరగాయ దండుగంటారు. ఇలాంటిదాన్నే" అన్నాడు.

"అన్ని పత్రికలు యిలాగే చేస్తాయంటారా ?" అడిగింది బాధగా నీరజ. రచయితంటే ఎంతో పేరు, డబ్బు గడిస్తాడు అనుకుంది ఇంతవరకూ. అందులో 'బాబు' మంచి పేరున్న రచయిత కదా. ఎక్కడ చూచినా అతని నవలలు, కథలు విరివిగా పడుతూంటాయి కదా. చాలా డబ్బు వస్తుంటుంది. అయితే తల్లిదండ్రుల మందులకు ఖర్చవుతుందేమోనని అనుకుంది.

"కొన్ని పత్రికల ధోరణి విచిత్రంగా వుంటాయి. నా నవల వొకటీమధ్య వొక మాసపత్రికలో ప్రచురణ జరుగుతూనేవుంది. ఆ నవల వేసిన తరువాత పత్రిక సర్క్యులేషను ఐదు వేలకు పైగా పెరిగిందని ప్రశంసిస్తూ వుత్తరం రాసారు. నేను యెంతో సంతోషించాను. ఆ మాస పత్రిక ఖరీదు రెండు రూపాయలు. కొంతకాలం పోయిన తరువాత రాస్తే రెండొందలు పంపారు. మిగిలిన సగం అంటే రెండు వందలు నవల పూర్తయిన తర్వాత సంపిస్తామని వుత్తరం రాసారు. పోనీ యిది గుడ్డిలో మెల్ల అనుకున్నాను. పబ్లిషర్లు రచయితల్ని డైరక్టుగా పీల్చి పిప్పిచేసే జలగలు. ఒకటో, రెండో నిజాయితీ గల పబ్లిషరు సంస్థలు వున్నాయి. ఇలా వుంటాయి రచయితల అవస్థలు. అందువలన ఏ రాష్ట్రంలోనయినా రచయితగా బ్రతకడానికి అవకాశాలు వున్నాయిగాని, ఆంధ్రాలో మాత్రం లేవు. వున్నాయనుకుంటే మాత్రం అది ఎండమావి" అన్నాడు నిట్టూరుస్తూ.

"మరయితే యిలా ఎంతకాలం మీ పేరు ప్రఖ్యాతులు భయపడి వెలుగులోకి రాకుండా దాచుకోవాలనుకుంటున్నారు" అడిగింది నీరజ, కొంచెం కోపంగా.

"ఏమో ! దీని రాత యెంతవరకూ వుందో" అంటూ నుదురు చూపుడువేలుతో రాస్తూ అన్నాడు.

"మీరు కొంతకాలం ఆశావాదాన్ని సమర్థిస్తారు. కొంతకాలం ధర్మసిద్ధాంతం, నుదుటిమీద రాతల్ని బలపరుస్తారు. ఏదో వొక అభిప్రాయానికి కట్టుబడి వుండాలి కదా" అంది నీరజ.

"రచన, రచనలలోని పాత్రలకు సంబంధించినంతవరకూ మొదటిది. జీవితానికి సంబంధించినంతవరకూ రెండోది. మానసికంగా రోగగ్రస్తమయినపుడు మొదటిది నాకు ఔషధంలా పని చేస్తుంది" అన్నాడు. లలిత కర్థంకాలేదు.

"కేవలం ఒక వ్యక్తి నైజానికి జడిసి మీరిలా చీకట్లో కూర్చోటం బాగులేదు" అంది.

"జీవితంలో అతని పంజాదెబ్బ నేను తిన్నాను, వాళ్ల నాన్న పంజాదెబ్బ మా కుటుంబం చవిచూసింది. అది తోడేళ్ల సంతతి. దాన్ని తప్పించుకుని, నాకు నేను రక్షణ కల్పించుకుని తిరగటం, సమంజసం కాదని నేను అనుకుంటున్నాను" అన్నాడు.

"అదేమిటో వివరంగా చెప్పండి" అంది నీరజ ప్రాధేయపూర్వకంగా.

ఇద్దరకు అతని ఆంతరంగిక జీవనం వినాలన్న ఆశక్తి వుంది. ఒక రచయిత తన జీవితం గురించి ఎలా చెబుతాడో అందులో అన్న ఆతృత లలితకు మనస్సులో నాటుకుపోయింది. రాంబాబు చెప్పటం ప్రారంభించాడు.

జీవితం పరమ పద సోపానం కన్నా ప్రమాదకరమయినది. వొకసారి క్రిందకు దిగిపోయామా, వొకసారి చావుదెబ్బ తిన్నారూ అంటే మరి జీవితంలో కోలుకోలేరు. అలాంటివాళ్లలో, దశరథరామయ్యగారు వొకరు. ఆయనకు తగిన సహధర్మచారిణి ఆమె. ఇద్దరే బిడ్డలు. ఈ పిల్లలు భద్రాద్రి రాముని దయవల్ల పుట్టారు. అందువల్లనే కొడుకుకు రాంబాబని, ఆడపిల్లకు రామచంద్రిక అని పేరు పెట్టుకున్నారు. దశరథరామయ్యగారు మద్రాసులో రమణయ్యగారి కంపెనీలో జనరల్ మేనేజర్‌గా పనిచేస్తూ వ్యాపారాన్ని యెంతో అభివృద్ధి చేసారు. స్వశక్తితో మీదకు వచ్చిన వ్యక్తి, దశరథరామయ్య. పనివాళ్ల యందు, బీదా, బిక్కియందు, విద్యాసంస్థల యందు చాలా వుదారంగా వుండేవారు. ఉన్నవో నలుగురయినా, నిరాడంబరంగా అద్దె యింట్లోనే వుంటూ చక్కగా బ్రతికేవారు. బాబాలన్నా, మత స్వాములవారన్నా ఎంతో గౌరవం, భక్తిశ్రద్ధలు. యెప్పుడు చూసినా వారింట్లో వొకరో, యిద్దరో అతిథులు వుండేవారు.

రమణయ్యగారి వ్యాపారంతో సంబంధమున్న వారందరూ ఆయన్ని గౌరవించేవారు. దశరథ రామయ్యగారు త్రాగటం యెరగరు. బిజినెస్ మీటింగ్సులోను కంపెనీ డిన్నర్లలోనూ, కూర్చో వలసి వచ్చినా అతను మాత్రం సాఫ్ట్ డ్రింక్సు మాత్రం తీసుకునేవారు. రమణయ్య చాలాసార్లు బలవంతపెట్టాడు. ఇద్దరూ చాలా చనువుగా మాట్లాడుకునేవారు. యజమాని, పనివాళ్లు అన్న భేదం వారి యిరువురిలో కన్పించేది కాదు. అపుడు ఆయన మృదువుగా నిరాకరించేవారు.

రమణయ్యకు వొక కొడుకు. అతని పేరు శివకుమార్. రాంబాబు, రామచంద్రిక, శివకుమార్ ముగ్గురూ కలిసి కంపెనీ కార్లోనే బళ్లోకి వెళ్లేవారు. ప్రతీ క్లాసులోనూ రాంబాబు ఫస్టు వచ్చేవాడు. యెన్నో ప్రైజులు, ప్రసంశలు వచ్చేవి. అవన్నీ శివకుమార్ భరించలేకపోయేవాడు. అతని మనస్సు ఈర్ష్యతో రాంబాబుమీద భగభగ మండేది.

కాలం యెవరి కోసం ఆగుతుంది? వ్యక్తురాలయిన రామచంద్రికను చదువు మాన్పించి సంగీతం, నృత్యం నేర్పించటం మొదలుపెట్టారు. రాంబాబు చురుకుదనం, తెలివితేటలు, చదువు బిజినెస్ సర్కిల్స్‌లో ప్రసంశనందుకున్నాయి: దశరథరామయ్యను యెంతోమంది పెద్ద పెద్ద బిజినెస్ మాగ్నెట్సు అభినందించేవారు. ఇవన్నీ విని రమణయ్య ఈర్ష్యతో మండిపోతుండేవాడు. అయినా అతకని చిరునవ్వు ముఖాన తగిలించుకుని మాత్రం సభ్యతగా తిరగడానికి ప్రయత్నించేవాడు. తన తర్వాత తనంతవాడు కొడుకు రమణయ్య కంపెనీకి అభివృద్ధి తేవాలన్న తలంపుతో, రాంబాబును బి. కాం. చదివించటం ప్రారంభించారు, దశరథరామయ్యగారు. మార్కులు చాలక పోయినా దశరథరామయ్యగారి పలుకుబడితో శివకుమార్‌ను గూడా రమణయ్య బి. కాం.లో ఎడ్మిట్ చేయించాడు. మొదటి నుండీ రాంబాబు, శివకుమార్ రహదార్లు వేరు. శివకుమార్ మార్గం వేరయిపోయింది. చేతినిండా పుష్కలంగా డబ్బు, కారు. జులాయి స్నేహితులు తేనెటీగల్లా తయారయిపోతారు. బెల్లం దగ్గర గండుచీమల్లా, తేనెటీగల్లా మూగిపోతారు. కాలేజీ జీవితం, కలర్‌ఫుల్ జీవితం, ఖరీదైన జీవితం అంటూ పాటలు పాడుకుంటూ, డబ్బు మంచినీళ్లలా ఖర్చు పెట్టేంచేవారు. ఖరీదైన అలవాట్లు గూడా మప్పేశారు. ఇవన్నిటినీ భరించలేని రాంబాబు, తను సిటీబస్సుమీద వేరే వచ్చేవాడు. "వాడికి పుస్తకాలు తప్పించి జీవితం అనుభవించటం తెలియదు. వట్టి రోగ్" అనేవాడు శివకుమార్. స్నేహితులందరూ పకాలున నవ్వేవారు. అలా నవ్వి తందానతాన అని వంతపాట పాడకపోతే కాసులు రాలేవి కావు శివకుమార్ దగ్గర్నుండీ.

ఆ సంవత్సరం కాలేజీ ఎన్నికలు వచ్చాయి. కాలేజీ ఎన్నికలు ఎమ్. ఎల్. ఎ. ఎన్నికల కన్నా చాలా ఘనంగా జరుగుతాయి. అసలే రాజకీయాల మత్తుమందు పాళ్ళు, కాలేజీ స్టూడెంట్సు అయిన తరువాత యెక్కువగా వాళ్ల మెదడుల్లోకి విపరీతంగా యెక్కుతుందేమో మరి. అసలు అక్కడ నుండే చాలామంది స్టూడెంట్లు మానసికంగా చాలా దిగజారిపోతారేమోనన్న సందేహం కల్గుతుంది. యెలాగంటే అక్కడ వాళ్ల మేధస్సులో రాజకీయాలకు ముందుగానే కులవ్యవస్థలు, వర్గవ్యవస్థలు, వర్ణవ్యవస్థలు, ఆర్థికవ్యవస్థలు ఇవన్నీ విచిత్రమైన అర్థాలతో చిత్రంగా ప్రవేశిస్తాయి. అసలు యేం చదవాలో అది చదవటం మర్చిపోతారు. ఉడుకు రక్తం, బాధ్యతలు తెలియని జీవితం, సహనం, ఆలోచన అంటే ఏమిటో తెలియని మానసిక స్థితి, ఇవన్నీ విద్యార్థిని ఉక్కిరి బిక్కిరి చేస్తాయి.

కాలేజీలో నాలుగైదు వర్గాలు తయారయినాయి. అన్నీ వర్గాలు కలిసిపోయి రెండు వర్గాలుగా తయారయిపోయాయి. వొక వర్గం, విద్యార్థుల సమస్యల్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకుని యేదో మంచి చేద్దాం అని ఆలోచన కలిగింది.

రెండోది పదవిని అలంకరించి, ఆర్భాటం చేసి, దీన్ని ప్రాతిపదికగా తీసుకుని, పట్టణంలో ఎమ్. ఎల్ ఎ.గా నిలబడి, రాష్ట్ర మంత్రివర్గంలో జొరపడి, తర్వాత కేంద్ర మంత్రి వర్గంలో స్థానం సంపాదించి, వీలయితే ప్రధాన మంత్రిగా గానీ, దేశాధ్యక్షుడిగా గాని మారిపోదామన్న ఆలోచన కలిగింది. మొదటి దానికి నాయకుడెవరా? అని తెలివైన వాళ్లంతా కూర్చుని ఆలోచించారు. చివరకు రాంబాబును నిర్ణయించారు. రాంబాబు నిరాకరించాడు. తన చదువు పాడయిపోతుందన్నాడు. నాన్నగారి పెర్మిషన్ వుండాలన్నాడు. తన కిష్టం లేదన్నాడు. ఎన్ని చెప్పినా ససేమిరా వినలేదు. పైగా కాలేజీలో కొంతమంది లెక్చరర్లు, ప్రొఫెసర్లు గూడా అతన్ని పరోక్షంగా వుండమని కోరారు. స్టూడెంట్సు కొందరు వెళ్లి దశరథరామయ్యగారి పెర్మిషను తీసుకున్నారు.


"నా కిష్టం లేదు నాన్నగారు" అన్నాడు రాంబాబు ఇంటిదగ్గర.

"అలాగనకు బాబూ! నాకు నువ్వు నిలబడటం ఇష్టంలేదు. వాళ్లంతా కోరారు. నిన్న సాయంకాలం ప్రిన్సిపాలు గూడా, ఫోన్‌లో మాట్లాడుతూ పరోక్షంగా ఈ విషయంలో నిన్ను వొప్పించమన్నట్టుగా చెప్పారు. నాకు వొకందుకు నచ్చింది. అసలు నీకు పరిపాలనా వ్యవస్థ అంటే యేమిటో తెలుస్తుంది నీకు అడ్మినిస్ట్రేటివ్ కెపాసిటీ ఎలా వుందో తెలుస్తుంది" అని నెమ్మదిగా నచ్చచెప్పాడు రాంబాబుకు, దశరథరామయ్యగారు.

ఇంక రెండోవర్గం, ఆలోచించారు. ఎవరు యెక్కువ డబ్బు ఖర్చుపెట్టగలరా! ఎవరు ఎన్ని కార్లు తేగలరా? ఎవరు యెక్కువ ధనవంతులా అని తర్జన భర్జనలు చేసారు. చివరకు కాలేజీ అధ్యక్ష పదవి







Mudra/RTI/ 219 Tel.

ఆంధ్రసచిత్రవారపత్రిక

రచయితలకు గమనికలు

★ ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కథలూ యితర రచనలు పంప దలచుకున్నవారు సంపాదకుడు. ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీ నగరం, విజయవాడ—520 003 అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవరుమీద శీర్షిక పేరు పేర్కొ వడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ చిరునామా రచన చివరకూడా స్పష్టంగా వ్రాయాలి- హామీ పత్రం జత చెయ్యాలి.

★ గేయాలు తిప్పి పంపబడవు. వీటి పరిశీలనకు కూడా సుమారు ఏడు నుంచి ఎనిమిది వారాల గడువు అవసరం.

★ కథలుగాని, యితర రచనలుగాని త్రిప్పి పంపబడాలని కోరుకునే వారు— వారి స్వంత చిరునామా గల తగినన్ని తపాలాబిళ్ల లంటిం చిన కవరు పెట్టడం అవసరం.

★ రచనల గురించి పంపిన వెంటనే గాక ఎనిమిది వారాల తరువాత మాత్రమే వాటిపై నిర్ణయం కోసం ఎదురుచూడడం మంచిది. రచనల గురించి ఉత్తర ప్రత్యుత్త రాలకి తావులేదు కానీ—తప్పనిసరి పరిస్థితులలో వాటిపై వ్రాయ వలసివస్తే రచయితలు— రచన పేరు— అది పంపిన తేదీ, చిన రంగా వ్రాయందే, వాటి గురించి పరిశీలించడం కష్టం.

★ మా కార్యాలయానికి రచనలు తెచ్చి ఇచ్చేవారు కూడా పై నిబంధనలన్నీ పాటించాలి. వారికి కూడా స్వంత చిరునామా గల తగినన్ని తపాలా బిళ్ల లంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది.

★ కార్టూన్లు పంపేవారు కూడా 8 వారాలలోగా మా మీద ఉత్తరాల దాడి చెయ్యకూడదు... ప్రతి కార్టూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి

★ ప్రత్యేక సందర్భాలుగా వేసిన కార్టూన్ల కవర్స్ పై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది.

★ కార్టూన్ల ఎంపిక తరువాత వాటి ప్రచురణ వీలు వెంబడి జరుగు తుంది.

★ రచయితలకు కార్టూనిస్టులకు ఒక్క ఉత్తరాలు, ప్రశ్నావళి, డాక్టర్ సలహాల శీర్షికలో 'పద్మ' వారికి తప్ప తతిమ్మా అందరికీ; అని పద్మ "ప్రతు"లను— కాల క్రమంలో వాటి పారితోషికాలను పంపుతాము. కానీ టపాలో పోయే ప్రమాదం వుంటుందే తప్ప పంపకపోవడం జరుగదు. సం.

అనే కిరీటాన్ని శివకుమార్‌కు సంపాదించి కట్ట బెడదామని, క్వీన్ ఆఫ్ క్వీన్సు విస్కీ త్రాగుతూ కంకణం కట్టుకున్నారు. రమణయ్య గూడా కొడుకు అభివృద్ధిలోకి రావాలని, చదువెలాగూ సమంగా అబ్బటంలేదు. కనీసం కాలేజీలో పదవి వుంటే యెందుకయినా పనికి వస్తుందన్న ముందు చూపుతో కొడుకుని ప్రోత్సహించాడు.

"అదిగాదు నాన్నగారూ! మరి రాంబాబు గూడా పోటీ చేస్తున్నాడు. అతను విత్‌డ్రా అయిపోతే నేను గెలిచినట్లు డిక్లేరు చేస్తారు. మనకీ డబ్బు దండుగ వుండదు. శ్రమ వుండదు. గెలుస్తామా గెలవమా అన్న సందేహం గూడా వుండదు" అన్నాడు శివకుమార్.

చుట్టూవున్న మిత్రుల ముఖాలు దిగాలు పడిపోయినాయి. ఎన్నికలు అంటూ వుంటేనే కోలాహలంగా వుంటుంది. కాలక్షేపం అవుతుంది. కాలేజీలో వుండే అందమైన అమ్మాయిలందరితో పరిచయం అవుతుంది. కార్లలో విహారం, త్రాగటం తినడం, ఇంకా కాల్ గరల్సు జీవితం అనుభవించటం ఇవన్నీ అభ్యర్థి ఖర్చుతోనే జరుగుతాయి. అయితే రమణయ్యకి కొడుకు సలహా నచ్చింది. వెంటనే ఫోన్ చేసాడు కంపెనీకి.

"దశరథరామయ్య వున్నాడా?" రమణయ్య గొంతుక. ఇద్దరూ ఏకవచన ప్రయోగమే చేసు కుంటారు. అంతగా ముడిపడింది వారి స్నేహం వ్యాపారంతోబాటు.

"ఉన్నారు సార్. కనక్షన్ యిస్తున్నాను. మాట్లాడండిసార్" అన్నాడు సెక్రటరీ! కనక్ట్ చేసిన శబ్దం, ఫోన్ యెత్తిన శబ్దం వినిపించింది రమణయ్యకు.

"ఏం రమణయ్యా? ..." దశరథరామయ్య ఆశ్చర్యంగా. యెంతో పీకలమీద పనులు అంటే యిన్‌కమ్ టాక్సు గొడవలు, యిలాంటివి వుంటేనే గానీ సామాన్యంగా ఫోన్‌లో యిలాంటి సమయంలో పిలవడు. అదీగాక అలాంటి వ్యవహారాలన్నీ నెలరోజుల క్రితమే సర్దుకున్నారు.

"నీతో మాట్లాడాలి రమ్మంటావా?"

"అంత అర్జంటు విషయమా?"

"అంత అర్జంటు విషయం కాదనుకో" నసిగాడు రమణయ్య.

శివకుమార్‌కు కోపం వచ్చింది. ఫోన్‌లోనే చెప్పమన్నట్టుగా సంజ్ఞ చేసాడు.

"చెప్పవోయ్, అసలు విషయం. నా దగ్గర యేమిటి నీ సంశయం" అన్నారు దశరథరామయ్య గారు జోక్ చేస్తున్నట్లుగా.

"అదే మా అబ్బాయి విషయం ..." రమణయ్యకు భయంవేసింది. తను దశరథరామయ్యకు యజమాని అయినా, అదీ దశరథరామయ్యగారంటే యెంతో గౌరవం. అభిమానం. అందువల్లే రమణయ్యకు కొంచెం సంకోచమే యే విషయం నిర్మొహమాటంగా మాట్లాడాలన్నా.

"ఏమిటీ అబ్బాయి విషయం ... కొంపదీసి మా అమ్మాయిని ఇచ్చి పెండ్లి చేయమంటావా?"

ంచి మూడ్‌లో వున్నట్లుగా పసిగట్టాడు మణయ్య.

"అదిగాదయ్యా! మా శివుడు ప్రెసిడెంటుగా లేజీ యూనియన్ ఎలక్షన్లుకు పోటీ చేస్తున్నాడు. న రాంబాబు గూడా పోటీ చేస్తున్నాడని తెల్సింది. స్త రాంబాబుతో చెప్పి ..."

"వాడ్ని విత్‌డ్రా చేసుకోమని చెప్పమంటావ్ ంతేనా."

"అవునయ్యా!" అన్నాడు ఆశతో.

"నిజమేననుకో. కానీ పరిస్థితి చాలా దూరం ళ్లిపోయిందే. నేను మాటిచ్చేశాను" రమణయ్య న్‌లో మరి మాట్లాడలేకపోయినాడు. శివకుమార్ న్ దగ్గరగా చెవిపెట్టి విందామని తాపత్రయం. నీ విన్పించి చావటంలేదు.

"నీకు చాలాసార్లు చెప్పాను రమణయ్యా! న్నప్పట్నించి వాళ్లిద్దరూ యెన్నోసార్లు తన్ను న్నారు. మళ్లా ఆ క్షణంలో కలిసిపోయేవారు. ల్లల తగవుల్లోకి మన పెద్దవాళ్లం వెళ్ల కూడదని ... ఏం మాట్లాడవ్ జ్ఞాపకం వుందా?"

"ఉందయ్యా" అన్నాడు నీరసంగా.

"వాళ్లిద్దరూ బలాబలాలు చూసుకోనీ. ఎవరు గెలిచినా, ఆ గెలుపు మనిద్దరిదీ. నా కొడుకు గెలిచినా నాకు సంతోషమే. నీ కొడుకు గెలిచినా నాకు ఆనందమే. యేం వొప్పుకుంటావా?"

"అవునయ్యా" అన్నాడేగాని రమణయ్యకు మానసిక తృప్తి కలుగలేదు. స్వంతం స్వంతమే కదా!

"ఇదిగో ఇందులో యింకో చిదంబర రహస్యం చెబుతాను. ఈ ఎలక్షన్సు అన్న పేరులో కొంత మందికి నీవు అన్నదానం చేసినవాడవు అవుతావు. నా దగ్గరేం డబ్బు లేదన్న సంగతి నీకు తెలుసుగా. డబ్బులేని అభ్యర్థుల జయం యెలావుంటుందో ఈ రోజుల్లో తెలుసుగా. ఇంకేం ఆలోచించకు. ఇద్దరూ రంగంలోకి దిగనీ, నేను గోడవున్సు చెక్ చేద్దామని బయల్దేరుతున్నాను. నువ్వు అక్కడికి డైరెక్టుగా రా ... ఒ.కే." అంటూనే ఫోన్ పెట్టేసారు. రమణయ్య నిట్టూర్చారు.

"వొప్పుకోలేదురా! ఎవరు గెలిచినా వొకటే నన్నాడు తనకి" అన్నాడు రమణయ్య నీరసంగా. చుట్టూవున్న విద్యార్థుల బృందంలో వొక్కొక్కడి ముఖంలో వెయ్యి కాండిల్సు బల్బు వెలిగింది. చేసేది లేక రంగంలోకి దిగటమే జరిగింది. ఈ దిగిన తరువాత సామ దాన భేద దండోపాయాలు అన్నీ ప్రయోగించాడు శివకుమార్. అవన్నీ రాంబాబుమీద పనిచేయలేదు. శివకుమార్ డబ్బు మంచినీళ్లలా ఖర్చుపెట్టాడు. అతని ఆర్భాటం, ఖర్చు చూసి శివకుమార్ చాలా పెద్ద మెజారిటీతో గెలుస్తాడని వూహించారు. రాంబాబు వారులో అందరిళ్లకు వెళ్లి తనకి వీలుంటే వోటు వెయ్యమని అర్థిస్తున్నానని వినయంగా చెప్పాడు. ఎంతో తక్కువ ఖర్చు పెట్టాడు. అతని స్నేహితులందరూ స్వార్థ రహితంగా, హృదయపూర్వకంగా యెంతో సహాయం చేసారు.


ఎన్నికల ఫలితాలు తెలిసాయి. అవి అందర్నీ, కాలేజీ స్టాఫ్‌ను గూడా ఆశ్చర్య పరిచాయి. రాంబాబు చాలా పెద్ద మెజారిటీతో గెలిచాడు. శివకుమార్‌కు తల తిరిగిపోయింది. మిత్ర బృందం లోప ముడిచి, ప్లేటు ఫిరాయించి రాంబాబును అభినందించింది. ఒంటరివాడయిన శివకుమార్‌కి పిచ్చి యెక్కింది. ఆవేశంతో జుత్తు పీక్కున్నాడు. ముఖం వివర్ణమయిపోయింది. ఓడిపోయానన్న ఉక్రోషంతో కరచాలనం చెయ్యడానికి వచ్చిన రాంబును యేదో అన్నాడు. ఇది విని మిత్ర బృందం సహించలేకపోయింది. మాటా మాట పెరిగింది. ఎవరో వొకటి శివకుమార్ వీపుమీద అంటించారు. అదే అదను అనుకొని కొంతమంది పాతకోపాలు మనసులో వుంచుకుని బాదారు. చొక్కా చిరిగింది. ముఖం చిట్లింది. రాంబాబు వాదించినా, మిత్రులతని మాట లక్ష్యపెట్టక అతనికి గుణపాఠం నేర్పారు.

ఆ రోజు సాయంకాలం రమణయ్య కొడుకు పరిస్థితిని గురించి దశరథరామయ్యకు కంపెనీలో వుంటే ఫోన్ చేసాడు, కోపంగ.

"నేను నమ్మను. శివుడ్ని మా వాడు కొట్టాడంటే. అయినా కనుక్కుంటాను. ఒకవేళ అదే నిజమయితే క్షమాపణ చెప్పిస్తాను, సరేనా. వాడికి గాయాలు, గట్రా తగిలితే డాక్టర్ని పిలిపించు. అశ్రద్ధ చేయకు వాడి ఆరోగ్య విషయంలో" అంటూ సగంలోనే, ఇంకా మాట్లాడాలనుకున్న రమణయ్య సంభాషణను కట్‌చేసి ఫోన్ హుక్‌మీద పెట్టేశాడు.

మర్నాడు రాంబాబు రమణయ్యగారింటికి వెళ్లాడు. శివకుమార్ జ్వరంతో మూలుగుతున్నాడు. రమణయ్య, రాంబాబు గెలిచినందుకు అభినందనలు తెలుపకపోగా కఠినంగా మాట్లాడాడు. రాంబాబు పరిస్థితినంతా వివరించబోతే వినలేదు. ఇంక ఏం చెప్పినా లాభంలేదని, శివకుమార్‌ని కాస్త పరామర్శించి ఇంటికి వచ్చేశాడు.

ఆ సంఘటన దూదిలో నిప్పురవ్వ అయింది. అది జీవితాల్ని కాల్చేసింది. రమణయ్య కోపంతో వాళ్ల కుటుంబాన్ని సర్వనాశనం చేసాడు. నమ్ముకున్న వారికి స్వామిద్రోహం చేసాడు. దశరథరామయ్యగారు కర్మ సిద్ధాంతాన్ని నమ్ముకున్న వ్యక్తి. ఏ బాబాలు,



విజయవాడ ఎగ్జిబిషన్‌లో తెలుగు టాకీ స్వర్ణోత్సవాలలో అల్లు రామలింగయ్యను సత్కరించారు. కె. భగత్‌సింగ్ పూలమాల వేస్తున్న దృశ్యం

ఏ మతగురువుల ఆశీర్వచనాలు వారిని రక్షించలేకపోయాయి. మంచి వుద్యోగం పోయింది. బంగారు బొమ్మ రామచంద్రికకు మంచి పెండ్లి సంబంధం కుదిరిస్తే, నాళ్ల దశరథరామయ్యగారి వుద్యోగం పోయిందన్న సంగతి విని అనుకున్నంత కట్నం తేలేదు అని వూహించి, సాంప్రదాయం మంచిది గాదన్న సాకుతో నిరాకరించారు. రాంబాబు కాలేజీకి కాలినడకన వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వాళ్ల జీవితం ఎంత పతనమయిందో, రమణయ్యగారి వ్యాపారం అంత అభివృద్ధిలోకి వచ్చింది.

అదృష్టం గుడ్డిది. దానికి స్పర్శ జ్ఞానం తప్పించి విచక్షణా జ్ఞానం లేదు. అది ఎవరి మెడలో యెప్పుడు పూలమాల వేస్తుందో మళ్లా ఆ మాల యెప్పుడు తీసేసుకుంటుందో యెవ్వరికి తెలియదు. అయితే మానవుడిలో అహంకారం మాత్రం, అంతా మేమే చేస్తున్నాం. ఇదంతా మా స్వయంకృషేనన్న అహంకారంతో మాత్రం మునుగడ సాగిస్తారు. కాలేజీ ప్రెసిడెంటుగా రాంబాబు చేసింది తక్కువయినా, తన జీవితానికి మాత్రం ప్రెసిడెంటు పదవి గొప్ప బహుమానం యిచ్చింది.

జీవితాన్ని ఛాలెంజీ చేసి తిరిగిన దశరథరామయ్యగారు యెన్నోసార్లు గెలిచి, అభివృద్ధి సాధించి చివరకు ద్రోహంతో వోడింపబడ్డారు. గోరుచుట్టుమీద రోకలి పోటులా, రామచంద్రిక సెరిబ్రల్ థాంబోసిస్ వచ్చి, కొన్ని గంటల సమయంలో, సరియైన వైద్యం అందలేక, హటాత్తుగా కన్నుమూసింది. ఆమె నిష్క్రమణతో ఆ యింటి లక్ష్మి అంతరించిపోయింది. నిరాశ్రయుడైన దశరథరామయ్యగారిని యెవ్వరూ ఆదుకోలేదు సరికదా, ఎంతో ఆయన దగ్గర వ్యాపార విషయాల్లో సహాయం పొందిన ఇతర వ్యక్తులు, స్నేహితులు కనుచూపుమేర దూరంలో లేకుండా తప్పించుకున్నారు. దశరథరామయ్యగారు చెప్పులులేని కాళ్లతో, స్నేహితుల సహాయం కోసం అర్థించడానికి వెళ్లితే యింట్లో వుండి లేడని భార్యలచేత, పిల్లలచేత చెప్పించేవారు. దశరథరామయ్యగారి బ్రతుకు దుర్భరమైపోయింది. చచ్చిపోయిన కూతురు కోసం భార్య అహర్నిసాదులు యేడ్చి కళ్లకు తెచ్చుకుంది. ఉన్నది కాస్త కరిగబెట్టుకుని తిన్నారు. అదయినా యెంతకాలం వస్తుంది. ఇంతలో ఆశాకిరణంలా రాంబాబు బి. కామ్. యూనివర్సిటీలో ఫస్ట్‌లో ప్యాసయి గోల్డు మెడలు సంపాదించుకున్నాడు. ప్రొఫెసర్లు, ప్రిన్సిపాలు, అందరూ ఇంకా చదవమన్నారు. శివకుమార్ మేలయిపోయాడు.

ఎలా ఆ కుటుంబం, కష్టాల నిప్పులకణికల మధ్యలోకి విధిచేత నెట్టబడ్డాది. దశరథరామయ్యగార్కి కొంచెం మైల్డ్‌గా పెరాలిసిస్ గూడా వచ్చింది. అయితే భగవంతుని దయవల్ల తగ్గిపోయింది. వేదనతో వేగిపోతున్న దశరథరామయ్యగారు పూలమ్మిన చోటనే కట్టెలమ్ముకోలేకపోయారు. ఆయన సహాయం పొందిన మిత్రులొకరు అమృతమూర్తి ఇంటికివచ్చి, కొంత ధనసహాయం చేసి, ఇంకొక పట్నంలో వున్న కంపెనీలో రాంబాబును వేసుకొనమని రికమెండేషన్ లెటర్ ఇస్తే దివ్యంగా బ్రతికి వున్న వూరును వదలి ఆ కుటుంబం కడుపుచేత బట్టుకుని



రాగబంధితులు

ఆయన ఇప్పించిన వుద్యోగంలో జాయినయాడు, రాంబాబు. ఆ పట్నంలో వొక మారుమూల, అంతగా సౌకర్యంలేని యింట్లో నివసిస్తూ బ్రతుకును జీవింపజేసికొంటున్నాడు. అసలు రాంబాబుకు జీవితంమీద ఎన్నో రంగుల స్వప్నాలు వుండేవి. చార్టెడ్ ఎకౌంటెన్సీ చదువుదామని, ఎన్నో మంచి కార్యాలు, తండ్రికన్నా యెక్కువ చేద్దామని వుండేది. కానీ యేవీ చెయ్యవద్దని విధి శాసించింది. జీవితం సున్నం గానుగలా ఈడ్చమని శపించింది. ఉన్న ధైర్యం జీవితంలో నశించింది. ఊహించని మార్పుల మధ్య మానవతా దృక్పథం నశించిన మోసపు రథచక్రాల క్రిందబడి నలిగిపోయిన కన్న తల్లిదండ్రులకు యే కష్టం కలుగకుండా వుండాలని, కనీసం ఆ అదృష్టాన్నయినా తీసెయ్యవద్దని రోజూ రాంబాబు వుదయం లేచి, దేవుడనేవాడు వున్నా లేకపోయినా, ప్రార్థన మాత్రం చేస్తుండేవాడు. గోరుచుట్టుమీద రోకలి పోటులా రాంబాబు జాయినయిన సంవత్సరంకే శివకుమార్ ఆ కంపెనీకి మేనేజరుగా వచ్చాడు. అతను వచ్చిన దగ్గర్నుండీ ఆడవాళ్లతో వాళ్ల ఆశల జీవితాలతో చెలగాటం ఆడి తీపి కబుర్లు చెప్పి సర్వనాశనం చేస్తున్నాడు. అతనికీ, అతని తండ్రి రమణయ్యకూ షేర్లు వున్నాయి ఆ కంపెనీలో.

పూర్వం పగ అతనిలో చావలేదు. నేరం చేయని శిక్షను యేదో రూపంలో ప్రతిరోజూ రాంబాబుమీద రుద్దటం ప్రారంభించాడు. అంతేకాక యెలాగయినా అతను అసమర్థుడని నిరూపించి వుద్యోగం పీకేసి కసి తీర్చుకుందామని ఎన్నోవుచ్చులు, వలలు పన్నుతున్నాడు. భగవంతుడి దయవల్ల అతనీ కష్టాలన్నీ దాటుకు వస్తున్నాడు. కానీ ఎంతకాలం అతను అవన్నీ దాటగలడో, యెంతకాలం యెదుర్కోగలడో! అతనికి భయం వేస్తున్నది. అతని శరీరంలో ఉత్సాహం నీరుగారిపోతోంది. ఉన్నా లేకపోయినా, తిన్నా తినకపోయినా మానసిక సంక్షోభం మనిషి పాలిట కుష్టువ్యాధి కన్న భయంకరమైనది. అది శరీరాన్ని కొరుక్కుతింటే, ఇది అమృత హృదయాన్ని కొరుక్కుతింటుంది. సర్వశక్తుల్నీ సర్వనాశనం చేస్తుంది. అయితే అతనికి యెదురు తిరగకపోవటం మాత్రం రాంబాబు పిరికితనం కాదు. సర్దుకుపోతున్నాడు. పరిస్థితుల ప్రభావానికి తలవొగ్గి తనకీ, తన కుటుంబానికీ, చిన్న రక్షణ కల్పించుకుంటున్నాడు. అర్హతల్నిబట్టి అవకాశాలు, ఉద్యోగాలు దొరకని ఈ రోజుల్లో, అంతకన్నా అతనేం చేయగలడు. అతను పిరికివాడు మాత్రంకాదు.

* * *

"మీరు చెప్పండి. అతడు పిరికివాడా ?" అన్నాడు ఆవేశంగా.

అతని కరుణామయ గాథలో లీనమయిన వాళ్లిద్దరికీ, అతని మూర్తి అస్తవ్యస్తంగా కన్పించింది. వాళ్ల కన్నీటితెర కరిగిపోయింది. ఇంత దారుణమైన దెబ్బలుతిన్న మరే వ్యక్తి అయినా, ఈపాటికి హత్య చేయటమో, ఆత్మహత్య చేసుకోవటమో చేసివుండేవాడు. ఇలాంటి భావాలే కలిగాయి, లలితకు.

"శివకుమార్‌కు రాంబాబుమీద ఇంత పగ వున్నదన్నమాట! అవును. ఈ పగకు కారణం ఇప్పుడు తెలిసింది" అనుకుంది నీరజ.

"మీరు పిరికివారు మాత్రంకాదు" అందినీరజ.

"నేను సాధారణంగా అంతరంగిక జీవితం యెవ్వరికీ చెప్పను. మీరిద్దరూ ఆప్తులు ఆత్మీయులులాగ అనిపించారు కాబట్టి, మీరే మొదటి శ్రోతలు, చివరి శ్రోతలు" అన్నాడు రాంబాబు నవ్వుతూ, ఆ గంభీర వాతావరణాన్ని నెమ్మదిగా తేలిక చేద్దామని. అంతలోనే దేముడిలా వచ్చాడు దేవుడూ.

"బాబూ! బియ్యం తెచ్చానండీ" అని కేకేసాడు దేవుడు గదిలోకి వచ్చి.

"జస్టే మినిట్. ఉండండి. దేవుడ్ని పంపించి వస్తాను."

"దేవుడా! వీడెవడు" అంది లలిత అతనివేపు ఆశ్చర్యంగా చూస్తూ.

"దేవుడా! వాడు మా పాలిట దేవుడు. దేవుడు లేని దేవుడు. వాడొక దిక్కులేని దేవుడు" అన్నాడు గుమ్మం దాటి వెనక్కు తిరిగి.

"రామకృష్ణగారి 'మేక' పద్యంలా వుంది మీ దేవుడి పరిచయం." అని నవ్వింది లలిత. మరొక ఐదు నిమిషాల్లో, మూడుగ్లాసులతో తిరిగివచ్చాడు రాంబాబు.

"వేడి కథతో వాడిపోయి నీరసంగా వున్నారు. చల్లబడటంకోసం ఈ నిమ్మరసం" అన్నాడు. నీరజ మనస్సు యెక్కడో ఆలోచిస్తోంది.

"ఏమిటాలోచిస్తున్నారు ?" అడిగాడు మృదువుగా, నిమ్మరసం యిస్తూ.

"నేనేమి ఆలోచించటంలేదు." సర్దుకుని గ్లాసు తీసుకుంది. నీరజ పరధ్యాన్నం లలిత కనిపెట్టింది. నుర్లాకాస్సేపాగి "అసలు ఈ మేనేజర్ని యిక్కడనుండి మార్పించలేరా ?" అడిగింది.

"ఎలాగ. అతను షేర్‌హోల్డరు. మేనేజిమెంటుకు అతనిమీద నమ్మకం వుంది. మేమంతా కష్టపడి పనిచేసి, వ్యాపారం అభివృద్ధి చేస్తే అతనికి పేరు వచ్చింది. అతను ఏం నేరం చేసినా కన్పించకుండా చేస్తాడు. గాయం చేసినా అక్కడ రక్తబొట్టు కన్పించదు. నా వొక్కడికే హాని, అపకారం చేసినా, అవమానించినా అట్టే బాధపడటంలేదు. ఆఫీసులో


ఆరోగ్యం, మజా, జోరూ తోడు జోడుగా
SPECIAL REFILL PACK
Save Re.1/-
Cadbury's
Bournvita
The tastier food drink
500 g net
Cadbury's
Bournvita
The tastier food drink
500 g net
OBM 6617 TL
మీ కుటుంబానికి రుచికరమైన బోర్న్‌విటా యివ్వండి.
బోర్న్‌విటాలో ప్రకృతిలోని మంచి లక్షణాలుగల కోకో,
మాల్ట్, పాలు, పంచదార సమృద్ధిగా వున్నాయి.
ఇప్పుడు! ఎంతో పొదుపు పూర్తిగా ఒక రూపాయి
పొదుపు రీఫిల్ ప్యాక్ కొన్నప్పుడు
క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా
దీన్లోని మంచి లక్షణాలన్నీ మీకోసం



'గడసరి అత్త -- సొగసరి కోడలు'లో కృష్ణ, శ్రీదేవి

పనిచేస్తుండే ఆడవాళ్లతో, వాళ్ల ఆశల జీవితాల్తో ఆడుకుని వాళ్ల సౌందర్యాన్ని పీల్చి పిప్పిచేసి, వాళ్లను సర్వనాశనం చేస్తున్నాడు. కానీ ఎవ్వరూ ఏమీ చేయలేనంత మృదువుగా మెత్తగా చేస్తున్నాడు. సాంఘిక నేరాలు'' అన్నాడు చివరి గుక్క త్రాగి టేబిలుమీద పెడుతూ. లలిత నీరజ వంక చూసింది. నీరజ తలవంచుకుని గోళ్ల రంగు చూసుకుంటోంది.

మధ్యాహ్నం పండ్రెండు గంటలయినట్లుగా మునిసిపాలిటీ సైరను రంకె వేసింది. అప్రయత్నం గానే ముగ్గురు వాచీలు చూసుకున్నారు.

''మీ కభ్యంతరం లేకపోతే ఒక అరగంటలోగా వంట చేసేస్తాను, అందరం కలిసి ఇక్కడే తిందాం'' అన్నాడు.

''మీరెలాగూ వండేశారు గదా! మా గురించి శ్రమ యెందుకు. ఇప్పటికే మీకు అనేక విధాలుగా శ్రమ యిచ్చేశాం. మీ అమూల్యమయిన కాలాన్ని యింకో రకంగా వాడుకున్నాం. మీ రచనా వ్యాసంగానికి ఆటంకం కలిగించాం. మరేమి అనుకోకండి. ఇంకో

రాగబంధితులు

ఆదివారం వస్తాం. మేమే వండుతాం. అంతా కలిసి భోంచేద్దాం'' అంది లలిత లేచి నమస్కరిస్తూ. నీరజ, లలిత యింట్లోకి వెళ్లారు. పార్వతమ్మగారు మనస్సులోనే లలితా సహస్ర నామం పారాయణ చేసుకుంటోంది. మంచంమీద దశరధరామయ్యగారు నిద్రపోతున్నారు. లలితను పార్వతమ్మగారికి పరిచయం చేసింది.

''మీ యిద్దరూ ఆదివారం కదా యిక్కడే భోజనం చేయండమ్మా సరదాగా'' అంది దరిద్రం మనిషినిపట్టి బాధిస్తున్నా. దాని ఛాయలు, ఆప్యాయత, అభిమానం గల ఆమె పవిత్రహృదయానికి మాత్రం అంటలేదు.

''ఇంకొకసారి వస్తాంలెండి. మరేమి అనుకోకండి'' అంది లలిత.

''పోనీ ఈ పండ్లయినా తీసికెళ్లండమ్మా. మీరిచ్చినవే అనుకోండి. కానీ, యింటికి వచ్చిన ఆడపిల్లలు. ఏమీ యివ్వలేకపోతున్నాను. అవి తీసుకుని బొట్టుంచుకుని వెళ్లండమ్మా'' అంది, గాద్గదికంగా. ఆడపిల్లల పద ధ్వనులు, గాజుల సవ్వడి ఆ యింట్లో వినబడితే పార్వతమ్మగారికి ఆమె కూతురు రామచంద్రిక జ్ఞాపకం వచ్చింది. ఆమె అభిమానానికి వాళ్లిద్దరి కళ్లు చెమ్మగిల్లాయి. ఆమె తృప్తికోసం, చెరొక ఆపిల్ పండు మాత్రం తీసికొని కుంకుమ ఆమెకు పెట్టి తరువాత బొట్టు పెట్టుకుని, బయటకు వచ్చారు.

''శ్రమ తీసికొని మా యిల్లు వెతుక్కుని వచ్చారు. చాలా థాంక్సు లలితాగారూ'' అన్నాడు రాంబాబు సాగనంపడానికి వీధి బయటకువచ్చి.

''అయితే నాకు లేవన్నమాట థేంక్సు'' అంది నీరజ, తెచ్చిపెట్టుకున్న కోపాన్ని అభినయిస్తూ.

''మీకూ చాలా థాంక్సు'' అన్నాడు నవ్వుతూ

సందు మలుపు తిరుగుతూ నీరజ వెనుతిరిగి చూసింది. రాంబాబు అలాగే చూస్తున్న దృశ్యం కనిపించింది.

''ఇవ్వాళ జీవితంలో చాలా మంచిరోజు నీరజా'' అంది రిక్షా యెక్కుతూ లలిత.

''అవును. నిజమే మరి'' పరధ్యాన్నంగా రిక్షా యెక్కుతూ నీరజ.

రిక్షా యింటివేపు కదిలింది.

(ఇంకా వుంది)

అందని ఆకాశకుసుమం



బందా సత్యవాణి

"చిన్నీ"

గుడి నుండి తిరిగివస్తున్న శారద తనని కాదేమో అనుకుంది మొదట.

"చిన్నీ" ఈసారి పిలుపు కాస్త దగ్గరగా వినిపించటంతో ఆగి వెనక్కి తిరిగి చూసింది. అతడు బాగా దగ్గరౌతున్నాడు.

"నన్ను గుర్తుపట్టలేదా చిన్నీ!"

"చిన్నీ" అన్న పిలుపు ఎక్కడో మారుమూల వున్న హృదయపు పొరల్ని సున్నితంగా తాకి కదిలిస్తు వుంటే శారద మనస్సు సంతోషంతో నిండి పోతుండగా "భలేవాడివే! నిన్ను మరిచిపోతానా రమేష్" అంది.

రమేష్ ముఖంలో వేయి దీపాల వెలుగు కన్పించింది, ఆ మాట వినగానే.

"థాంక్యు చిన్నీ! నన్ను నేను పరిచయం చేసుకోవాలేమో అని భయపడ్డాను సుమా!" అని సంతోషంతో వూపిరి వదిలాడు రమేష్.

"సరేగాని ఇంత హఠాత్తుగా ఎక్కడ నుంచి వూడిపడ్డావు' పెళ్ళి అయిందా! ఫామిలి ఎక్కడ?" అంది శారద ఫుల్‌స్టాప్, కామాలు లేకుండా.

"బాగుంది. మనమిద్దరం ఇలా రోడ్డుమీద ఇష్టాగోష్టి మాట్లాడుకుంటే ట్రాఫిక్ బంద్" అని మట్టూ కలయజూచాడు రమేష్.

"అయితే మా ఇంటికి వెళ్ళి మాట్లాడు కుందాము పద" శారద రిక్షా పిలిచి మాట్లాడి ఎక్కికూర్చుంది. రమేష్ సందేహించడం చూసి "ఎక్కు రమేష్, ఏమిటి సందేహిస్తున్నావు" అని శారద అనగానే రమేష్ రిక్షాలో ఎక్కికూర్చున్నాడు.

ఇద్దరి ఆలోచనలతో శారద చెప్పిన చోట రిక్షా ఆగింది. ఇద్దరు ఈ లోకంలోకి వచ్చారు. రిక్షాకి డబ్బులు రమేష్‌ని వారించి తనే ఇచ్చి తాళం తీసి లోపలకి నడుస్తున్న శారదను అనుసరించాడు రమేష్. హాలులో అడుగు పెడుతూనే నిర్ఘాంతపోయి అట్లానే నిల్చుండిపోయాడు.

ఎదురుగా గోడమీద రెండు పెద్దఫోటోలు విరిసిన గులాబీ దండలతో అలంకరించబడివున్నాయి. ఒకటి శారద తండ్రి గోపాలరావుగారిది. రెండవది శారద భర్త చక్రవర్తిది.

"ఏమిటి అలా నిల్చుండిపోయావు? కూర్చో, మంచినీళ్ళు త్రాగుతావా?" శారద ముఖం కడుక్కొని టవల్‌తో ముఖం తుడుచుకుంటూ గదిలోకి వచ్చి అడిగేవరకు అలాగే నిల్చుండిపోయాడు దీర్ఘాలోచనతో రమేష్.

అక్కడనించి కదిలి కుర్చీ ఫ్యానుక్రిందకు లాక్కొని కూర్చున్నాడు.

"చిన్నీ! ఏమి జరిగిందసలు?" అడగలేక అడగలేక అడిగాడు చల్లని నీళ్ళతో గొంతు తడుపుకుంటు రమేష్.

"ఆయన పదేళ్ళ క్రిందట నన్ను ఏకాకిని చేసి వెళ్ళిపోయారు. ఇంతకాలం నాన్నగారు నాకు తోడుగావున్నారు ఉన్నట్టుండి ఒక సంవత్సరం క్రితం నా ఖర్మకు నన్ను వదిలి ఆయన కూడా వెళ్ళి పోయారు." శారద కన్నులలో నీటిపొరలు కన్పించ నీయకుండా వుండేందుకు ప్రయత్నం చేస్తోంది.

శారద కట్టిన తెల్లని పాల నురగవంటి చీరకు, చిన్నబోయిన ముఖ కాంతికి – ఇప్పుడు తెలిసింది అర్థం రమేష్‌కి. శారదని ఇలా చూడాలనికాదు తను కోరుకున్నది. ఏనాడో దెబ్బతిన్న శారదని ఈనాడు ఓదార్చడం మానిన గాయాన్ని రేపటమే ఔతుంది. రమేష్‌కి ఎలా మాట్లాడాలో, ఏమి చేయాలో తోచటంలేదు.

"నా గొడవలకేమిటిగాని నీ సంగతి చెప్ప వేమిటి" శారద పెదవులపైకి నవ్వు తెచ్చుకుంటు అడిగింది.

"ఏమిచెప్పను చిన్నీ! అండమాన్స్‌లో చీఫ్ ఇంజనీర్‌గా జాబ్ వచ్చింది. ఈ పది సంవత్సరాలుగా నేను ఇటువైపుకి రాలేదు. నేను అక్కడే స్థిర పడిపోయాను. నేను ఇటు క్యాంపుకి వచ్చాను. ఇదే మొదటిసారి, నిన్ను చూస్తాననుకోలేదు." ఇంక రమేష్ గొంతు పెగలటంలేదు. కళ్ళలో నీళ్ళు తిరిగి గొంతు పూడిపోయింది.

"అమ్మా" అని అరుస్తు వుషారుగా వచ్చిన శేఖర్ అపరిచిత వ్యక్తిని చూసి సిగ్గుపడిపోయాడు.

"నాని అంకుల్‌కు నమస్తే చెప్పు." శారద ప్రేమగా శేఖర్‌ని దగ్గరకు తీసుకుంది. శారద చెప్పడంతో శేఖర్, రమేష్‌కు నమస్కరించాడు.

"వీడే ప్రస్తుతం నా ఆశా దీపం రమేష్. ఈ దీపపు వెలుతురులోనే నేను మనిషిగా తిరుగు తున్నాను" శారద కొడుకు తలనిమురుతూ అంది.

శేఖర్ పుస్తకాలుతీసుకొని లోనికివెళ్ళిపోయాడు.

శారద ఇచ్చిన కాఫీ, టిఫిన్ తీసుకొని లేచాడు రమేష్. అతనికి ఎన్నో మాట్లాడాలని, ఏమేమో చెప్పాలనివుంది శారదతో. కాని ఎలా మాట్లాడాలి; ఎలా మొదలుపెట్టాలి? తెలియటంలేదు.

"రమేష్ రేపు పండుగ కదా! ఇంటిదగ్గరే వుంటాను. రేపు వుదయం వచ్చెయ్యి. నీ సామాన్లు కూడా తెచ్చెయ్యి. నీవు క్యాంపు అయ్యేవరకు ఇక్కడే వుండాలి." శారద చెప్పింది.

"నీవు వద్దన్నా పండుగ నీ దగ్గరే చిన్నీ" రమేష్ మనసులో అనుకున్నది పైకి అనేశాడు

* * *

జీవితంలో మళ్ళీ కనిపించడనుకున్న రమేష్ ఈరోజు కన్పించడం తమాషాగా వుంది.

ఏనాటి రమేష్! ఇంకా తనని మర్చిపోలేదు. తనడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పనేలేదు. పెళ్ళి

సంగతి అడిగితే దాటేశాడు. ఇంతకాలం పెళ్ళి చేసుకోలేదా ?

తను అబద్ధం చెప్పింది రమేష్‌తో, నిజంగా రమేష్‌ని తను మర్చిపోలేదా ? రెండేళ్ళ వైవాహిక జీవితంలోను, ఈ పదేళ్ళ వంటరి జీవితంలోను రమేష్ అసలు గుర్తుకురాలేదు. తాను రమేష్‌ని మర్చిపోలేదు అని అనగానే అతని ముఖంలో వెలిగిన వెలుగును చూసి మనస్సు కలుక్కుమంది.

శారద కళ్ళు మూసుకుంది. మనస్సు కళ్ళెం లేని గుర్రంలాగా వెనక్కి, గడచిన గతస్మృతులలోకి, గతించిన అనుభవాలలోకి పరుగులు తీసింది.

* * *

గోపాలరావు లక్ష్మమ్మల సంతానం నలుగురు ఆడపిల్లలు. అందరిలో చిన్నది శారద. దీపావళి రోజున పుట్టిందని కడసారపుదని ముద్దుగా "చిన్ని" అని పిలిచేవారు. చిన్ని అంటే అందరికి అంతులేని అభిమానం. ఆయనకు ఎదురుచెప్పే ధైర్యం ఎవ్వరికి లేదు. అందరికి సింహస్వప్నం.

రమేష్ పేదవాడు. వారాలు చేసుకుంటూ డిగ్రీ చదువుతున్నాడు. వారానికి రెండు రోజులు గోపాలరావుగారి ఇంట్లో భోజనం. అప్పుడప్పుడు ఫీజులకు, బట్టలకు కూడా సాయం చేసేవారు. రమేష్ అంటే ఆయనకు చాలా అభిమానం, అనురాగం. పండుగలకు భోజనం ఎక్కడా చేయకూడదు. వారి ఇంట్లోనే! ఆ యింట్లో ఒక సభ్యుడుగా వుండేవాడు.

అప్పుడే రెక్కలు విప్పుకుంటున్న "చిన్ని"ని అందని పువ్వు అని తెలిసినా రమేష్‌కి చిన్ని అంటే అంతులేని అనురాగం. అవధులులేని ఆరాధన. తనది అత్యాశ అని తెలిసినా మనస్సు అతని మాట విననంటున్నది. అదృష్టం ఏమిటంటే చిన్ని కూడా తనంటే అభిమానం చూపటం, తనంటే ఇష్టపడడం. అతనిని చూడగానే సిగ్గుతో కనురెప్పలు వాలిపోయి గులాబి బుగ్గలు కందిపోయేవి. అది గ్రహించిన రమేష్ పొంగిపోయేవాడు. చిన్ని మనసులో రమేష్‌కి మంచి స్థానమే లభించింది.

కాని సింహంలాంటి గోపాలరావుగారి రూపం అతనిని చిన్ని దగ్గర అతిచనువును, చొరవను తీసుకోనివ్వలేదు.

అందని ఆశాకుసుమం

రమేష్ ఆఖరి సంవత్సరం శ్రద్ధగా చదువుతున్నాడు.

చిన్నికి పెండ్లి సంబంధం తీసుకొచ్చారు గోపాలరావుగారు. పెండ్లికొడుకు ఇంజనీరు, పేరు చక్రవర్తి. అయిష్టంగానే కూర్చుంది పెండ్లి చూపులకు శారద. పెండ్లికొడుక్కి నచ్చింది శారద. "వికసిస్తున్న గులాబిమొగ్గ" ఎవరికి మాత్రం నచ్చదు ?!

పెండ్లి నిశ్చయమైనది. "చిన్ని" గుండెల్లో రాయి పడింది. భయపడుతూ మనసులోని మాట తల్లి లక్ష్మమ్మ చెవిన వేసింది. అది విని గోపాలరావు మండిపడలేదు. రెండు మూడు రోజులు మౌనంగా వూరుకుని పండగకు వచ్చిన రమేష్‌ని, చిన్నిని పిలిచేరు. రమేష్ గుండె దడ అతని ముఖంలోనే కనపడుతోంది. చిన్ని వణికిపోతోంది. ఆయన తత్వానికి విరుద్ధంగా కేకలు వెయ్యకుండా శాంతంగా వుండటం వారికి మరీ భయం కలిగిస్తోంది.

"చిన్నీ ! నీ భవిష్యత్తు గురించి ఆలోచించవలసిన బాధ్యత నాదే అనుకున్నాను నిన్నటివరకు, నీకు సంపూర్ణమైన స్వేచ్ఛనిచ్చిన నేను. కాని నీ గురించి నీవే ఆలోచించుకోగలవని తెలిసింది. మంచిది. నీవు రమేష్‌ని పెండ్లి చేసుకొని వెళ్ళిపోవచ్చు. ఇక ఒక్క క్షణంనుంచి నీకు ఈ ఇంటికి ఎల్లాంటి సంబంధము వుండదు."

ఆయన మాటలు వింటూనే బావురుమంది చిన్ని.

"రమేష్! మంచివాడుగా నీవు అంటే నాకు అభిమానం, అనురాగం వున్నాయి. కాని అవి అల్లునిగా చేసుకునేటంత గొప్పవి కావు. చిన్ని భవిష్యత్తు గురించి చాలా గొప్పగా వూహించుకున్నాను. చదువుకుంటున్న చిన్ని లోకజ్ఞానవాది కాదు. కాని... నీ కిష్టమైతే ఇప్పుడే చిన్నిను తీసుకొని వెళ్ళిపో. మళ్ళీ నాకు జన్మలో ముఖం చూపించవద్దు" అని గంభీరంగా చెప్పి పడకకుర్చీలో కళ్ళు మూసుకొని అల్లాగే వుండిపోయారు.

రమేష్ ఆలోచనలోపడ్డాడు. తను ఇప్పుడు చిన్నిని తీసుకొని ఎక్కడకి వెళ్ళగలడు ? ఎలా పోషించగలడు ? చదువు పూర్తికాలేదు. "నా" అనేవారు తనకు ఎవ్వరు లేరు ! తల దాచుకునేందుకు నీడ లేదు. చిన్ని అల్లారుముద్దుగా పెరిగింది. ఆమె అందమైన భవిష్యత్తు తనవలన నాశనం కాకూడదు. తనని అభిమానించిన తండ్రిలాంటి గోపాలరావుగారికి తాను ద్రోహం చెయ్యలేడు. పేదవాడికి ప్రేమించే హక్కు లేదు. అర్హత అసలే లేదు అనుకున్నాడు.

సరిగ్గా చిన్ని కూడా అదే ఆలోచిస్తున్నది. తనవలన రమేష్‌కి, తండ్రికి మధ్య వైరం తను భరించలేదు. నెమ్మదిగా తల ఎత్తి రమేష్‌వంక చూసింది. రమేష్ తనవైపు అసహాయంగా చూస్తున్నాడు. తనకు జాలి, దుఃఖం రెండు ఒక్కసారి పెల్లుబికి వచ్చాయి. "క్షమించండి నాన్నగారు! మీ ఇష్టం వచ్చినట్లు చెయ్యండి" అని గిరుక్కున లోపలికి వెళ్ళిపోయింది.

"క్షమించండి బాబుగారు ! నేను మీకు ద్రోహం చెయ్యాలనుకోలేదు. వయసులో ఆలోచించే శక్తి నాకు లేదు. నా తొందరపాటుకు క్షమించండి" అని ఆయన పాదాలమీద జలజల కన్నీళ్ళు కురిపించాడు.

"నాకు తెలుసు రమేష్ ! నీవు నీతిపరుడివి. జరిగింది మర్చిపో. పెళ్ళి పనులు నీవే జరిపించు. ముహూర్తం త్వరలో నిశ్చయమైనది. ఇకనుంచి ఇక్కడే వుండిపో". ఆయనకు ముందే తెలుసు యిలా జరుగుతుందని.

* * *

పెళ్ళి రోజు —

చక్రవర్తి తన మెడలో తాళి కడుతుండగా ఓ మూల సర్వం పోగొట్టుకున్నవాడిలా తనవైపే చూస్తూ వెచ్చటి రెండు కన్నీటిబొట్లు విడిచాడు రమేష్. అది చూసిన శారద మనసు చలించింది క్షణంసేపు. ఈ క్షణంనుండి తనింక రమేష్‌కు దూరం అయిపోయింది. తాను రమేష్‌ను తలుచుకోకూడదు.

తొలి రాత్రి —

పాలగ్లాసు స్టూలుమీద పెట్టిన శారద తలలోని మల్లెల వాసన చూస్తూ అడిగేడు చక్రవర్తి — ఈరోజునుంచి నీవు చిన్నపిల్లవి కావు. చిన్నపిల్లలను పిలిచినట్లు "చిన్నీ" అని పిలువను. "శారదా" అని పిలుస్తాను. నీకు ఏమైనా అభ్యంతరమా ! అతని మాటలలోని తియ్యదనం, ప్రేమ వింతగా తోచాయి. తన అదృష్టానికి పొంగిపోయి మనస్ఫూర్తిగా చక్రవర్తి కౌగిల్లో ఒదిగిపోయింది శారద.

* * *

రెండేళ్ళ దాంపత్య జీవితంలో రమేష్‌ని పొందలేకపోయానన్న ఆలోచన ఎన్నడూ రాలేదు శారదకి. అంత అపురూపంగా చూసుకుంటున్నాడు చక్రవర్తి. కారు, హోదా అన్నీ వున్నాయి.

ఎప్పుడైనా ఒంటరిగా వున్నప్పుడు అనుకునేది "ప్రేమ కూడా ఒక మొక్కలాంటిదే! చక్కగా కుదురుచేసి నీరు పోసి శ్రద్ధగా పెంచితేనే, మొక్క పూవులు పూసి కాయలు కాస్తుంది. అన్నీ అనుకూలంగా వుండి, సవ్యంగా వుంటేనే నాలుగు కాలాలపాటు మొక్క పచ్చగా వుంటుంది. ముఖ్యంగా

కాంతి రేఖలు

బండి లక్ష్మీనరసింహారెడ్డి

కరుణ —
అది అపారమైన నిధి (క్షితి)
ఒక దయామయుని మతి,
జీవిత గమనపు ద్యుతి...

కిరణం —
ఒక మేధావి మస్తకం,
అతి మహోజ్జ్వల తేజం,
జీవన భృతి కాశావహం...

చందనం —
మంచి మనసుకు నిదర్శనం,
ఉత్సుకతకు మహోత్సవం
పవిత్రతకు సంకేతం...

ఉదయం —
మతి వికాసానికి చిహ్నం,
ఆమని కది రమణీయం,
కోటి ప్రభల విన్యాసం...

సూర్యుడు —
జీవకోటి కాత్మీయుడు,
అత్యంత ప్రతిభావంతుడు,
కడు నిష్కామ కర్ముడు...

చంద్రుడు —
చల్లని మనసున్నవాడు,
కృపారస మందించువాడు,
తన ఒడిలో లాలింపువాడు...

గుంపులో గొంతు

మా ఇంటిముందు వీధిలో
ప్రవహించే ధ్వనులు
కిటికీలోంచి వచ్చే రకరకాల గాలులు
చూపుల్ని చీలుస్తూ పరుగెత్తే దృశ్యాలు
ఇంత గందరగోళంలో
మునిగాళ్ళమీద నిలబడ్డైనా
కాలంలా విస్తరిస్తాను
పక్కన నడుస్తూనే పైకి పాకుతాను
గుండెలో—గొంతులో—లోలో నిండిన నేను
నేను నేనుగా మిగులుతాను!

— ఓంకార్

అందని ఆశాకుసుమం

ప్రేమ అనే నీరు లేకపోతే, డబ్బు అనే ఎరువు లేకపోతే ప్రేమ వృక్షం రెండవ రోజు ఎండి ఎండిపోతుంది.

వూహించనంత వేగంగా రోజులు నిముషాలుగా గడచిపోయాయి, తన నూతన జీవితం ప్రారంభించి. పెళ్ళి రోజు కానుకగా ఆరు నెలల్లో పాపాయిని అందించబోతున్న వార్తను చక్రవర్తి చెవిలో వేసింది సిగ్గుపడుతూ శారద.

అది విన్న వెంటనే చక్రవర్తి శారదను కౌగలించుకొని పొంగిపోయాడు. "అబ్బా! ఇంకా ఆరు నెలలా!" అన్నాడు ఆగలేనట్లుగ. అతని ఆత్రుతకు నవ్వుకుంది. తనకి మాత్రం లేదు? బాబుని ఎప్పుడు చూసుకుందామా అని?

మొదటి కాన్పుకి పుట్టింటికి వచ్చిన శారదకు రమేష్ చదువు పూర్తిచేసుకుని ఆ వూరు వదిలి వెళ్ళిపోయినట్లు తెలిసింది. ఏమీ బాధ అనిపించ లేదు శారదకు. "తను ఎంత తేలికగా మర్చిపోగలిగింది రమేష్‌ను" అనుకుంది ఆశ్చర్యంగా.

చక్రవర్తి, శారదలు కోరుకున్నట్లుగా బాబు పుట్టేడు. శారద ఆనందానికి అవధులు లేవు. టెలిగ్రాం అందుకుని వారం రోజులు శెలవుపెట్టి వచ్చాడు కారు తీసుకొని, బాబును చూడటానికి చక్రవర్తి.

రెండు రోజులు సరదాగా గడిచిపోయాయి. మూడవ రోజు ఆఫీసునుండి వెంటనే రమ్మని టెలిగ్రాం వచ్చింది. బాబును వదల్లేక వదల్లేక కదిలాడు చక్రవర్తి. కారుదాకా వచ్చి వీడ్కోలు చెప్పింది శారద. కారు చీకట్లు చీల్చుకుంటూ కొంతదూరం వెళ్ళేసరికి అక్కడ ... అమావాస్య చీకట్లో నలుగురు రౌడీలు ఒక యువతిని బలాత్కరించి చంపబోతుండగా చక్రవర్తి కారు ఆపి వారితో పోరాటం మొదలుపెట్టాడు. ఆ రౌడీలు చక్రవర్తిని దారుణంగా కొట్టి రోడ్డు ప్రక్కన పడేసి అతని దగ్గరున్నదంతా దోచుకొని పోయారు. అతని మంచితనం శారద జీవితంలో తీరని శాపంగా మారింది. తెల్లవారిన తరువాత తెలిసిన వ్యక్తులు కారులో చక్రవర్తిని హాస్పిటల్‌లో చేర్చి ఇంటికి వచ్చి కబురు తెలిపారు.

ఆ రోజు దీపావళి. బాబుని తీసుకొని తండ్రితోపాటుగా తాను ఆసుపత్రి జేరింది.

అప్పుడే స్పృహలోకి వచ్చిన చక్రవర్తి తన చేతిని అతని చేతిలోనికి తీసుకొని "శారదా! నా కోసం బాధ పడకోయ్. నా కసలు మిమ్మల్ని వదిలిపెట్టి అప్పుడే వెళ్ళిపోవాలని లేదోయ్. కాని తప్పదు. బాబును జాగ్రత్తగా పెంచి పెద్ద చేయవలసిన బాధ్యత నీకే అప్పజెప్పుతున్నాను. నాది ఒక చిన్నకోరిక. మళ్ళీ జన్మవుంటే నువ్వేకావాలి నాకు. ఈ జన్మలో నిన్ను సుఖపెట్టలేకపోయాను. నీవు నా కోసం బాధ పడకు!" అంత బాధలోను ధారగా కారిపోతున్న నా కన్నీళ్ళను చిరునవ్వుతో తుడిచి, తన చేతిని బాబు మీదవుంచి దీర్ఘనిద్రలోకి జారుకుని కళ్ళు మూసుకున్నాడు నిశ్చింతగా, శాశ్వతంగా.

కొండంత చీకట్లో గోరంత దీపాన్ని వెలిగించిన వెలుగే నా ఆశాదీపం. వాడికోసమే తన మనసును మార్చుకొని తన భర్త ఆశను నెరవేర్చటం కోసం పాషాణంగ మార్చుకుని, వాడి భవిష్యత్తు తీర్చి దిద్దడం కోసం పూనుకుంది.

గోపాలరావుగారు మాత్రం కూతురి జీవితం చూసి కృంగిపోయాడు. ఇరవైఏళ్ళైనా నిండని పండంటి బ్రతుకులో అప్పుడే అన్నిటికి దూరమై, ఎండి మోడులా తనముందు తిరుగుతుంటె ఆయన గుండె చెరువైపోయేది. చక్రవర్తి ఆస్థివ్యవహారాలు, ఆఫీసుకు సంబంధించిన డబ్బు పరిష్కారం చేయగా వచ్చిన యాభైవేలు బ్యాంకులో వేశారు శారద పేరున.

తండ్రి ధైర్యం తెచ్చుకుని శారదను పై చదువుల వైపుకు మళ్ళించి ప్రోత్సహించారు. ఆయన ప్రోత్సాహంతో ప్రైవేటుగా బి. ఏ. పూర్తి చేసింది. భర్త ఆఫీసులో అతికష్టంమ్మీద ఉద్యోగం ఇప్పించారు.

"హమ్మయ్య! జీవితంలో తను స్థిరపడినట్లే" అనుకుంది.

బాబుకు పసితనంలోనే తనను శాశ్వతంగా వదలివెళ్ళిన తండ్రి అంటే ఎంతో ప్రేమ. వయస్సుతోబాటే తండ్రిమీద ప్రేమకూడా పెరుగుతోంది వాడికి. నాని తన ప్రాణం. నాని తన సర్వస్వం. ఎక్కడో తొలికోడి కూసింది. శారద కలత నిద్రలోకి జారింది.

* * *

ఉదయం పదిగంటల వేళ --

రమేష్ సూట్‌కేస్‌తో ప్రవేశించాడు. అప్పటికి పిండివంటలతో సహా పూర్తి చేసుకుని వంట ఇంటిపని పూర్తిచేసి రమేష్ రాకకోసం ఎదురు చూస్తోంది శారద.

రమేష్ డ్రస్ మార్చుకుని కుర్చీలో కూర్చుని శారదతో కబుర్లు చెప్తున్నాడు. భోజనాల టైమయింది. భోజనం వడ్డించేందుకు వంటగదిలోకి వెళ్ళింది శారద. "అంకుల్, మా నాన్నగారు మీరు మంచి స్నేహితులట కదా! అమ్మ చెప్పింది." ఎందుకలా చెప్పిందో అర్థం కాక, కాదంటే బాగుండదని "ఔను బాబు" అన్నాడు.

"అంకుల్, మా నాన్నగారికి దేవుడంటె చాల ఇష్టం. ఆయన చాలా మంచివారట కదా! అందుకే దేముడు మా నాన్నగారిని త్వరగా తీసుకొని వెళ్ళాడు అని అమ్మ బాధపడుతుంది." శేఖర్ మాటల్లో తండ్రిపట్ల ధ్వనిస్తున్న ప్రేమానురాగాలకి చలించి పోయాడు రమేష్.

ఇంతలో లోపలనుంచి భోజనాలకు శారద పిలవటంతో ఇద్దరు వెళ్ళారు. భోజనాల దగ్గర ఏవేవో సరదాగా కబుర్లు చెప్పటం మొదలుపెట్టాడు శేఖర్.

"అంకుల్! నాన్నగారికి గుత్తివంకాయ కూరంటే, పాయసం అన్నా భలే ఇష్టమట కదా!" అన్నాడు గిన్నెలవైపు చూస్తూ.

"నానీ, భోజనం దగ్గర మాట్లాడకూడదని ఎన్నిసార్లు చెప్పాను. కానీ!" అని మందలింపుగా అన్నది శారద.

భోజనం తరువాత కూడా శేఖర్ తన తండ్రి గురించి అడిగిన ప్రశ్నలకు జవాబులు వెతుక్కోవలసి వచ్చింది రమేష్‌కి. సమయానికి తోచినవి చెప్పేడు.

శారద తన భోజనం ముగించి వంటఇల్లు సర్ది వచ్చేసరికి శేఖర్ నిద్రలోకి జారుకున్నాడు. రమేష్ టేబుల్‌పైన వున్న శారద ఫోటోని తదేకంగా చూస్తూ కూర్చున్నాడు.

"చిన్నీ! నీకీ లైఫ్ బోరుగా లేదా? ఎన్నాళ్ళిలా వుంటావు."

కక్ష్యలో ఎనిమిది ఉపగ్రహాలు

కాస్మాస్–1250 మొదలు కాస్మాస్–1257 వరకూ వరుస సంఖ్యలో 8 కృత్రిమ భూ ఉపగ్రహాలను సోవియట్ యూనియన్ మార్చి నెల 6వ తేదీన ప్రయోగించింది. ఈ ఎనిమిది ఉపగ్రహాలూ ఒకే ఒక బూష్టర్ రాకెట్ ద్వారా కక్ష్యలోకి ప్రవేశపెట్టబడినాయి.

బాహ్యాంతరిక్ష పరిశోధనకు ఉద్దేశించిన శాస్త్రీయ పరికరాల ఈ ఉపగ్రహాలలో ఉన్నాయి.

భూమికి 1500 కిలోమీటర్ల గరిష్ట దూరంలో, 1450 కిలోమీటర్ల కనిష్ట దూరంలో, 74 డిగ్రీల వాలులో, 115 నిమిషాల కొకసారి ఈ ఉపగ్రహాలు భూ ప్రదక్షిణం చేస్తూ వున్నాయి.

ఈ ఉపగ్రహాలలో శాస్త్రీయ పరికరాలతో పాటుగా కక్ష్యలోని ధాతువులను లెక్కించే రేడియో యంత్ర వ్యవస్థలు, సేకరించిన పరిశోధనా ఫలితాలను భూమికి తిరిగి ప్రసారం చేసే రేడియో టెలిమెట్రిక్ వ్యవస్థలు వున్నాయి. ఈ ఉపగ్రహాలలోని యంత్ర వ్యవస్థలన్నీ సజావుగా పని చేస్తున్నాయి.



RADEUS/PE/L-2-81

"భలేవాడివే రమేష్. నాకు తోడు బాబు వున్నాడు. నేను అడిగిన ప్రశ్నలకు ఇంతవరకు నీవు ఏమి జవాబు చెప్పలేదు! పెళ్ళి ఎప్పుడు జరిగింది? పిల్లలు ఎందరు? నా ప్రశ్నను దాటేశావు. ఇప్పుడు వదలను."

రమేష్ చెప్పక తప్పలేదు. "చిన్నీ! నా జీవితంలో నేను మరొకరికి చోటు ఇవ్వలేదు. పెళ్ళి చేసుకోవాలన్న ఊహకూడా నాకు కలగలేదు."

రమేష్ జవాబు విన్న శారదకు కన్నీళ్ళు కారాయి. "రమేష్! నీ జీవితంలో ఎంత అమూల్యమైన జీవితాన్ని పోగొట్టుకున్నావు." ఏ మధురమైన స్మృతులు లేక, ఏ రుచులు ఎరుగక అసలు అతనెంత కాలం వృధాచేసాడు తనకోసం. తనసంత గాఢంగా ప్రేమించాడా రమేష్? అంతటి ప్రేమకు తనేవిధంగా అర్హురాలు? అతడి ఆరాధనకి చలించిపోయింది శారద.

"అవును చిన్నీ, నేను పోగొట్టుకున్న జీవితం ఎంత అమూల్యమైనదో ఇప్పుడు తెలిసి చాలా బాధ పడుతున్నాను." రమేష్ భావం అర్థం అయింది శారదకి.

రమేష్ లేచి సూట్‌కేసు తెరిచి అందులో నుంచి చిన్న ప్యాకెట్టుతీసి ఇచ్చాడు శారదకు.

"చిన్నీ! ఇది నీకు పుట్టినరోజు కానుక. ఈ మాత్రం అర్హత నాకు వుందనుకుంటాను. ఇది నువ్వు స్వీకరిస్తే జీవితంలో పోగొట్టుకున్నది తిరిగి పొందగలనేమో! లేకపోతే నా జీవితం ఇంతేనేమో" రమేష్ గొంతు స్థిరంగా ధ్వనించింది.

శారద వణుకుతున్న చేతులతో ప్యాకెట్టు విప్పి చూసింది. మెరిసిపోతున్న వెండి కుంకుమభరిణె. మూతతీస్తే అందులో ఎర్రగా ధగధగ మెరిసిపోతున్న కుంకుమ. ఈసారి నిర్ణయం తనది. తన తండ్రి వున్నా సంతోషంగా ఆశీర్వదించేవాడు. తనని మళ్ళీ పెళ్ళి చేసుకోమని ఒప్పించేందుకు ఎన్నోసార్లు ప్రయత్నించాడు. నెమ్మదిగా అంది — "రమేష్! నన్ను ఆలోచించుకోనివ్వు."

అందని ఆశాకుసుమం

"చిన్నీ! ఈ రోజంతా ఆలోచించుకో. రేపు పుదయమే నేను వెళ్ళిపోతాను. బాబు విషయంలో నీకెల్లాంటి సందేహము వద్దు. వాడికి ఏ లోటు రానివ్వను." అన్నాడు గబగబా రమేష్.

* * *

ఆ రోజు శేఖర్ అడిగిన చోటల్లా తిప్పి సాయింత్రం దీపాల శోభను చూసి ఇల్లు చేరేరు, రమేష్, శేఖర్.

శారద మనసు పరిపరివిధాల ఆలోచనలతో నిండిపోయింది. తనకోసం జీవితం శూన్యం చేసుకొన్న రమేష్ — రెండు సంవత్సరములు జీవితానికి సరిపడ అనుభవాలను పంచి ఇచ్చిన భర్త చక్రవర్తి. తనమీదే ఆధారపడిన పసివాడు శేఖర్. ఎటు నిర్ణయించలేక ఆ రాత్రంతా ఆలోచించి ఒక నిశ్చయానికి వచ్చింది శారద.

మరునాడు ప్రొద్దునే లేచి కాఫీ, టిఫెన్ అయిన తరువాత ప్రయాణమైనాడు రమేష్. అతనికి అడగాలని వున్నా అడగలేక, శారద ముఖం చూడలేక పోతున్నాడు. తన ప్యాకెట్టును భద్రంగా బీరువాలో పెట్టం చూసి రమేష్‌కు క్రొత్త చిగుళ్ళు వేస్తున్నాయి.

శారదకు, శేఖర్‌కు వీడ్కోలు చెప్పి రమేష్ రిక్షాలో ఎక్కుతుండగా "రమేష్, నీ ప్రశ్నకు జవాబు నీ సూట్‌కేసులోనే వుంది" అన్నది నెమ్మదిగా.

రిక్షా కదిలింది నెమ్మదిగా. ట్రెయిన్‌లో ఎక్కిన రమేష్‌కి తన మనస్సు కూడా శారద జవాబుకు అంత వేగంగా పురకలువేస్తోంది. దడదడలాడే మనస్సుతో సూట్‌కేసు తెరిచాడు రమేష్. తనకోసం తినుబండారాలతోపాటు ఒకచిన్న అట్టపెట్టెలో ఒక కాగితం మడత, తన ప్యాకెట్టు కనబడింది రమేష్‌కి. ఆతృతగా కాగితం మడతను విప్పి చదవసాగాడు —

"డియర్ రమేష్,

నిష్కళంకమైన సంస్కారాలున్న నా జీవితంలో మళ్ళీ నీవు ప్రవేశించి నా మనస్సులో కల్లోలం రేపావు. పదహారేళ్ళ వయస్సులో తొలి వయసు వేడిలో నీ వంటె ప్రేమ కలిగిన మాట నిజం. కాని ఆయన తాళి కట్టిన క్షణం నిన్ను పూర్తిగా మర్చిపోయాను. నా భర్తతో జీవితం పంచుకున్నాక నీవు ఎప్పుడు గుర్తుకురాలేదు. ఆయనతో నేను గడిపిన గత అనుభవాలు, అనుభూతి సజీవంగా నాలో ఎప్పటికి కదులుతూనే వుంటాయి. పెళ్ళి అయిన తరువాత ప్రేమ చిరస్థాయిగా నాలో జీవితాంతం కదులుతూనే వుంటాయి. ఆయనకి నేను ద్రోహం చెయ్యలేను.

వానికి తండ్రి అంటే అపరిమితమైన ప్రేమ. వాడికి తండ్రిగా ఆయన వాడి చిన్నారి మనస్సులో నాటుకుపోయారు. వాడు కలలోకూడా మరొక వ్యక్తిని తండ్రిగా ఆ స్థానంలో వూహించలేడు. వాడు పసివాడు, వూహ తెలియని పిల్లవాడు కాదు. వాడికి ప్రపంచపు వూహలు తెలుస్తున్నాయి. వాడికి నీవు "అంకుల్"వి మాత్రమే! వికసిస్తున్న వాడి మనస్సులో తండ్రిగా నీకు స్థానం లేదు. దానికి బదులు అసూయ, ద్వేషాలకు చోటు ఇవ్వకు. నీవు ఇచ్చిన బహుమతులు వాడు ఎంతో ప్రేమగా స్వీకరించాడు.

రమేష్! నేను జీవిస్తున్నది వాడికోసం. వాడి చిన్నారి మనస్సుకి కష్టం కలిగించే పని ఒక్కటి కూడా చెయ్యలేను. ఇప్పుడు నేను ఆనాటి నీ "చిన్ని"ని కాను, బాధ్యత గల ఒక తల్లిని మాత్రమే. ఒక బాబుకి తల్లిగా నా బాధ్యత బరువులతో నిండిన జీవితం మలుపు తిప్పి, లేనిపోని సమస్యలకు గురి కాలేను. నేను ఇప్పుడు ఒక కొడిగట్టిన దీపాన్ని.

రమేష్! నీవు ఈ చిన్ని మనస్సులో చిన్ననాటి స్నేహితుడిగా ఎప్పుడూ అభిమానం వుంది. నీవు వచ్చే దీపావళికి సతీసమేతంగా నా ఇంటికి వచ్చి నాకు మనఃశోభని లేకుండా చెయ్యి. ఇప్పటికైనా నా ఆశలదీపాన్ని కాంతివంతం చెయ్యి. జీవితంలో స్థిరపడి క్రొత్త జీవితం ప్రారంభించు. క్రొత్త కాంతులతో నీ జీవితం వేయి దీపాలతో వెలగాలని కోరుకొంటున్నాను. ఈ కుంకుమ నీ భార్య నుదుటికి దిద్ది నా ఆశలు, ఆశయాలు నెరవేర్చు. నీకు నిరాశ కలిగించినందుకు నన్ను క్షమించమని కోరుతున్నాను.


నీ "చిన్ని" కాలేని
శారద"

రమేష్ చేతిలోని కాగితం గాలికి రెపరెపలాడుతోంది. అతని వూహలలాగా మిణుక్ మిణుక్‌మనే దీపాల కాంతిలో అతని మనస్సు "చిన్ని! నాకు ఏనాటికి అందని పువ్వువే. శివుని గుడిలోని ఆకాశ దీపం ఎవరికి అందదు. నేను అందుకోలేని ఎత్తులో వున్న నిన్ను ఎన్నటికి దరిచేరలేను." అని దీర్ఘంగా నిట్టూర్చాడు రమేష్. ★



← 'జేగంటలు'లో ప్రతాప్, అల్లు, రాళ్ళపల్లి

మీ బిడ్డల చక్కని బవిష్యత్తునకై ఒక ఉన్నత పథకము



సిండికేట్ బ్యాంక్ యొక్క సమగ్రమైన పొదుపు పథకము

తూగుటుయ్యాల నుండి పసిపాపల బడికి, ఆపైన బడి కాలేజీకి అన్ని దశలందు చక్కని జీవితానికై—తగువిధంగా మీ బిడ్డలు బాగుపడాలని మీరు ఆశిస్తూంటారు. వారు క్షేమంగా, ధైర్యంగా వుండాలని అనుకొంటూంటారు.

మీ బిడ్డల భవిష్యత్తునకై–వారి జీవితంలో ప్రతి దశకు తగిన విధమైన–ఒక ఉన్నత పథకం మావద్ద ఉంది. మా వికాస్, మరియు ప్రగతి రొఖ్కపు సర్టిఫికేట్లు, వారు తమ బడి లేక కాలేజియందు అడుగుపెడుతూన్న సమయానికి తగినట్లు సరిగ్గా ఫలితానికి వస్తాయి. మా అమర్ డిపాజిట్ ప్రణాళిక వారి ఉన్నత విద్యకై ప్రతినెల సొమ్ము అందునట్లు హామీ యిస్తుంది. ఇంతేకాకుండా వారు తమ స్థిరమైన జీవితం ప్రారంభించుటకు కూడా వారికి పెట్టుబడి సొమ్ము తయారుగా వుంటుంది.

ప్రగతి రొఖం సర్టిఫికేట్ తిరిగి పెట్టుబడి పథకం	వికాశ్ రొఖం సర్టిఫికేట్ తిరిగి పెట్టుబడి పథకం	అమర్ డిపాజిట్ ప్రణాళిక శాశ్వత రాబడి పథకం
రు. 1000/ నిండుగా పొందుటకు మీరు పెట్టుబడి పెట్టవలసిన డబ్బు — కాలం రు. పై. 760-82 — 39 నెలలు 595-39 — 63 నెలలు 500-87 — 84 నెలలు 372-43 — 120 నెలలు	మీ రు. 1000/- పెట్టుబడి పెరుగగల విధానం డబ్బు — కాలం రు. పై. 1314-50 — 39 నెలలు 1680-00 — 63 నెలలు 2046-50 — 87 నెలలు 2685-50 — 120 నెలలు	ప్రతినెలా రు. 100/- వంతున 120 నెలలవరకు పొదుపుచేయండి. ఆపైన మీకు ప్రతినెలా రు. 169-50 మీ జీవితాంతం వస్తూంటుంది. అంతేకాకుండా వడ్డీ చేరి మీ అసలు రు. 20,557 అలాగే నిండుగా వుండిపోతుంది.

మా యితర ప్రణాళికలు
సేవింగ్స్/కరెంటు అకౌంట్స్
క్యుములేటివ్/ఫిక్సెడ్/ సోషల్ సెక్యూరిటీ/ సురక్ష/పిగ్మి డిపాజిట్లు

సిండికేట్ బ్యాంక్

అశక్తులైన వ్యక్తుల అంతర్జాతీయ వార్షికం.

maa SB 76

ప్రశ్నావళి

— కె. రామలక్ష్మి

ఎల్. ఆర్. — బెంగుళూరు

మేం ఇద్దరం ఉద్యోగస్తులమే. వెయ్యి రూపాయల దాకా వస్తుంది. ఒక పైసా కూడా మిగల్చలేకపోతున్నాము. దయచేసి డబ్బు మిగుల్చు కొనేటట్లు ఒక బడ్జెట్ వేసి పంపండి ?

★ దానికేం మహాభాగ్యం సోదరీ. నూరు రూపాయలు రాబడి అంటే — ఇరవై ఇంటద్దె, ఇరవై పాలు అంటూ లెక్కలు రాస్తాను. కాని అది సాధ్యమా అని. నా దృష్టిలో అప్పు చేయకుండా గడపకల్గడమే — గొప్ప పని. పొదుపంటూ — ముందు బ్యాంకులో కట్టి తరవాత నెలంతా శాపనార్థాలతోనూ చేబదుళ్లతోనూ గడపడంలో సుఖం లేదు. దండగ ఖర్చులు చేయక పోవడమే పొదుపు. ఎంతవచ్చినా గడవని ఈరోజుల్లో — 'దేహీ' అని ఎవరినీ అడగకుండా ఉండకల్గడమే గొప్ప.

ఎస్. ఎన్. — నరసరావుపేట

నిన్న మొన్న వచ్చి ప్రేమించినతని మాట వినాలా ? లేక ఇన్నాళ్ల పెంచిన తల్లితండ్రుల మాట వినాలా ?

★ ఎవరిదో ఒకరి మాట వినడమేగాని మీకై మీ బుర్ర పనిచేయదా ?

కె. ఆర్. — కార్వేటినగరం

నాకు తెలిసిన ఈ సమాజంలో ఎందరో స్త్రీలు పురుషుల అన్యాయ ప్రవర్తనకు బలై పోతున్నారు. అలాంటి యదార్థ గాథలు రాసి కొందరినైనా మార్చాలని... కాని నేను 7వ తరగితి మాత్రమే చదివాను. ఎవరైనా రైటర్ పరిచయ భాగ్యం కోసం అన్వేషిస్తున్నాను ... కొన్ని కుటుంబ గాథలు రాస్తే మీరు ...

★ చాలు తల్లీ ! అంబలి తాగేవాడికి మీసాలు పట్టుకునే వాడొకడా ! అన్నట్టుంది నీ గోల. ఈ రోజుల్లో చదువు సంధ్యలకూ 'రచించ'డానికీ — సంబంధంలేదు. అంచేత ధైర్యం చేసి—రాసేయడమే. అవే అచ్చవుతాయి చచ్చినట్టు ! అచ్చుకాకపోతే — అందరినీ ఆడిపోస్తేసరి — చూడు చిట్టితల్లీ సాటివారి జీవితాలు ఎంత రంజుగా వున్నా — బజారు కెక్కించడం కాదు — రచన ధ్యేయం.

డి. ఎల్. — బొంబాయి

అక్కా ! ఆడవాళ్లు నవలలు చదువుతే చెడిపోతా రంటారు. మరి మగవాళ్లు చెడిపోరా ?

★ చెడిపోవచ్చు. కాని మగవాడు చెడినా తప్పులేదని భావం. అయినా నేటి నవలా సాహిత్యానికి మెరుగుపరిచే శక్తిలేనట్టే — చెడగొట్టే శక్తీలేదు. మరేం ఫరవాలేదు.

కె. ఎన్. పి. — సునాబేడ

మీరన్నట్టు ప్రపంచంలోకల్లా తల్లిప్రేమ కాదు గొప్పది — తండ్రి గొప్పవాడంటూ వాదిస్తున్నాడు నా మిత్రుడు ?

★ ఆ తండ్రి ఓ తల్లికి పుత్రుడే కదండీ !

డి. వి. ఎస్. ఎస్. — కొండపల్లి

ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలలో అన్ని ఉద్యోగాలు ఎస్. సి., ఎస్. టి.లు అంటూ భర్తీ చేస్తున్నారు. అయితే ఆ సదరు సర్టిఫికేట్లు సంపాదించాలా ? లేక పనికిరానివాళ్లా ?

★ అలా సర్టిఫికేట్లు సంపాదించి, ఉద్యోగం సంపాదిస్తే శిక్ష పడుతుంది. మనం చేయవలసిన ప్రయత్నం — సర్టిఫికేట్ కోసం కాదు — మన కులాన్ని — ఆ జతలో చేర్చమని ఉద్యమం లేవతీయాలి. రోడ్డున పడితేగాని ఎవరూ పట్టించుకోరు — యీ ప్రజాస్వామ్యంలో.

వి. ఎస్. ఎస్. ఎస్. — ఏలూరు

కోర్టులో ముద్దాయిని బోనులో నిలబెట్టి భగవద్గీతమీద ప్రమాణము చేయిస్తారు. అలాగే ప్లీడర్లచేత వాదించే ముందు ప్రమాణం చేయిస్తే ఎలా వుంటుందని మీ అభిప్రాయం ?

★ వృత్తి చేపట్టేప్పుడే వారా ప్రమాణం స్వీకరిస్తారు. ప్రతి కేసులోనూ వాళ్లేం నేరగాళ్లా ఏం ? !

ఆర్. ఎస్. — కాకినాడ

నూతన వధూవరులకు అరుంధతీ నక్షత్రం ఎందుకు చూపిస్తారు ?

★ సప్తఋషుల భార్యల్లోకీ అరుంధతి ఒకతే మహాపతివ్రత. శీలవతి. అందుకని !

పూతరేకులు

కావల్సినవి :

మెత్తని బియ్యంపిండి : పావుకిలో, నెయ్యి : పావుకిలో, పంచదార : పావుకిలో, మైదాపిండి : రెండు మూడు చెమ్చాలు.

తయారుచెయ్యు విధం :

బియ్యంపిండిని గరిటజారుడుగా నీటిలో కలిపి, అందులో మైదాపిండిని మిశ్రమం గావించాలి. బాగా వెడల్పాటి కుండకు సన్నటి రంధ్రాలు చేసి, నిప్పుసెగమీద బోర్లించాలి. పలుచని వస్త్రాన్ని బియ్యం, మైదాపిండి మిశ్రమంలో ముంచి, ఆ గుడ్డను జాగ్రత్తగా కుండమీద కప్పి, వెంటనే తీసెయ్యాలి. కుండకు వుల్లిపొర కాగితం మాదిరిగా బియ్యంపిండి, మైదాల మిశ్రమం అంటుకొంటుంది. దీన్ని జాగ్రత్తగా బైటకు తీసి, నెయ్యిని, పంచదారను జల్లి మనకు నచ్చిన స్టైలులో మడతలు బెట్టాలి. ఈ పూతరేకలు చెయ్యడానికి ఎంతో వోర్పు, నేర్పు చూపాలి. చెయ్యడం ఎంతశ్రమో రుచి అంత మధురం.

— కె. సీతాదేవి

వి. కె. — పాలమూరు

మీరు ముప్పయి సంవత్సరాల నుంచి ప్రశ్నావళి నిర్వహిస్తున్నారు కదా ! ఎంతమంది మారారంటా?

★ నా సాహితీ వ్యాసంగానికి ముప్పయి వుండవచ్చుగాని — పాపం నా ప్రశ్నావళి కన్నెపిల్ల. ఇక ఊహలు నాటేవాడు పంట కోసుకోడు ! అంచేత ఎన్ని కుంచాలో, ఎన్ని పుట్లో తెలియదు — ఊహించలేదు కూడ. నేను అంతే. మనుషులని మార్చిపారేయడానికి నేనేం మంత్రకత్తెని కాదు. మాటలకి మనుషులు మారతారను కొందుకు పిచ్చిదాన్ని కాదు. నా ఊహలు, నా ఆదర్శాలు, నా నమ్మకాలు, నా యిష్టాయిష్టాలు - వచ్చిన ప్రశ్నల కనుగుణంగా స్వేచ్ఛగా చెప్తాను. దానికి మండిపడిన వాళ్లెందరో — అభినందించిన వాళ్లూ అందరు ! చావడానికి ముందే నా విలువ నేను అంచనా కట్టుకోదలచలేదు !

కె. ఏ. — న్యూఢిల్లీ

జీవితానికి జీతానికి సంబంధం ఏమిటి ?

★ బ్యాంకులో ఉద్యోగం చేస్తూ నన్నీ ప్రశ్న అడగడం చాలా అన్యాయం సార్ ! అవి రెండూ నాణేనికి రెండు పక్కలు. ఒకటి బాగుంటే - రెండోదీ బాగుంటుంది.

ఎమ్. ఎన్. బి. — కర్నూలు

... పెళ్లయినప్పటి నుంచి 'ఫలానా ఆమెను తీసుకురా నాకు' అని చెప్పడం ... ఆ భార్య ఏం చేస్తుంది ?

★ పౌరుషం వున్నదీ, బతక్కలిగినదీ అయితే తక్షణం విడిపోవాలి. భార్యలని వేంప్స్ కింద వాడే వాళ్లు — భర్తలు కారు ... చీమూ, నెత్తురూలేని జడపదార్థాలు. తమ గొడవలేగాని ఎదుటివారి మనస్సు కనీసం గ్రహించడానికి ప్రయత్నించనివాళ్లా మనుషుల కింద — జనుకట్టకూడదు. కోర్టులో - అలాంటి పెళ్లి నిలవదు. విడాకులకా ఒక్క కారణం చాలు.

సి. హెచ్. ఆర్. కె. — పోట్లపహాడ్

ఎన్నాళ నుంచో మీకొక ప్రశ్న వేయాలని. నన్ను ఒక అమ్మాయి తమ్ముడని పిలుస్తుంది. కాని మమ్మల్ని గురించి వేరే విధంగా అనుకొని నవ్వుతున్నారు. వారిని ఏమనాలి ?

★ అడక్క అడక్క మంచి ప్రశ్న అడిగావయ్యా! మీ మనసుకి తప్పుగా తోచనిది — ఎవరో ఏదో అనుకుంటే మీకెందుకు బాధ ? లోకం నోరు మూయాలని ప్రయత్నించే కంటే — మన ప్రవర్తన అనుమానం రేకెత్తించేదిగా వుండకుండా చూసు కోవడం సులభం కదా ?

ఎమ్. ఎస్. ఎమ్. — పెద్దఅవుటపల్లి

స్త్రీని గౌరవించినప్పుడే ఈ మనదేశం బాగు పడుతుంది. మీరేమంటారు ?

★ నేనూ అదేనయ్యా అంటూవుంట ! ఎవరేనా వినిపించుకుంటే కదా !! ★


ప్రశాంతమైన ఉదయం
ఇది క్యాంపా సమయం
అది ఎంతో మధురం
Campa
Campa
Campa Cola
Campa
Campa
Campa Cola
క్యాంపా
లెమన్ ఆరెంజ్ కోలా
ఉరవళ్ళు త్రొక్కే ఉల్లాసపానీయం క్యాంపా

KIRON/C/81/2

విడాకులు కావాలి

— అవధానుల సుధాకరరావు



"బాగా పొద్దు పోయింది. బస్సు దొరక లేదా ?'' సునీత లోపలికి అడుగు పెట్టగానే ప్రశ్న వినిపించింది. మోహన్ వాలుకుర్చీలో టీపాయ్ మీద కాళ్ళు జాపి కూర్చున్నాడు. పెదవుల మధ్య సిగరెట్టు వెలుగుతోంది. అతని కంఠం వ్యంగంగా వుంది.

"పనెక్కువగా వుంటేను..."

"అశోకా హోటల్లోనా...?"

తీక్షణంగా చూసింది సునీత.

"గాడిదలా చాకిరీ చేసి, అలిసిపోయి — కాస్త హోటల్‌కి వెళ్ళినా తప్పేనా ?''

మోహన్ సిగరెట్టు పొగని ఆమె మొహం మీదకి ఊదాడు విలాసంగా.

"పక్కన మగాడు లేకుంటే టిఫిన్ రుచించదా ?'' తాపీగా అడిగేడు.

ఇదన్నమాట అతని మనసులోని ఉద్దేశం. లాస్టవర్‌లో మేనేజర్ పిలిచి, అర్జెంటనిచెప్పి బండెడు పని అప్పగించేడు. తను ఒక్కతే చేస్తే రాత్రి పదయ్యేది. ఆపద్బాంధవుడిలా రామూ ఆదుకున్నాడు. తనకేం సంబంధం లేకున్నా, తనతోపాటు కూర్చుని సగం పనిచేసి పెట్టాడు. ఇద్దరూ కలిసే బయల్దేరారు. బాగా ఆకలిగా వుండడంతో తనే హోటల్‌కి వెళ్దామని కోరింది.

లోపల్నుంచి బాబు ఏడుపు వినిపించి, వడివడిగా లోపలికి వెళ్ళిపోయింది సునీత.

* * *

రాత్రి పదిన్నర సమయం—

డబుల్‌కాట్ బెడ్ పక్కనే ఉయ్యాల. అందులో ఏడాది వయసున్న బాబు నిదురిస్తున్నాడు. గదిలో నీలిరంగు జీరో బల్బు వెలుగుతోంది.

మోహన్ కౌగిట్లో ఒదిగిపోయి వుంది సునీత. ఆమె రెండు చేతులు అతని శరీరాన్ని పెనవేసి వున్నాయి. అనిర్వచనీయమైన హాయితో కళ్ళు మూసుకుంది సునీత.

"రామూ గుర్తొచ్చాడా ?'' అన్న అతని ప్రశ్న ఆమె అనుభూతిని చెదరగొట్టింది. మనసు జుగుప్సతో, అసహ్యంతో నిండిపోయింది. ఛీ...అని అతన్ని విదిలించుకుంది.

వెళ్ళి వేరే పడుకుంది. ఆమె దృష్టిలో భర్తగా అతని స్థానం ఒక్కొక్కమెట్టే దిగుతూ, గౌరవం తగ్గుతూ, ప్రేమ కనిపించకుండా పోతూ... చివరికతని స్థానం? ఆమె ఇచ్చే విలువ??

* * *

ఒకరోజు ఉదయం ఆరున్నర అవుతుండప్పుడు. సునీత వంట హడావుడిలో వుంది. మళ్ళీ బాబు లేచాడంటే పడనివ్వడని చకచకా పనులు చేసుకుంటుంటే—

"ఏమండీ'' అన్న పిలుపు వినబడింది. సునీత వెళ్ళి తలుపు తీసింది. ఎదురుగా రాము...

"రండి. ఏమిటిలా వచ్చారు ?'' ఆశ్చర్యపోతూ అడిగింది.

"ఏంలేదండి, అర్జెంటుగా ఊరెళ్తున్నాను. ఈ శలవు కాగితం మీకు ఇద్దామని'' అని, జేబులోంచి కాగితం తీసి అందించేడు.

"ఉండండి కాఫీ తాగి వెళ్దురుగాని.''

"అబ్బే, ఇప్పుడొద్దండీ ! బస్సు వెళ్ళిపోతుంది'' అని హడావుడిగా వెళ్ళిపోయాడు

రెండు నిమిషాలైనా కాకముందే—

"ఎందుకొచ్చాడు ... రాత్రి నిద్రపట్ట లేదటనా...?'' నోట్లో బ్రష్‌తో మోహన్ ప్రత్యక్షం. సునీతకి ఒళ్ళు మండింది. ఈ ధోరణి ఆమెకి దుర్భరంగా వుంది. తనని తను నిగ్రహించుకోలేక పోయింది.

"ఆ ఏడ్చే ఏడుపేదో సరిగా ఏడిస్తే బాగుంటుంది !'' అంది దురుసుగా.

ఆశ్చర్యంతో మోహన్ నోరు తెరుచుకుంది. ఆమె అంత పెద్దమాట అంటుందనుకోలేదు.

"ఇంటికి రావలసిన అవసరమేమిటి అతనికి ?''

"వుంది కాబట్టే వచ్చాడు. ఒక ఆఫీసులో పని చేస్తున్నప్పుడు ఇలాంటివి సహజం'' అంది సునీత తొణక్కుండా.

"ఇలాంటివి నాకు యిష్టముండదు.'' మొహం ముడుచుకున్నాడు మోహన్. సునీతకి తిక్కరేగింది. అతని ఇరుకు మనస్తత్వం తెలిసి రోత పుట్టింది.

ధర్మపథం

మహనీయుల అధిక్షేపం

— బులుసు వేంకటరమణయ్య

మహనీయుల అధిక్షేపమంటే మహనీయులను గురించి ఇతరులు చేసిన అధిక్షేపమని అర్థం. అంతేకాని మహనీయులు చేసిన అధిక్షేపమని అనుకోరాదు. ఏవరైనా మహనీయులను ఏగతాళిచేసి, తాత్కాలికంగా ఆనందించవచ్చును గాని, దానివల్ల కలగబోయే అనర్థాలు మొదట గుర్తు పెట్టుకోవాలి. యాదవులు కృష్ణుని కుమారునికి ఆడవేషం వేయించి, మునులను అధిక్షేపించదలచి యాదవ కులాని కంతకూ వినాశాన్ని తెచ్చుకొన్నారు గదా! ఇది భాగవతం చదివిన వారికి తెలిసిన గాధ. ఏ కొద్ది మందికో తెలిసిన మరొక చక్కని గాధ ఉన్నది.

అష్టవంకరలు కల ముని అష్టావక్రుడు. అతని వికార రూపాన్ని బట్టే అతనికి ఆ పేరు కలిగి వుండవచ్చు. అతడు కంఠం వరకూ నీటిలో నిలుచుండి ఎన్నోయేండ్లు తపస్సు చేశారు. దేవదానవ యుద్ధంలో గెలిచిన దేవతలు మేరు పర్వతంపై వైభవంగా ఉత్సవాలు చేసుకుంటూ ఉండగా వాటిని చూడడానికి రంభ, తిలోత్తమ మొదలైన అప్సరసలంతా వెళుతూ ఈ అష్టావక్రుని తపోనియమానికి మిక్కిలి ఆశ్చర్యపడి స్తుతించారు. ఆతడు ప్రసన్నుడై "మీ కేమి కావాలో కోరుకోండి" అని అన్నాడు. రంభ మున్నగు కొందరు "నీవు ప్రసన్నుడవు కావడమే మాకు పది వేలు. మాకు మరే కోరిక లేదు" అన్నారు. కొందరు "నీవు అనుగ్రహిస్తే శ్రీహరి మాకు భర్త అయ్యేటట్లు చెయ్యి" అన్నారు. దానికతడు "సరే! అలాగేజరుగుతుంది" అని వరమిచ్చాడు.

అప్పటికి అతని తపస్సు ముగిసింది. నీటి నుంచి బయటికి వచ్చినప్పుడు అతని అష్టావక్రమైన వికార స్వరూపం కనబడింది. దానిని చూచి, ఆ వరం కోరిన అప్సరసలు నవ్వి హేళన చేశారు. దానికాముని కోపించి "నన్ను హేళన చేసిన మీరు దస్యులకు చిక్కుదురు గాక!" అని శాపమిచ్చాడు. వెంటనే వాళ్ళు "మా అపరాధాన్ని క్షమించి, అనుగ్రహించా" అని అతని కాళ్ళపైబడి ప్రార్థించగా, ఆయన అనుగ్రహించి "మీరు దస్యులకు చిక్కినా అల్పకాలంలోనే మీ నివాసమైన స్వర్గాన్ని చేరుకుంటారు" అని చెప్పి వెళిపోయాడు.

ఆ అప్సరసలే నరకాసురునిచే చెరలో ఉంచబడి శ్రీకృష్ణునివల్ల విడుదల పొందారు. అతనినే వరించారు. మునుల శాపం వల్ల యాదవ కులమంతా నశించగా, శ్రీకృష్ణుని అష్టమహిషులు భర్త్ర మరణానంతరం సహగమనం చేశారు. అంతకు ముందే శ్రీకృష్ణుని ఆదేశాన్ని అనుసరించి, అర్జునుడు విగత భర్తృకలైన యువతులకు రక్షకుడుగా ద్వారక నుండి సురక్షిత స్థలానికి తీసుకొని వెళ్ళుచుండగా దస్యులు అడ్డగించారు. అర్జునుడు వారి చేతుల్లో ఓడిపోయాడు. శ్రీకృష్ణుని భార్యలు అష్టావక్రుని శాపం వల్ల దస్యుల చేతుల్లో చిక్కారు. తర్వాత స్వల్ప కాలంలోనే దేహత్యాగం చేసి అప్సరసలయి స్వర్గానికి వెళ్ళిపోయారు.

ప్రభావ వంతులైన మహనీయులను అధిక్షేపిస్తే అది ఊరికేపోదు అవతార పురుషులకు కూడా దాని దెబ్బతగులకమానదు. ఈ విషయాన్ని గ్రహించి అట్టివారిని హేళన చెయ్యకూడదు. వారినే కాదు. ఎవ్వరినీ హేళన చెయ్యడం మేలుకాదు. అది మానవులకు కళంకం.

నాకు విడాకులు కావాలి

"మరేది యిష్టం? నెల కాగానే ఏనిమిది వందలు తెచ్చి, చేతిలోపోస్తే పరమానందంగా వుంటుందా? భార్య సంపాదనా కావాలి, భార్యకిపరాయిమగాడిగాలి తగలకుండావుండాలి. వండ్రఫుల్, మీలాంటి మగాళ్ళే దేశంనిండా వుంటే — మాకింకేం కావాలండీ" ఆమె ఏగతాళికి మోహన్ ముఖంనల్లబడింది.

"ఆడది గడప దాటిందంటే నే అనుమానమా! ఒక్క పది నిమిషాలు ఆలస్యమయ్యేసరికి—మీ ఊహల్లో ఆమె ఓ మగాడి పక్కలో వుంటుంది. మీరెన్ని వెధవ పనులు చేసినా—శ్రీరామచంద్రులు! మేమెంత మంచిగా వున్నా నీతిలేని వాళ్ళమే..."

"స్టుపిట్" ఆమె వాగ్ధాటిని ఖండించాడు మోహన్. అతని మొహం కందగడ్డలా అయింది.

"పెద్ద పెద్ద కబుర్లు చాలా చెబుతున్నావు, నాకు విడాకులు కావాలి!" అన్నాడు.

ఆమె భయపడలేదు. అదొక సామాన్య విషయంగా భావించింది.

"నాకూ ఇష్టమే... ఆ పని త్వరగా చూడండి..." శాంతంగా చెప్పింది. మోహన్ నివ్వెరపోయాడు.

"ఈమె ఆడది కాదా! ఏ మాత్రం కలత పడదేం? తన బ్రతుకు పాడు చెయ్యవద్దని ప్రాధేయ పడదేం?" అనుకున్నాడు మోహన్.

* * *

కొంత వ్యవధి తరువాత— కోర్టు ఆ జంటకి విడాకులు అనుమతించింది. ఇక ఎవరి బ్రతుకు వాళ్ళదే!

అతని ఇంట్లో తన సామాను తెచ్చుకోవడం కోసం సునీత అక్కడికి వెళ్ళింది.

మోహన్‌కి లోలోపల కొంత దిగులుగా వుంది... పైకి మాత్రం గంభీరంగా వున్నాడు.


వంట గదిలో వుంది సునీత, తనసామాను సర్దుకుంటూ. మోహన్ వచ్చి తలుపుకానుకొని నిల్చున్నాడు.

"తొందర పడ్డానని తరువాత బాధపడి ప్రయోజనం వుండదు—!" ఆమెనిబెదిరిస్తూ అన్నాడు. ఆమె నిశ్చింతగా వుండటం అతనికి బాధగా వుంది. తనలా ఆమె కూడా బాధ పడితే తృప్తి...

చేస్తున్న పని ఆపి తలెత్తి చూసింది సునీత... తను ఈ నిర్ణయానికి ఎలా వచ్చిందో చెప్పాలనుకుంది. ఎందుకు తన గుండె రాయి చేసుకోవలసి వచ్చిందో అతనికి తెలియాలి.

"మీలాంటి వెధవకి పెళ్ళాంగా వుండటం కంటే— బొట్టు చెరిపేసుకొని ఒక విధవగా బ్రతకడం సుఖం ఆడదానికి..." ఆమె మాటలు శూలాల్లా అతని గుండెలో సూటిగా దిగేయి.

ఏ ఆడదీ చేతులారా తన కాపురం కూల దోసుకోదు. భర్తని దూరం చేసుకోదు.


అద్భుతమైన
అమర్
చిత్రకథలు - మీ
పిల్లల కోసం!
పిల్లలకు వినోదాన్నీ వికాసాన్నీ కలుగచేసే మంచి నేస్తాలు అమర్
చిత్రకథ బొమ్మల పుస్తకాలు... వాటిని నేడే వారిచేత చదివించండి...
మన సంస్కృతి సంప్రదాయాల పట్ల వారికి ఆసక్తి కలిగించండి!
రంగు రంగుల ఈ బొమ్మల కథల ద్వారా మన దేశపు పురాణాల
గురించీ చరిత్ర కెక్కిన అమర వీరుల గురించీ, మరెందరో జాతి
రత్నాల గురించీ వారు ఆడుతూ పాడుతూ తెలుసుకోడానికి తోడ్పడండి!
కాల వాహినిలో కలిసిపోయిన జానపద కథాలహరిని
వెలికి తెచ్చి పిల్లలకు వేదుకగా తీసుకురండి!
ఈ పుస్తకములు
కూడా కలవు:
•బాలకృష్ణుడు
•హనుమంతుని కథ
•మధ్వాచార్య
మార్కెటింగ్ చేయువారు:
IBH
ఇండియా బుక్ హౌస్
3.4.423 నారాయణగూడ, హైదరాబాదు - 500 029 ఫోను : 64345.
KIRON/IBH/81/1

పొయ్యి భగ భగ మండుతోంది... సునీత మెడలో చెయ్యి పెట్టింది... మోహన్ అర్థం కాని భయంతో ఆమెకేసి చూస్తూండగానే— ఆమె తాళి తెంచుకుంది...

ఇక ఒకప్పటి అతని భార్య ఆమె...

ఆమె వ్యక్తిత్వం అప్పుడు తెలుసుకున్నాడు అతను...

ఆఫీసులో...

"ఏం రామూ! చాలా రోజులు వున్నావు ఊరిలో...?" పలుకరించింది సునీత, రెండు నెలల తరువాత వచ్చిన రామూని.

"మా వాళ్ళు సడన్‌గా పెళ్ళి కుదిర్చా

వారఫలం

17–4–1981 శుక్రవారం మొదలు
23–4–1981 గురువారం వరకు

మేషం : మీరు కోరుకొన్న విషయాలలో అనుకూలత సిద్ధిస్తుంది. అధికారులతో, మిత్రులతో, బంధువులతో, నాలుగు విధాలా సహాయం చేయనున్నారు. వారమంతా ధనాదాయంతో, సంతృప్తికరంగా ఉండే వారమే. విలువగల వస్తుసేకరణకు అనుకూలం. స్త్రీలకు : సర్వ విధాలా లాభదాయకం. ప్రయాణం చేయనున్నారు. క్రీడారంగంలో అవకాశాలు ఉండబోతాయి.

వృషభం : కుటుంబంలో నిర్వహించవలసిన కార్యాలకు అనుకూలత సిద్ధింపగల వారం. బంధువులకు, అనుకోకుండా సహాయం చేయనున్నారు. సంతానం, సంపాదనకు రాగల వారం. అంతేఉద్యోగానుకూలత, వ్యాపారానుకూలత సంభవమనిభావం. స్త్రీలకు: విందు భోజనాలు, అభివృద్ధి సూచక విషయాలలో పాల్గొనటం సంభవం.

మిథునం : దండగ వ్యయం చేయవలసి రావడం, అవసర విషయాలలో జోక్యం కలగ జేసికోటం, చుట్టు ప్రక్కల వారితో కీచులాటకు దిగడంగమనించగలుగుతారు. వ్యవహారపు చిక్కులను కూడా పరిష్కరించుకోవాలి. కృషిచేయండి. స్త్రీలకు: అధికంగా వ్యయం కనిపించడం, అవకాశాలు జారి పోవడం గమనించగలరు.

కర్కాటకం : ఈ వారం మీసహాయం కోరిన వారి కొరకు శ్రమింపవలసి వస్తుంది. వెనుక చేసికొన్న అప్పులను తీర్చటానికి తాపత్రయ పడతారు గాని లాభం లేదు. కాలం కాని నాడు ఎంత శ్రమిస్తే ఏం లాభం? ఆహార విహారాదులలో జాగ్రత్త అవసరం. స్త్రీలకు: దైవ కార్యాచరణ, ఉద్యోగంలో పెంపు, క్రీడావనిలో సదవకాశాలు చెప్పదగిన వారం.

సింహం : కుటుంబంలో అవాంఛనీయ సంఘటనలుంటాయి. అనవసరమైన గొడవలు తెకెత్తుతాయి. రావలసిన ధనం చేతికందదు. ధాన్య సేకరణలోకూడా లోపం కనిపిస్తుంది. భూ విషయమైన తగాదా కూడా సంభవం. మెలకువతో పరిష్కరించుకోవలె. వ్యాపారం యథాతథంగా సాగిపోతుంది. స్త్రీలకు : సంతాన విషయంలో చిక్కులు, ఉద్యోగంలో అనానుకూలత సంభవం.

కన్య : వ్యాపారంలో భాగస్తుల మూలాన మోసానికి గురి కాగలరు. భారీ వ్యాపారంలో ఇబ్బందులు రాగలవు. ఆశించిన ధనం చేతికందే మార్గం లేదు. తొందరతో వ్యవహరించడంతో అశాంతినెలకొంటుంది. స్త్రీలకు : వ్యాపార లాభం, ఒకానొక వ్యవహార విషయంలో అనుకూలత సిద్ధించే వారం. ఇతరులకు అపకారం చేయ తలంచుట ఏమంత మంచి పని?

తుల: పెద్ద బాధ్యతలు. ఈ వారం మీ తలమీద పడనున్నవి. డబ్బును గురించి, వివిధ మార్గములలో బాధ పడనున్నారు. నమ్మినవారి మూలాన అనానుకూలత కలుగనున్నది. ఉద్యోగ వ్యాపారాలు మాత్రం ఫలదాయకంగా ఉండగలవు. కోర్టు వ్యవహారాలలో వ్యయం అధికం. స్త్రీలకు:సర్వానుకూలం అన్ని రంగాలలో తటస్థించే వారం.

వృశ్చికం : బంధు సహాయం, మిత్ర సహకారం, గృహ విస్తరణ కార్యక్రమం చేపట్టడం, సాహిత్య కళా రంగాలలో ప్రగతి, రావలసిన డబ్బు అందటం, శారీరకంగా అంతా బాగుండేవారంగాదు. జ్వర బాధ సంభవం. స్త్రీలకు: అనారోగ్యత, అనానుకూలత, అనవసర ప్రస్తావనలో జోక్యం కలుగగల వారం. చిన్న చిన్న తగాదాలు తలెత్తగలవు.

ధనుస్సు : సాహస కార్యాలలో జోక్యం తగదు. ఎన్నో విధాల శోధనలకు గురి కాగల వారం. ఖర్చులకు డబ్బు చాలకపోవడం, అప్పు సప్పులు చేయవలసి రావడం గమనించగలరు. బంధువుల హడావుడి అధికం. క్రీడావనిలో కొందరకు, రాజకీయంగా కొందరకు నూతనావకాశాలు లభింపనున్నవి. స్త్రీలకు : తీవ్రమైన ఆలోచనలతో, గృహ కార్య నిర్వహణతో వారం జరుగుతుంది.

మకరం : చాలా సంతోషమైన వారం. ధన లబ్ధిగల వారం. ఆఖరు దినాలు అందంగా ఆనందంగా గడవనున్నవి. హరిదాసులకు, రచనా వ్యాసంగంలో పరిశ్రమించేవారికి,పౌరాణికులకు, అవకాశాలున్నవి. కృషి చేయండి. స్థిరాస్తి వ్యవహారాలలో కొంత అశాంతి పొడ సూపనున్నది. స్త్రీలకు : విలాస వస్తు సేకరణ, ప్రయాణానుకూలత చెప్పతగిన వారం.

కుంభం : ఎన్ని ప్రణాళికలున్నా, ఎన్ని పనులు సులువుగా చేసికోవాలన్నా, నెరవేరగల వారం. గమనించి, నిశ్చయించి, ప్రయత్నించండి. సోంగళ, బుధవారాలు అనారోగ్యతకు దారి తీయగలవు. కొందరకు సభా కార్యక్రమాలలో జోక్యముండి, గౌరవం అతిశయించి, సన్మానాలకు అవకాశం గల వారం. స్త్రీలకు, సభా పత్రికా గౌరవ సమయం.

మీనం :కుటుంబంలో, వృత్తిలోనిచిక్కులు పూర్తిగా తొలగి పోగలవు. కుటుంబ సభ్యులు, మిత్రులు మీ మీద అధికాదరణం చూపగలవారు ఆస్తి మూలాన, గృహాల మూలాన, ఆదాయం సంభవింపనున్నది. కొత్త వారి స్నేహం, మీ సహాయంలో వివిధంగా పనులు సానుకూలమయే వారం. స్త్రీలకు : అధిక విద్యార్జనకు అవకాశాలు, దూర ప్రయాణాలు సంభవం. క్రీడావనిలో అనుభవం గల వారికి నూతనావకాశాలుండగలవు.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

రండీ... వ్యవధి లేకుండానే అయిపోయింది'' చెప్పాడు రాము.

''ఏ తారీఖు...?''

''ఇరవై మూడున...'' అన్నాడు.

''విచిత్రం చూస్తేవా రామూ! ఆ నాడే నాకు విడాకులు మంజూరయినాయి'' నవ్వుతూ తేలిగ్గా చెప్పింది సునీత.

అప్రతిభుడయ్యాడు రాము. షాక్ తిన్నట్లు చూసాడు— ''ఏమిటండీ ఈ దారుణం?'' బాధగా అడిగాడు.

నవ్వింది సునీత—''ఏ నాటిదో ఋణం... తీరిపోయింది. దట్సాల్'' తేలిగ్గా అనేసింది.

''ఇంత జరిగినా నాకు ఒక్క ముక్క తెలియనివ్వలేదేం?''

నాకు విడాకులు కావాలి

''తెలిస్తే ఏం చేసేవారు?'' ఎదురు ప్రశ్నించింది సునీత.

క్షణంసేపు సందేహించాడు రాము.

''మీ చేతిని అందుకుని వుండేవాణ్ని'' చెప్పాడు.

''రామూ! నీ మీద నాకు వున్న అభిమానం పోగొట్టుకోవద్దు'' గట్టిగా చెప్పింది సునీత.

రామూ ఆశ్చర్యంగా చూసాడు. తనేం తప్పు మాట్లాడాడు? కాని మాట ఏం అన్నాడు?

''ఏ మగాడికి నా జీవితంలో స్థానంలేదు'' చెప్పింది.

''అన్నిసుఖాలకీ దూరంగా బతుకుతారా?'' జాలిగా ప్రశ్నించాడు రాము.

''ఏది సుఖం? ఆయనతో సంసారంకంటే ఇదే నాకు సుఖం. నేను ఒంటరిదాన్ని కాను. నాకు నా బాబున్నాడు. వాడే నా కంటి వెలుగు. వాడికోసమే నేను బతుకుతాను. నా చేతులమీదుగా వాణ్ని పెంచుకుంటాను. ఆడది కోరుకునే మగాడిగా వాణ్ని తయారు చేస్తాను... లక్షమంది మగాళ్ళలో కాగడావేసి వెతికినా కనిపించని మగవాడిగా— నా బాబుని పెంచుతాను...'' సునీత కళ్ళల్లో వెలుగు... మాటల్లో పట్టుదల... గొంతులో స్థిరత్వం ఆమె దృఢ నిశ్చయాన్ని తెలుపుతున్నాయి.



వంటలు

పండ్ల జామ్

కావలసినవి : యాపిల్స్ – 6, అరటి పండ్లు – 6, అనాస – 1 కే. జీ, బొప్పాయి పండు – 1, మామిడిపండ్లు - 4, సపోటాపండ్లు – 6, జామపండ్లు – 6, లభ్యమైన పండ్లు మరి కొన్ని, సిట్రిక్ యాసిడ్ – 4 గ్రా., మిక్సర్డ్ ఫ్రూట్ ఎస్సెన్స్ – 3 చెంచాలు, రాస్ బెర్రీ కలర్ మిఠాయిరంగు — చిటికెడు; పంచదార – కే. జీ.

చేయు విధానం :— పండ్లు కడిగి, తొక్కలు, గింజలు తీసి ఒక మందపాటి స్టీలు గిన్నెలో కొంచెము నీరుపోసి, పండ్లను గుజ్జులాగా ఉడకబెట్టాలి. దానిని జల్లెడ మాదిరి స్ట్రైనర్‌తో గాని, గరిటతో గాని, ముద్ద అయ్యేటట్లు మెదపాలి దానికి సరికి సరి పంచదార కలిపి సన్నని సెగమీద పెట్టి గరిటతో తీగె పాకం వచ్చేదాకా తిప్పాలి. పొయ్యిమీద ఉంచే మిక్సర్డ్ ఫ్రూట్ ఎస్సెన్స్, సిట్రిక్‌యాసిడ్ కలిపిన దరిమిలా అయిదు నిమిషాలకు రాస్‌బెర్రీ మిఠాయిరంగు కలిపి క్రిందకు దించి కడిగి తడియారిన సీసాలను చెక్కమీద పెట్టి జామ్‌తో నింపి మూతలు పెట్టి సీలువేసి, చల్లని ప్రదేశంలో ఉంచితే చాలా కాలం నిల్వ ఉంటాయి.

— సీతా లక్ష్మరాజ్


తీపి సమోసా

మైదా అరకిలో, పుట్నాలపప్పు పావు, ఎండుకొబ్బరి 2 చిప్పలు, పంచదార అరకిలో, ఎండు కిసమిస, యాలకులు, జీడిపప్పు, డాల్డా లేక రిఫైన్‌డాయిల్ అరకిలో.

మొదట పుట్నాలపప్పు, పంచదార మెత్తగా విసరాలి. తరువాత ఎండుకొబ్బరి సన్నగా కోరుకోవాలి. ఆ తరువాత ఈ విసిరిన పిండిలో ఎండుకొబ్బరి, కిస్‌మిస్, యాలకు పొడి, జీడిపప్పు పలుకులు వేసి కొద్దిగా నెయ్యి లేక వెన్న కూడా వేసి ముద్దలా తడిపెట్టు కోవాలి. అవసరముంటే ఒక చుక్క నీళ్ళు కూడా పోసి ముద్దగా తడిపెట్టుకోవచ్చు! మైదాపిండిని పూరీ పిండిలా ముద్దగా మెత్తగా తడిపెట్టుకోవాలి. మైదాని నిమ్మకాయంత ఉండలుగా చేసి ఒక్కొక్క ఉండనీ చిన్న చిన్న పూరీలలా వత్తి అందులో ఈ సెనగపిండి ముద్దని సపోటాకాయంత ఉండలా చేసిపెట్టి, చుట్టూ మడి చేసి సమోసాలా వత్తుకోవాలి. ఈ సమోసాలను డాల్డాలో కాని రిఫైన్‌డాయిల్‌లో కాని ఎరగా దోరగా వేయించుకోవాలి.


— జి. రామలక్ష్మి

సూపర్ రిన్‌తో తళతళలాడే తెలుపు



మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే తెలుపు

మీ బట్టలకు కళ్లు తిప్పుకోలేనంత తెల్లదనం—శ్రమం తప్పకుండా సూపర్ రిన్‌తో ఉతికితే వాటి తెల్లదనం అద్వితీయం. మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే మరింత తెల్లటి తెలుపునిస్తుంది సూపర్ రిన్. ఎందుకంటే, సూపర్ రిన్‌లో తెలుపు చేసే శక్తి ఎక్కువ.



దీని తెలుపు చేసే శక్తిని మీకు మీరే రుజువు చేసుకోండి:

మరే ఇతర డిటర్జంట్ బార్‌తోనైనా ఉతికినది



సూపర్ రిన్‌తో ఉతికినది

సూపర్ రిన్‌లో తెలుపు చేసే శక్తి ఎక్కువ

డాక్టరు సలహాలు

పి. ఎస్ — చినగంజాం

మగవారిలో కొందరికి వక్షోజాలు ఎందుకు పెరుగుతవి? వాటిని నిర్మూలించుటకు ఏమైనా మార్గమున్నదా?

స్త్రీల సహజమైన హార్మోనులు ఈస్ట్రోజెన్, ప్రోజెస్టరాన్‌లు, పురుషులకి సహజమైన హార్మోనులు ఆండ్రోజనులు. కానీ స్త్రీలలో కూడా ఆండ్రోజనులు, పురుషులలో ఈస్ట్రోజన్— ప్రొజెస్టరాన్‌లు సహజంగా ఉంటాయి. అయితే వీటిన్ని లివరు నిర్మూలించుతుంది.

లివరు దెబ్బతిన్నప్పుడు లేదా నిరంతరంగా రోగగ్రస్తమైనప్పుడు ఈ హార్మోనులు నిర్మూలించబడవు. ఆ సందర్భాలలో స్త్రీ సహజ లక్షణాలు పురుషులలోను, పురుష లక్షణాలు స్త్రీలలోను కలుగుతాయి.

పురుషులకి లెప్రొసీ రోగం ఏర్పడినందువల్ల, మరికొన్ని ఇతర కారణాలవల్ల టెస్టికిల్స్ దెబ్బతినటం వల్ల కూడా వక్షోజాలు పెరుగుతాయి. ఇలా పెరగటాన్ని గైనకోమేస్టియా అని అంటారు. శస్త్రచికిత్స ద్వారా ఇలా పెరిగిన మేమరీ గ్రంధులని తీసివేయవచ్చును.

కె. వి. ఆర్. — గుంటూరు


రుమాటిక్ మైట్రల్ వాల్వులర్ డిసీజ్ అంటే ఏమిటి? నా వయస్సు 16 సం. లు. గత రెండు సంవత్సరములుగా ఈ వ్యాధి నాకు వున్నదని, ఎగశ్వాసవస్తూ వుండటం వల్ల ఆస్పత్రిలో వెడితే చీటీ మీద ప్రతీసారి వ్రాయటం వల్ల మీ సలహా అడుగుతున్నాను.

మైట్రల్ వాల్వులర్ డిసీజ్ అనేది హృదయంలోని ఎడమ భాగంలో వున్న మైట్రిన్ కవాటం (బైకస్పిడ్ వాల్వ్) రోగగ్రస్తమవటం వల్ల, వాటి రంధ్రం పెద్దదవటమో లేక చిన్నదవటమో జరగటమే. కవాటాల కూడలిలోని రంధ్రం చిన్నదైతే మైట్రల్‌స్టినోసిస్‌అనీ పెద్దదైతే మైట్రల్ రీగర్జిటేషన్ అనీ వ్యవహరిస్తారు. ఇలా ఈ రెండు మార్పుల వల్ల రక్తప్రసారణలో అవరోధం ఏర్పడటం వల్ల ఆయాసం, హృదయ భాగంలో నొప్పి, తరచు దగ్గు, కఫం, కఫంలో నెత్తురు రావచ్చును.

కె ఎం. — తణుకు

నాకు 4 నెలలుగా ఎడమ చెయ్యి భుజంనుండి మోచేతిలోపు వున్నభాగం సన్నబడి నెప్పిగాను, రెండో చేతితో పోల్చి చూస్తే చాలా అసహ్యంగాను వున్నది. న్యూరో ఫిజీషియన్ ఒకరు కొన్ని పరీక్షలు చేసి రెండు నెలలు మందువాడమన్నారు. నరాలవీక్‌నెస్ అన్నారు. ఇప్పటికి ఒక నెల పూర్తి అయినా ఏ మాత్రం గుణం కనిపించకపోగా నెప్పి ఎక్కువగా వస్తున్నది.

చేతులలోని కండరాలకు వెళ్ళే నరాలు మెడలోని ఎముకల పూసల (వెన్నెముక) మధ్య నుంచి మెడ క్రిందుగా చంకలపై భాగాన్నుంచి చేతులలో ప్రవేశించక పూర్వమే కొన్ని నరాల కూడలి జరిగి భాగ విభజన (ఏ కండరానికి) ఏ భాగానికి— అవి అనేటట్లుగా జరుగుతుంది. ఆ చోట గాని మీ చేతికి బాగా కొలతనిచ్చే 'డెల్టాయిడ్ 'కండరానికి పోయే నరం గాని రాపిడికి గాని, మరేదైనా మార్పు వల్ల గాని దెబ్బతింటే ఆ కండరం పని చేయులేక సన్నబడుతుంది. క్రమంగా కొద్దిగా వ్యాయామం చేయుటం వల్ల కొద్దిగా మార్పు కాలగతిలో వస్తుంది. ఒకనెలలోనే మార్పు రావాలంటేకష్టమే.



జి. వి. ఎస్. — మీనవిల్లూరు

నా వయస్సు 20 సం. లు నాకు 6 నెలలుగా రోజు జలుబు వుంటోంది. ముక్కునుండి తెల్లని గడ్డలు పడతాయి. ముక్కులో దురదగావుంటుంది. తుమ్ములు ఎక్కువగా వస్తాయి.

6 నెలలుగా ప్రతినిత్యం జలుబు వుంటే అది శరీరంలోని రోగ నిరోధ శక్తి తగ్గి పోవటాన్ని శరీరానికి కొన్ని ఆహార సంబంధమైనటు వంటివి, లేక వాతావరణంలోని గాలి, తడితర వస్తువులు మొదలయినటు వంటివి, "పడక" [శరీరానికి హానికరంగా మారేవి అయితే] పోవటాన్ని తెలియజేస్తుంది.

ఇలా రావటాన్ని క్రానిక్ పెరాల్సిస్ వాల్డైనోరియా అంటారు. ఇలా వుండే వారికి ఇ.ఎన్.టి వైద్యులు పరీక్షానంతరం శరీరానికి పడని వాటిని వీటితో సంప్రతించి, కనుగొని వాటిని కొద్దికొద్దిగా శరీరానికి హానికరం కాని విధంగా అలవాటుచేయుటమో లేక కొన్ని వాక్సిన్ల ద్వారా ఈ రోగనిరోధక శక్తిని పెంచటమో చేస్తారు. కొందరికి మాత్రం— 'ఎలక్ట్రికల్ కాటరైజేషన్' అంటే ముక్కు లోపలి పొరలో వున్న గ్రంధులకి కరంట్ తీగల ద్వారా పని చేయు లేని పరిస్థితిఏర్పరచటం అవసరమవుతుంది.

వై. ఆర్. బి. — మద్దాలి

నాకు ఏడాది క్రితం తలో పుండు లేచింది. చీము కారుతూ 5, 6 నెలలు బాధ పెట్టింది. మందుల వల్ల పుండు మానింది. ఎడమచెయ్యి భుజము వద్ద కీలు కొద్దిగా జారింది. చేయి చలనం లేకుండా పోయింది. నాలుగు నెలల క్రితం రెండు సార్లు తెలివి తప్పి పడి పోయాను. ఆ సమయంలో ఒక ప్రక్క కాలూ, చెయ్యి లాగుతాయి.

మీకు వున్న ఈ రోగం ప్రస్తుతానికి ఎపిలెప్సీ [అంటే అపస్మారం] గాని, దానికి సంబంధించిన రోగాలు గాని కాదు. మీ తలలోని చీము కారిన పుండు నుంచి రక్తనాళాల ద్వారా ఆ చీము మెదడులోని రక్త నాళాలలోనికి ప్రవేశించి మెదడులోని కొన్ని ముఖ్య భాగాలలో అడ్డుపడటమో లేక ఆయా చోట్ల చీము ఏర్పడేలా చేయుటమో జరగటం వల్ల ఇలా జరిగిందని నా అభిప్రాయం. ఒక వైపు కాలూ, చెయ్యి లాగటం అనేది స్పృహ తప్పటం అనేది పైన వ్రాసిన వాటిని పటిష్టం చేస్తున్నాయి. ఒక వైపుమాత్రం చేయి, కాలు లాగటం వల్ల మెదడులోని అర్ధభాగం మాత్రం [కుడి కాలు, చెయ్యి అయితే, మెదడు ఎడమ వైపు అర్ధభాగం] రోగానికి గురి అయిందని తెలుస్తున్నది. మీరు మీ వూరికి దగ్గరలోవున్న మంచి వసతులు గల ఆస్పత్రులలో న్యూరోఫిజీషియన్‌లని కలుసుకుని సంప్రతించడం ఉత్తమం. ఆలస్యం చెయ్యకుండా చికిత్స చేయించుకుంటే ఇక మీద రానున్న అవాంతరాలను ఆపవచ్చును.

— డా. కె. వెంకటేశ్వరరావు

వేడి మీ శక్తిని పిండి పీల్చేస్తున్నప్పుడు...




గ్లూకోన్-డి ® తీసుకోండి

అదనపు శక్తి కోసం—అలా మీకు కావలసినప్పుడల్లా.

అలసట కలిగించడంలో వేడిని మించిందిలేదు. అలా వేడి వాతావరణంలో పనిచేస్తున్నప్పుడు అలసట, దాంతో పాటే నీరసం వచ్చేస్తుంది. అప్పుడే మీకు కావాలి ఉత్సాహాన్నిచ్చే, చల్లదనాన్నిచ్చే గ్లూకోన్-డి. అది మీకు అదనపు శక్తినిస్తుంది. అలా మీకు కావలసినప్పుడు.

గ్లూకోన్-డి, లక్షలాది మంది 30 ఏళ్ళుగా విశ్వసిస్తూ వస్తున్న గ్లూకోజ్-డికి కొత్త పేరు. పళ్ళరసం, పాలు, టీ, కాఫీ, నీళ్ళు— దేనిలోనైన అలా దాన్ని కలుపుకు తాగండి లేక దేనితో కలపకుండా అలాగే తాగండి. శక్తి అలా ఉరకలు వేస్తూవచ్చే అనుభూతిని పొందండి.

గ్లూకోన్-డి మీ కుటుంబంలో [illegible] కోసం. పనుల్లోనూ, ఆటల్లోను వారికి చురుకుదనం కోసం. గ్లూకోన్-డి—అందరికీ పరిచయమున్న అదే పచ్చ ప్యాక్‌లో వస్తుంది.



విటమిన్ డి, కాల్షియం ఫాస్ఫేట్‌తో బలపరచబడిన అసలైన గ్లూకోజ్ పౌడర్—గ్లాక్సో సమర్పణ

HTB-GLL-6591-TG

అవీ...ఇవీ...అన్నీ

బాబు కార్టూన్స్

సుప్రసిద్ధ కార్టూనిస్టు 'బాబు' పదిహేను సంవత్సరాలుగా తెలుగు వారందరినీ, తన కార్టూన్లతో నవ్విస్తున్నారు. శ్రీ 'బాబు' స్వాతి మాస పత్రికలో నెల నెలా వేసిన ఎన్నో కార్టూన్ల నుంచి ఏరిన మంచి కార్టూన్లను 112 పేజీల పుస్తకంగా స్వాతి పబ్లికేషన్సు పి. బి. నెం. 339, విజయవాడ-2 వారు అందంగా ఒక సంపుటంగా వేశారు. దీనికి శ్రీ శివలెంక రాధాకృష్ణగారు 'ముందు మాట'లో "చక్కని గీత, నొప్పించని హేళన, మొత్తంమీద అందంగా కనిపించే బొమ్మ" తెలుగు కార్టూన్ల సంప్రదాయం అని రాశారు. ఇందులో ఎన్నోఅంశాలమీద అలాంటి కార్టూన్‌లున్నాయి. అట్టమీద బొమ్మ గెటప్ బాగున్నాయి. వెల : 6 రూపాయలు. ప్రతులకు ప్రచురణ కర్తల పేర విజయవాడ-2 కి వ్రాయాలి.

సూక్తిమాలిక

సూక్తులు హితోపదేశాలు గల శ్లోకాలను ప్రాచీన గ్రంథాల నుంచిసేకరించి వాటి భావాలను ఇంగ్లీష్‌లోకి అనువదించి మార్చిన యీ చిన్ని పుస్తకం ఉపయుక్తమైనది. తాడిమళ్ల జె.ఆర్. చేసిన యీ 'మాలిక' వెల 5 రూపాయలు. ప్రతులకు రచయిత పేర భీమవరం — 2 కి వ్రాయాలి.

నల్లతపాలాకోర్

పద్యరూపంలో వచ్చిన తొలి ఆధునిక నవల యిదే అయి వుండవచ్చును. సహజ కవి సావేటి వేంకటలక్ష్మీపతిరావు వ్రాసిన యీ 210 పేజీల పద్యాల నవల వెల రు. 12 లు. ప్రతులకు రచయిత పేర ఇరిగేషన్ సర్కిల్—విశాఖపట్నానికి వ్రాయాలి. ★★★


"తీచు...తీచు...
తీచూ...అంటే?"
"అంటే,
విజయస్ప్రేతో నీవు
ఏడు నెలలు ఎదిగావన్నమాట"
Vijayaspray
The answer to a mother's prayer
Vijayaspray
Superior Milk Food For Babies
విజయస్ప్రే. మాంసకృత్తులు.
విటమిన్లు మరియు ఖనిజ
పదార్థాలతో సమ్మిశ్రితమైన శిశు
ఆహారం. తేలికగా జీర్ణంకాగలదు.
సులభంగా నీటిలో కరుగగలదు.
ఆరోగ్యసూత్రాలకు అనుగుణంగా
తయారుచేయబడింది. విజయస్ప్రేను
చాలా సులభంగా కలుపుకోవచ్చు.
అంతర్జాతీయ ప్రమాణాలకు
అనుగుణంగా తయారుచేయబడిన
విజయస్ప్రే భారతదేశపు పసి
పాపలకు చాలా అనువైన శిశు
ఆహారం. విజయస్ప్రే తల్లి పాలవలె
తియ్యగా ఉండేట్లు తయారు
చేయబడింది.
అవును. మీ పాప ఆరోగ్యానికి
డాక్టర్లు సిఫారసు చేసే శిశు
ఆహారం... విజయస్ప్రే!
విజయస్ప్రే
కన్నతల్లి అనురాగానికి ప్రతిరూపం
ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి
కార్పొరేషన్ లిమిటెడ్ వారి
ఒక శ్రేష్ఠమైన ఉత్పన్నం
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ
యాజమాన్య సంస్థ)
అమ్మకందార్లు:
స్పెన్సర్ & కం. లిడ్.
FDS APDDC 3071A TEL

ఉత్తరాలు

(6వ పేజీ తరువాయి)

సీరియల్

'రాగలహరి' సీరియల్ చాలా బాగుంది. చరన్ గీతికల మధ్య అంత వాదన జరిగాక అంత వెంటనే గాక కొంత కాలానికి ఒకరినొకరు సరిగ్గా అర్థంచేసుకున్నాక భార్యాభర్తలు అయిఉంటే ఇంకా బాగుండేది. మద్రాసు కృష్ణజీ టాక్స్ మళ్లీ కొంత వ్రాసి అవి వినివచ్చిన తరువాత గీతికలో మార్పు వచ్చి తండ్రితో చెప్పి చరన్‌ని భర్తగా చేసుకొని ఉంటే బాగుండేది.

కనక దుర్గ [ర్యాలి]

కథలు

అందాల తార నటి స్వప్న ముఖ చిత్రముతో వెలువడ్డ మా [ప్రి] 27—3—81 తేదీ ఆంధ్ర పత్రిక వారపత్రికలో చెక్కర... కథ చదివి మా ఇంటిల్లిపాదీ ఎంతో ఆనందించాము. కాలక్షేపం కథలే కాక నేడు సమాజములో జరుగుతున్న అవినీతిని హాస్య ధోరణిలో అద్భుతముగా వ్యక్తపరచిన రచయిత మిల్లర్ జాన్సన్ గారికి, ముద్రించిన మీకు మా యొక్క అభినందనములు. ఈ సమాజములో ఇప్పుడు జరుగుతున్న ఘోరాలను ఇలాంటి కథల ద్వారా వ్యక్తపరచి కొంత మందికైనా కనువిప్పు కలిగించే రచయిత[త్రు]లు ముందుకొస్తారని ఆశిస్తున్నాను. తరువాత పునరావృతం కథ ముగింపు పేరాగ్రాపులోని మూడు కోతులు మా కళ్ల ముందు సజీవాలుగా నిలుచున్నాయంటే నమ్మండి. రచయిత భావాలను ఆఖరి పేరాగ్రాపులో పొందుపరచినందుకు అభినందనీయులు. తరువాత ఒహో! స్టూడెంటూ! ఏమంటావు మరి?

గొర్లె రామమూర్తి (జన్ షెడ్ పూర్

* * *

కథకానికథలో శ్రీ పులిగడ్డ విశ్వనాథరావు గారు చెల్లెలిని అప్పయ్య బాగా బలిసావ్.... అన్న పదాలతో ఆటపట్టించడం చాలా విచిత్రంగా, బాధగా ఉంది.

బరాటం అప్పలరాజు [అనుదాలవలస]

* * *


18.8.81 సంచిక నటి అంజలీనాయుడు ముఖచిత్రం చూడముచ్చటగా ఉంది. కొత్త సీరియల్ రాగబంధితులు మమ్మలని వారంవారం ఆకట్టుకోగలదని ఆశిస్తున్నాము. కథకానికథలో రచయిత పులిగడ్డ విశ్వనాథరావు 'ఏం చెల్లాయ్, ఈ మధ్యన బాగా బలిశావ్...' అని చెల్లెలిని అప్పయ్య వెటకారం చేసినట్లు వ్రాయడం ఏమీ బాగాలేదు.

అరూరు రవీంద్రకుమార్ [వైజాగ్]

...and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.

Only for those who like to be sure





The VIP label. Your guarantee of comfort and confidence. Confidence that your anatomy demands from scientifically designed underwear.

Made from the choicest fabric. With the softness, the smoothness... and the feel that gives the VIP feeling.

Durable underwear from VIP.
A complete price range...
because every person is important.

VIP®
UNDERWEARS

CASH-I-244

Distributors for Andhra Pradesh

Mahavir Agencies

4-1-938, Tilak Road
Abids, Hyderabad-1
Phone: 221198, 34819